సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 61 పేజీలు: 12 వెల: 6.50

విదేశీ విద్యార్థులపై అమెరికా ఎఐ నిఘా

భారతీయ బిలియనీర్ మహిళగా సావిత్రి జిందాల్

9లో

# తిరుమలలో 100% ప్రక్షాళన

## ఏ స్థాయిలోను ఎవ్వరికీ మినహాయింపుల్లేవు..

## అభివృద్ధి పనుల పేరుతో డబ్బు యధేచ్ఛగా ఖర్చు చేయొద్దు

## టిటిడిలో మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం

## అలిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్ నిర్మాణం: సీఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో సిఎం చంద్రబాబుకు ప్రసాదం అందిస్తున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు,ఇఒ శ్యామలరావు, ఎఇఒ చౌదరి

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని, భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు పెద్దపీట వేసేలా ప్రతి కార్యక్రమం, నిర్ణయం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమగ్రంగా సమీక్ష చేశారు. భక్తులకు అందించే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలపై అధికారులు నివేదించారు. 9 నెలల కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారులు వివరించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. సమీక్ష సందర్భంగా టీటీడీ బోర్డు తీసుకున్న పలు నిర్ణయాలను, పలు ప్రతిపాదనలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 25వేల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న విషయాన్ని,రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిని వివరించారు. శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మంది ఉంటున్నారని అధికారులు చెప్పగా సగం మంది పాతవారిని నియమించుకోవడం ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రోజుకు 25 వేల మంది వరకూ భక్తులువస్తారని అధికారులు తెలపగా దీనికి మరింత >>2

# ఎండియు వాహనాల కొనుగోలులో భారీ స్కాం

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ కుంభకోణం



## ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలు లేవు: మంత్రి నాదెండ్ల

**విజయవాడ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెప్‌పార్టీ ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనాల కొనుగోలులో పెద్ద కుంభకోణం చోటు చేసుకుందని ఆయా సంస్థల ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలు లేవని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ఈ వ్యవస్థ కారణంగా రాష్ట్రంలో పేదల బియ్యం ఎటు వెళ్తుందో, ఎంత వెళ్తుందో లెక్క తెలియని పరిస్థితి ఉందన్నారు. రేషన్ మాఫియాకు ఇదే ప్రధాన కారణమని వివరించారు. అక్రమాలవు జరుగుతున్నాయని తెలిసినా ఎలాంటి నిర్ణయంతీసుకోలేని పరిస్థితికి వైకాపా హయాంలోని ఒప్పందాలే కారణమని ఇప్పటికీ ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చెల్లిస్తున్నామని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. రేషన్ కార్డులకు ఈ కేవైసీ ప్రక్రియ ఏప్రిల్ నెలాఖరుకు పూర్తవుతుంది. ఆ తర్వాత క్యూఆర్ కోడ్‌తో ఏటీఎం కార్డు తరహాలో కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డుపై అప్పటి సీఎం జగన్ ఫోటో వేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చే కార్డుపై సీఎం, ఇతరుల ఫోటోలేని ఉండవు అని చెప్పారు. పౌరుగుసేవల ఉద్యోగులకు రేషన్‌కార్డుల వ్యవహారంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించామని దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. 2023-24 ఖరీఫ్‌లో వైకాపా ప్రభుత్వం 29 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగా కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 ఖరీఫ్‌లో >>2

# అమరావతి చిత్రకళ వీధికి సిఎం మద్దతు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, అమరావతి" అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కుంచెతో రంగులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇదే విషయాన్ని అమరావతి చిత్ర కళావీధి ప్రతిబింబించిందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు >>2

# వచ్చే ఐదేళ్లలో 20వేల స్టార్టప్‌లు

## నూతన ఆవిష్కరణలకు ఎపిని వేదిక చేస్తాం

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగస్వాములు కండి

## పారిశ్రామికవేత్తలు, మేధావులకు సిఎం చంద్రబాబు పిలుపు

**విజయవాడ,ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ని తీర్చిదిద్దేందుకు. వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

నాటి సంస్కరణలతో సత్ఫలితాలు భారతీయులు దేశవిదేశాల్లో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకు వచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్ చేసినట్టుగానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే వన్ ఫ్యామిలీ వన్ ఐటీ ప్రొఫెషనల్ అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు.

**పీ4లో భాగస్వాములు అవ్వండి:** గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని ఈసారి జీరో పావర్టీపీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

**ఇంటికో ఎంట్రప్రెన్యూర్ మంచి ఆలోచన:** వన్ ఫ్యామిలివన్ ఎంట్రప్రెన్యూర్, జీరో పావర్టీపీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్‌వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటున్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుచేస్తామని జీఎంఆర్‌సంస్థల అధినేత అన్నారు.

**వచ్చే 5 ఏళ్లలో 20,000 స్టార్టప్‌లు :** వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి. >>2

# పెరిగిన జిఎస్టీ నికర వసూళ్లు

## గతేడాది కంటే 8.3% అధికం

**విజయవాడ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జీఎస్టీ వసూళ్ళు పెరిగాయి. గత ఏడాదితో పోల్చితే, ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల 8.35% ఎక్కువగా నమోదైనట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు.ఎ వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల రూ.3116 కోట్లకు చేరుకున్నాయి. గత 11 నెలల్లో ఇదే అత్యధికం. 2024 మార్చితో పోల్చితే, ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల 8.35% ఎక్కువగా నమోదైనట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు.ఎ వెల్లడించారు. ఆర్థిక సంవత్సరానికి సంచిత నికర రెవెన్యూ వసూళ్ల 5.09% పెరిగాయి. వ్యూహాత్మక, మెరుగైన విధానాల అమలు ద్వారా 2025 మొదటి త్రైమాసికంలో జీఎస్టీ వసూళ్లలో మంచి వృద్ధి కనిపించింది. 2017 లో ఏపీ జీఎస్టీ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి మార్చి నెలకు సంబంధించిన నికర జీఎస్టీ వసూళ్లలో ఈ ఏడాది మార్చిలోనే >>2

# గాలికి ఎగిరిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్



## రెడ్‌బుక్ రాజ్యాంగం అరాచకాలకు భయపడం

## పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బూక్ రాజ్యాంగం పేరిట అరాచక పాలన సాగుతుందన్నారు. ఎవ్వరు భయపడవద్దు, మీ భరోసాగా నేనుంటానన్నారు. నాతో సహా నన్ను వెన్నంటి ఉన్నావారంతా వెన్ను చూపని వ్యక్తులన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మాట్లాడుతూ మేనిఫెస్టో హామీలు మోసాలుగా మిగిలాయి చంద్రబాబు ప్రతి అడుగులోనూ మోసం, అబద్దాలు కనిపిస్తున్నాయి విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలను నాశనం చేశారు పారదర్శకతకు పాతరేశారు కూటమి పాలనపై ధ్వజమెత్తిన జగన్ ఇవాళ మీ అందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. కారణం రాజకీయాలలో ఎప్పుడూ విలువలు, విశ్వసనీయత ఉండాలని చాలా గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను. నేను అలాగే ఉంటాను. పార్టీ కూడా అలాగే ఉండాలని మొట్టమొదట నుంచి ఆశించాను. మీ అందరూ చూపించిన తెగువకు, స్ఫూర్తికి మీ అందరికీ హేట్సాఫ్. మొన్న జడ్పీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచ్ స్థానాలు కలిపి దాదాపు 57 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే 7 చోట్ల అధికార పార్టీకి గెలిచే పరిస్థితి లేక ఎన్నికలు వాయిదా వేశారు. మరో 50 చోట్ల వాయిదా వేసే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికలు జరిపారు. అలా నిర్వహించిన 50 స్థానాలకు గానూ 39 చోట్ల వైయస్సార్సీపీ కార్యకర్తలు గొప్పగా తెగింపు చూపించి గెలిచారు. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే అసలు తెలుగుదేశం పార్టీకి ఎక్కడా కూడా కనీసం గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేదు. గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేకపోయినా సరే... ఈ మాదిరిగా మభ్యపెట్టి, భయపెట్టి, ఆందోళనకు గురిచేసి, ప్రలోభాలు పెట్టి.. ఏకంగా పోలీసులను వాడుకుని దౌర్జన్యాలు చేస్తూ ఎన్నికలు నిర్వహించారు. ఇన్నేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబుకు నిజంగా బుద్ధీ జ్ఞానం రెండూ లేవు. ప్రజాస్వామ్యంలో మనకు బలం లేనప్పుడు ఎవరైనా పోటీ చేయకుండా హుందాగా వదిలేయాలి. కానీ చంద్రబాబు అలా చేయకుండా నేను ముఖ్యమంత్రిని, నా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి నాకు బలం ఉన్నా లేకపోయినా ప్రతి పదవీ నాకే కావాలి, ఎవరినైనా నేను భయపెడతాను, కొడతాను, చంపుతాను, ప్రలోభపెడతాను అని అహంకారంతో వ్యవహరిస్తున్న తీరును మనం చూస్తున్నాం. ఇది ధర్మమేనా? న్యాయమేనా? అన్నది రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. చంద్రబాబు పాలనలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతుంది. ఎక్కడైనా నాయకుడు అనేవాడు ఎలా ఉండాలంటే తాను చేసిన మంచి పనిని చూపించి.. నేను ఈ మంచి పని చేశాను అని ప్రజల దగ్గరకు ధైర్యంగా వచ్చి, చిరునవ్వుతో వారి ఆశీర్వాదం తీసుకునేటట్టు ఉండాలి. కానీ చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయి. మోసాలుగా మిగిలాయి. ఎన్నికల మేనిఫెస్టోలో 143 హామీలతో కూటమి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి ప్రతి ఇంటికి వాళ్ల కార్యకర్తలు పంపించి పాంప్లెట్లు పంచారు. ప్రతి ఒక్కరికీ చంద్ర బాబు బాండ్లు పంపించాడని ప్రలోభపెట్టి ఎన్నికల్లో గెలిచారు. గెల్చిన తర్వాత చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లు ఏమయ్యాయని ఎవరైనా అడగడానికి >>2

# ఆసుపత్రిలో పాక్ అధ్యక్షుడు జర్దారీ

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 2:** పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలి జర్దారి ఆరోగ్యం క్షీణించింది. కరాచీలోని ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన్ను చేర్పించారు. కరాచికి సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవాబ్ షానుంచి జర్దారీని ఆసుపత్రికి తరలించారు. రెండురోజులక్రితమే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు అక్కడి స్థానికులు చెపుతున్నారు. జర్దారి వయసు ప్రస్తుతం 69 ఏళ్లు, జ్వరం, ఇన్‌ఫెక్షన్‌నుంచి ఆయన బాధపడుతున్నారు. సోమవారం అర్ధరాత్రి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ పీపుల్స్‌పార్టీ నాయకుడు అయిన జర్దారికి ప్రస్తుతం వైద్యపరీక్షలు చేస్తున్నారు. అలాగే ఆసుపత్రి వద్ద భద్ర తను కూడా పెంచారు. ఆదివారం నవాబ్‌షాలో ఉన్న జర్దారి >>2



బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న జనసేన నేత నాగేంద్రబాబు

# ఐదుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

**సచివాలయం,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలికి ఎంపికైన ఐదు గురు శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, బిటి నాయుడు, కొణిదల నాగేంద్రరావు (నాగ బాబు) పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లచే బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనం లోని చైర్మన్ చాంబర్‌లో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేక్‌రాజు సభ్యులచే శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉప కార్యదర్శి రాజ్‌కుమార్, ఇతర అధికారులు, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటివద్దే 47 రకాల వైద్య పరీక్షలు

## ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం

## 104, 108 సేవలకు కొత్త సర్వీసు ప్రొవైడర్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** పజారోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ సమస్యాత్మకంగా కొనసాగుతున్న 104, 108 సేవలకు జవసత్వాలు కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సేవల్ని అందిస్తున్న ప్రస్తుత సర్వీస్ ప్రొవైడర్ స్థానంలో ప్రభుత్వం కొత్త ఏజెన్సీని గుర్తించింది. ఈ ప్రక్రియలో భాగంగా దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజల ఆరోగ్య స్థితి నిర్ధారణకు 47 రకాల డయాగ్నోస్టిక్ పరీక్షల్ని 104 వాహనాల ద్వారా ఉళ్లల్లోనే పరీక్షలు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. M/s. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సారథ్యంలో M/s. SRIT ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను భాగస్వామిగా ఉన్న కన్సార్షియంను ఇకనుంచి ఈ సేవల్ని అందించే ఏజెన్సీగా టెండరు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర ప్రజల వ్యక్తిగత ఆరోగ్య స్థాయి వివరణాత్మక ప్రొఫైలింగ్ ద్వారా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్ని(ఇహెచ్ఆర్) రూపొందించడానికి ఈ పరీక్షల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా రాష్ట్రంలో ప్రస్తుత , భవిష్యత్తు వ్యాధుల భారాన్ని అంచనా వేయడం వీలవుతుంది. తద్వారా అవసరాలకనుగుణంగా ప్రభుత్వం తగు చర్యల్ని చేపట్టడానికి మార్గం ఏర్పడుతుంది. ప్రస్తుతం 104 అంబులెన్స్‌ల ద్వారా కేవలం మధుమేహం మరియు బీపీ వ్యాధుల్ని గుర్తించడానికి మాత్రమే ఖిర్యాపిడ్ కిట్‌ఖి పరీక్షలు చేస్తున్నారు. దీనికి భిన్నంగా నూతన విధానంలో నిర్ధిష్ట ఫలితాలనిచ్చే 47 రకాల పరీక్షలు చేయడం జరుగుతుంది. బ్లడ్ గ్లూకోజ్ టెస్ట్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, రీనల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు, కంప్లీట్ లిపిడ్ ప్రొఫైల్, యూరిన్ అనాలిసిస్, ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ లకు సంబంధించి 20 పరీక్షలు లబ్ధి దారులకు చేయడం జరుగుతుంది నిర్ధిష్ట వ్యాధులకు సంబంధించి మరో 27 పరీక్షల్ని చేస్తారు. కొత్తగా ఈ సేవల బాధ్యతలను స్వీకరించనున్న సర్వీస్ ప్రొవైడర్ సాధారణ 20 పరీక్షల్ని ఒక్కొక్కరికి రూ.195 ఖర్చుతో చేయడానికి అంగీకరించింది. అంతే కాక ఇతర వ్యాధి పరీక్షలకు కూడా మార్కెట్ రేట్లతో పోలిస్తే సహేతుకమైన ఛార్జీలను ప్రతిపాదించారు. ప్రతి 104 వాహనం ద్వారా రోజుకు దాదాపు 35 మందిని పరీక్షిస్తారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ముందు మొబైల్ మెడికల్ యూనిట్ల డేటా యొక్క విశ్వసనీయతను తనిఖీ చేసేందుకు ఈ నిర్ధారణ పరీక్షల్ని పైలట్ ప్రాతిపదికన ప్రభుత్వం చేపడుతుంది. ఈ పరీక్షలు నిర్వహించడానికి కొత్త ఏజెన్సీ ఆయా పరికరాల్ని ప్రతి 104 వాహనంలో సెమీఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్, సిబిసి మెషిన్ 3పార్ట్ ఎనలైజర్, మైక్రోస్కోప్ మరియు ఇంక్యుబేటర్ వంటి పరికరాలను ఏర్పాటు చేస్తారు. ప్రతి వాహనం >>2

3-4pg2exHMNWJQE.qxd:3-4pg2exHMNWJQE.qxd 01/01/01 9:46 AM Page 1





టీటీడీ అభివృద్ధి చర్యలు,అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయాల నమూనాలను సీఎం చంద్రబాబుకు చూపిస్తున్న కార్యనిర్వహణాధికారి శ్యామలరావు

# తిరుమలలో 100% ప్రక్షాళన

>> అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. బర్డ్ ఆసుపత్రికి డైరెక్టర్ నియామకం, జేఈవో, సివిఎస్‌వో, ఎస్వీబీసీ ఛైర్మన్ నియామకాలను త్వరలో చేపడతామని సీఎం చెప్పారు. టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందిస్తామని అధికారులు చెప్పగా...వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు. ప్రతి సేవకు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణపైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టర్లలో విస్తరించి ఉండగా ఇందులో ప్రస్తుతం 68.14 శాతం పచ్చదనం ఉంది. దీనిని 80 శాతానికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "తిరుమల దేవాలయంలో సేవలు బాగుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి నేటికీ ఇప్పటికే మార్పు కనిపించింది. అయితే ఆ మార్పు 100 శాతం ఉండాలి. అప్పుడే భక్తుల, ప్రజల అంచనాలను మనం అందుకోగలం. పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో వచ్చే 50 ఏళ్ల అవసరాలను అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి. ఏ పనులు అవసరమో ఆ పనులు మాత్రమే చేయాలి. శ్రీవారి డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టవద్దు...మనం దేవాలయానికి ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే. శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకల సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టే అధికారం ఎవరికీ లేదు. ఏడుకొండల వాడి సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమాలకు టీటీడీ ఖర్చు చేస్తోంది..దీనిపై ఇంటర్నల్ ఆడిటింగ్ తో పాటు....థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ జరిపితే మంచిది. భక్తులు ఇచ్చే విరాళాలు ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చు అవ్వాల్సిన అవసరం ఉంది. జవాబు దారీతనం ఉండాలి" అని సీఎం స్పష్టం చేశారు. ప్రక్షాళన అనేది 100 శాతం జరగా ల్సిందే...దీనిలో మినహాయింపులు లేవు" అని సీఎం అధికారులకు సూచించారు. టీటీడీ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుమలలో టీటీడీ అందించిన సేవలపై ఫీడ్‌బ్యాక్ సర్వేలో భక్తుల నుంచి అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రథసప్తమి రోజున శ్రీవారి భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని అంశాలపై 76 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 1 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు 74 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్లు వెల్లడించారు. కేవలం 3 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు.

మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమల వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ విధానంలో చేసిన సర్వేలోనూ అత్యధిక స్థాయి సంతృప్తి వ్యక్తమైంది. క్యూలైన్ నిర్వహణ, సౌకర్యాలపై 65 శాతం మంది బాగుంది అని చెప్పగా, 28శాతం పర్వాలేదని, 7 శాతం మంది బాగోలేదని సమాధానం ఇచ్చారు. అలాగే వసతి, శుభ్రత బాగుందని 74 శాతం, పర్వాలేదని 19 శాతం, బాగోలేదని 7 శాతం మంది చెప్పారు. లడ్డు రుచినాణ్యత బావుందని 77 శాతం, పర్వాలేదని 17 శాతం, బాగోలేదని 6 శాతం మంది చెప్పారు. ఇంకా అన్నదానం, కళ్యాణకట్ట, టీటీడీ ఉద్యోగుల ప్రవర్తన, లగేజ్ కలెక్షన్‌డెలివరీ వంటి అంశాలపైనా ఇదే స్థాయిలో అభిప్రాయాలు వెల్లడించారు. మొత్తంగా ఐవీఆర్ఎస్ సర్వేలో 61 శాతం మంది భక్తులు టీటీడీ సేవలు బావున్నాయని మెచ్చుకున్నారు. 27 శాతం పర్వాలేదన్నారు. 12 శాతం మంది భక్తులు బాగోలేదన్నారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు. చుట్టూ ప్రాకారం నిర్మాణంతో పాటు ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మించ నున్నారు. దీనికి సంబంధించి త్వరలో టెండర్లు పిలుస్తారు. అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని విస్తరణ పనులతో పాటు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. కరీంనగర్, కొడంగల్, నవి ముంబై, బాంద్రా, ఉలందుర్పేట, కోయంబత్తూరులో చేపట్టిన శ్రీవారి ఆలయాల నిర్మాణాలభివృద్ధి కార్యక్రమాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి,టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు,ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి,చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



పారిశ్రామికవేత్తలు, విద్యావంతుల సమావేశం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గురించి వివరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

# వచ్చే ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు

>> స్పోక్స్ లీడ్‌పార్టనర్లుగా అనంతపురానికి జెఎస్‌డబ్లు, తిరుపతికి అదానీ గ్రూపు, విజయవాడకు మేఘా గ్రూపు, రాజమహేంద్రవరానికిగ్రీన్‌కో, విశాఖపట్నానికిజీఎంఆర్ గ్రూపు వ్యవహరిస్తాయి. ఆర్టీ ఐహెచ్‌లో ఇంక్యుబేటర్, ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ సెంటర్, బ్యాంకింగ్ లింకేజ్, ట్రైనింగ్, వీసీ ఫండింగ్ హ్యాండ్ హోల్డింగ్, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, హైపెర్ఫార్మెర్స్ కంప్యూటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మార్కెట్ లింకేజ్, రా మెటీరియల్ సోర్సింగ్ సపోర్ట్, ప్రోటోటైపింగ్ సెంటర్, ఔట్ డేటింగ్ టెస్టింగ్ ట్రాక్స్, హైస్పీడ్ ఇంటర్నెట్ ఉంటాయి.

# ఎండియు వాహనాల కొనుగోలులో భారీ స్కాం

>> 5.60 లక్షల మంది రైతుల నుంచి 35.93 లక్షల టన్నుల ధాన్యం సేకరించాం. ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ.8279 కోట్లు జమ చేశాం. రబీ 10 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయించాం. ఏప్రిల్ 1 నుంచి కొనుగోలు చేపట్టాం అనిమనోహర్ తెలిపారు. దీపం -2 పథకం కింద రెండో ఉచిత సిలిండర్‌కు బుకింగ్ ప్రారంభమైందని మనోహర్ వెల్లడించారు. మార్చి 31వ తేదీ నాటికి రాష్ట్రంలో 99,03,000 మందికి ఉచిత సిలిండర్ అందించాం. రూ.760 కోట్లు ఖాతాల్లో జమ చేశాం. కొత్తగా 2 లక్షల కనెక్షన్లు ఇచ్చాం. రెండో సిలిండర్ లబ్ధిదారుల సంఖ్య కోటికి చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించాం అని పేర్కొన్నారు. జూన్ నుంచి మధ్యాహ్న భోజనం, వసతిగృహ విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

# ఇంటివద్దే 47 రకాల వైద్య పరీక్షలు

>> లో ఒక ల్యాబ్ టెక్నీషియన్‌ను కూడా ఉంటారు. 108 మరియు 104 సేవలతో పాటు అత్య వసర ప్రతిస్పందన కేంద్రాన్ని (EMERGENCY RESPONSE CENTRE) నిర్వహించడానికి ప్రభుత్వం ప్రస్తుతం నెలకు రూ.28 కోట్లు చెల్లిస్తోంది. కొత్త టెండర్ కింద ఈ ఖర్చు నెలకు రూ.31 కోట్లకు చేరుతుంది. ఇది టెండర్ ధరలో కేవలం 11 శాతం లోపు మాత్రమే పెరుగుదల.ఈ పెరు గుదలకు ప్రధాన కారణం ప్రధానంగా కొత్త ఏజెన్సీ 190 కొత్త 108 వాహనాల్ని ఖరీదు చేసి ఏర్పాటు చేయడం. మొత్తమ్మీద 731 వాహనాలు 108 సేవల్ని అందిస్తాయి. సేవల ధర స్వల్పంగా పెరగడా నికి పెరిగిన ఇంధన ధరలు, సిబ్బందికి వేతనాలు కూడా కొంతమేరకు కారణం. 2020 సంవత్స రంలో ప్రస్తుతం అమలులో ఉన్న టెండర్ ఖరారు చేసినప్పుడు డీజిల్ ధర లీటరుకు రూ.70 మాత్రమే ఉండగా, ఇప్పుడది లీటరుకు 97 రూపాయల 47 పైసలకు పెరిగింది ఉంది. 108 అంబులెన్స్‌ల డ్రైవర్లకు, నెలకు రూ.2,000 అదనంగా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ద్రవ్యోల్బణంతో పాటు పెరిగిన పరికరాల ధరలు, వాహనాల నిర్వణా ఖర్చులు కూడా ఇతర కారణాలు108 సేవలకు సంబంధించి, సర్వీస్ ప్రొవైడర్‌కు రెండు కొత్త షరతులు పెట్టారు. ఇందులో ఒకటి కాల్ వచ్చిన ప్పటి నుండి రోగిని ఒక గంటలోపు ఆసుపత్రికి తీసుకెళ్లాలి. దీనిని ఖిగోల్డెన్ అవర్ఖి అని అంటారు. రెండోది ఎటువంటి అత్యవసర కాల్స్‌ను స్వీకరించకుండా వుండకూడదు. ఈ సేవల్ని అందిస్తున్న ప్రస్తుత సంస్థ రోజుకు దాదాపు 200ఎమెర్జెన్సీ కాల్స్‌ను నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఈ షరతుల్ని పొందుపర్చారు.

# ఆసుపత్రిలో పాక్ అధ్యక్షుడు జర్దారీ

>> హౌస్‌లో ఆయన ఈద్‌ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆసిఫ్ ఆలీ జర్దారి ఆరోగ్యం ఇటీవల ఆందోళనకరంగా మారింది. 2024లో ఆయన ఒక విమానం దిగబోతూ కిందపడిపోయారు. ఆ సమయంలో ఆయన పాదానికి ఫ్రాక్చర్ అయింది. దానివల్ల ఆయన చైనా పర్యటనను కూడా రద్దుచేసుకోవాల్సి వచ్చింది.

# గాలికి ఎగిరిన

>> ధైర్యం చేస్తే.. ఆ స్వరం కూడా వినిపించకుండా చేయాలని తాపత్రపపడుతున్నారు. అంతే తప్ప ఆ హామీలు నెరవేర్చాలని కాని, ప్రజలకిచ్చిన మాట నెరవేర్చాలని కానీ చంద్రబాబు అడుగుల్లో కనిపించడం లేదు. ప్రతి అడుగులోనూ మోసం, పాలనలో అబద్దాలే కనిపిస్తున్నాయి. సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లు గాలికెగిరిపోయి.. మోసాలుగా కనిపిస్తున్నాయి. చివరకు చంద్రబాబు ప్రభుత్వం రాక మునుపు మీ జగన్ పాలనలో వైయస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రతి నెలా ఏదో ఒక బటన్ నొక్కే పరిస్థితి ఉండేది. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మేలు జరిగింది. నాలుగువేళ్లు నోట్లోకి పోయేయి. చంద్రబాబు వచ్చిన తర్వాత నాలుగు వేళ్ల నోట్లోకి పోవడం మాట అటుంచి.. ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. 104, 108 అంబులెన్సులు గురించి చెప్పాల్సిన పనిలేదు. వ్యవసాయం గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్న పూర్తిగా దళారులకు అమ్ముడుపోయి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సహాయం కింద జగన్ పీఎం కిసాన్ తో కలిపి రూ.13,500 ఇస్తున్నాడు. మేం వస్తే పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తామని నమ్మబలికాడు. చంద్రబాబు వచ్చిన తర్వాత జగన్ ఇచ్చిన అమోంట్ లేదు. బాబు ఇస్తామన్నది కూడా లేదు. మరోవైపు ఆర్బీకేలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటలబీమా పూర్తిగా ఎత్తివేశాడు. ఇన్ పుట్ సబ్సిటీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద డబ్బులు లేకపోగా.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనిపరిస్థితుల్లో రాష్ట్రం ప్రయాణం చేస్తోంది. మరోవైపు వాలంటీర్ వ్యవస్థ లేదు. పారదర్శకత లేదు. స్కీములూ లేవు. ఉన్నదల్లా రెడ్ బుక్ రాజ్యాంగమే. విచ్చల విడిగా అవినీతి జరుగుతోంది. పోలీసులను అధికార పార్టీ కాపలాదారులుగా వాడుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని దారుణమైన పరిస్థితుల్లో నడిపిస్తున్నారని విమర్శించారు.

తిరుపతి కార్పొరేషన్ లో 48 స్థానాలు మనం గెలిస్తే వాళ్లు ఒక్కటే గెలిచారు.అక్కడ ఈ మధ్య కాలంలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగితే. మన కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు అడ్డుకుని, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీని పోలీసుల ఆధ్వర్యంలోనే కిడ్నాప్ చేశారు.ఇలా చేయడానికి సిగ్గు ఉండాలి. విశాఖపట్నంలో ఉన్న 98స్థానాలకు 56స్థానాలకు పైగా వైయస్సార్సీపీ గెలిచింది. ప్రజా స్వామ్యయుతంగా వైయస్సార్సీపీ మేయర్ ఉంటే, అక్కడా అవిశ్వాస తీర్మానం పెట్టారు. మన కార్పొరే తటర్లను క్యాంపులోనికి తీసుకున్నాం. వారు క్యాంపులకు పోతే వాళ్ల ఇళ్లకు పోలీసులు వచ్చి.. మీ భర్తలు ఎక్కడున్నారో చెప్పకపోతే మిమ్మల్ని స్టేషన్ కి తీసుకుపోతామని బెదిరిస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉన్నవాళ్లు ఎవరైనా పోలీసులను ఈ మాదిరిగా వాడుకుంటారా? అని జగన్ ప్రశ్నించారు.

# పెరిగిన జిఎస్టీ నికర వసూళ్లు

>> గరిష్ఠ ఆదాయం వచ్చింది. 2024 అక్టోబరులో రూ.2820 కోట్లు, నవంబరు-రూ.2843 కోట్లు, డిసెంబరు-రూ.2524 కోట్లు, 2025 జనవరి-రూ.2904 కోట్లు ఫిబ్రవరిలో రూ.2937 కోట్ల చొప్పున జీఎస్టీ వసూలైంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రాథమిక ధరలో తగ్గుదల, విధానపరమైన మార్పుల కారణంగా పెట్రోలియం, ఉత్పత్తుల రెవెన్యూ తగ్గి, సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ మొత్తం పన్ను వసూళ్లు సానుకూలంగానే ఉన్నాయి. రాష్ట్ర రెవెన్యూకు గణనీయంగా దోహదపడే మద్యం రిటైల్ ధర తగ్గింపు కూడా ప్రభావం చూపిందని బాబు.ఎ వివరించారు. గత సంవత్సరాలకు సంబంధించి 2024-25 లో సెటిల్ చేసిన రూ.164 కోట్ల పరిహారాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. జీఎస్టీ మార్చి నెల వసూళ్లలో తెలంగాణకు రూ.5401 కోట్లు, ఏపీకి రూ.4033 కోట్లు దక్కాయి. 2024 మార్చితో పోలిస్తే ఏపీ వసూళ్లు 1 శాతం తగ్గగా, తెలంగాణ వసూళ్ల యథాతథంగా ఉన్నాయి. కేంద్ర ఆర్థికశాఖ మంగళవారం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఐజీఎస్‌టీలో ఎస్‌జీఎస్‌టీ విభాగం పరిష్కారం తర్వాత ఈ ఏడాది ఇప్పటివరకు ఏపీ ఖజానాకు రూ.33301 కోట్లు, తెలంగాణకు రూ.44025 కోట్లు వచ్చాయి. ఇందులో ఏపీలో 5% తెలంగాణలో 8% వృద్ధి నమోదైంది. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ పన్ను విభాగాలు కలిపి తెలంగాణ నుంచి రూ.62987 కోట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.44,825 కోట్లను సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ, ఐజీఎస్‌టీ, సెస్ రూపంలో వసూలుచేశాయి. గతేడాదితో పోలిస్తే ఈ వసూళ్లలో తెలంగాణలో 5.1% ఆంధ్రప్రదేశ్‌లో 1.2% వృద్ధి నమోదైంది.

# అమరావతి చిత్రకళ వీధికి సిఎం మద్దతు

>> ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్విని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు.చిత్రాన్ని వేస్తున్న సమయంలో, చిన్నతనంలో చివరిసారి చిత్రలేఖనం చేసిన అనుభూతిని గుర్తుచేసుకుంటూ, మళ్ళీ ఆ అనుభూతిని పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.తేజస్వి మాట్లాడుతూ, కళాకారులకు ఇది బంగారు యుగం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కళలు, సాంస్కృతిక వారసత్వానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయానికి ఎయిర్‌ఫోర్స్ సమ్మతి

## జాక్రన్‌పల్లికి అనుమతి లభిస్తే మూరు మూల ప్రాంతాల అభివృద్ధికి దోహదం

### మామ్నూరు, ఆదిలాబాద్‌లకు వరుసగా ఆరునెలల్లో అనుమతులు సాధించాం : తెలంగాణ ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** ఆదిలాబాద్ విమానాశ్రయానికి భారత ఏయిర్‌ఫోర్స్ సమ్మతి తెలిపింది. నైజాం హయాంలోనే ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణంకు పునాదులు పడ్డాయి.362 ఎకరాలలో డిఫెన్స్ సంబంధించిన ఎరోడ్రమ్ అక్కడ ఉంది.దీనికి తోడు 1500వందల ఎకరాల భూములు సేకరించి ఎయిర్ పోర్టును అభివృద్ధిచేయాలని సర్వేను 2011,12లో చేసి ప్రభుత్వం నిర్ణయించింది. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగాలని అర్థదశాబ్దం నుంచి డిమాండ్ వినిపిస్తున్నారు. దీనికితోడు నిజామాబాద్ జిల్లా జాక్రన్‌పల్లిలో కూడా ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మామునూర్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో మిగితా ఈ రెండు ఎయిర్‌పోర్టులపై కూడా ప్రజల నుంచి పాలకులపై ఒత్తిడి వచ్చింది. ఆదిలాబాద్ విమానశ్రయంకు ఎయిర్‌ఫోర్సు నుంచి అనుమతి రావడంతో ఇక పౌరయానం కోసం వీలుగా ఇక్కడ విమానాశ్రయం నిర్మాణంకు అవకాశం ఏర్పడిందని అనుమతి లేఖ కూడా తనకు అధికారికంగా అందిందని రాష్ట్ర రోడ్డుభవనాలుశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ,సమీపంలో ఉన్న విదర్భ ప్రాంతాలకు పౌరవిమాన సేవలు ఇక్కడ నుంచి అందే అవకాశాలు ఉంటాయి.

ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కొద్ది రోజుల క్రితం మామునూర్ ఎయిర్‌పోర్టుకు అనుమతులు సాధించామని, ఇప్పుడుఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు సాధించామని ఆయన పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ,సమీపంలోని విదర్భ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ విమానశ్రయం ఉపయగపడుతోందని కొమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు భారత వాయుసేన అధికారులు సముఖత వ్యక్తం చేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి వివరించారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు కోసం భూసేకరణ చేయాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టు కోసం డిపిఆర్ నివేదికను రూపొందించి కేంద్రానికి, సంబంధిత విభాగాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ఇటీవల మామునూర్, ఇప్పుడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి, రాష్ట్రంలో ఎయిర్ పోర్ట్‌ల ఏర్పాటుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ చేసుకోవాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఎయిర్‌ఫోర్సు అధికారులు సూచించడంతో ఇక నిర్మాణపనులు వడివడిగా సాగుతాయని అంతా భావిస్తున్నారు.

ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా "సమగ్ర నిర్మాణ ప్రతిపాదన నివేదికను " ను ఇండియన్ ఏయిర్‌ఫోర్సుకు సమర్పించాల్సి ఉంటుంది. దానిని పరిశీలించి మిగితా అనుమతులు ఇస్తారు. తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన ఎయిర్‌ఫోర్స్ అధికారులు అనుమతులు మంజూరు చేశారని మంత్రి తెలపడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలతో పాటుయావత్‌మాల్,కిన్వట్ తదితర ప్రాంతాల్లో ప్రజలలో కూడా సంతోషం వెల్లివిరిసింది.. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించినట్లు వెంకటరెడ్డి తెలపడంతో అక్కడి ప్రజల సంతోషంకు హద్దులు లేకుండాపోయింది. పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడంతో పాటు, పౌర టర్మినల్ ఏర్పాటు, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చేయాల్సి ఉంటుంది..



బుధవారం పట్టాలు తప్పిన నాగావళి బోగీలు. పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

# పట్టాలు తప్పిన 'నాగావళి'

## రైలు నెమ్మదిగా వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం

**విజయనగరం , ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి :** నాగావళి రైలు ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. విజయనగరం రైల్వే స్టేషన్‌కు కొద్ది దూరంలో నాందేడ్ నుంచి సంబల్పూర్ వెళుతున్న నాగావళి రైలు పట్టాలు తప్పింది. అదృష్టవశాస్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. నాందేడ్ నుండి సంబల్పూర్ వెళ్లే నాగావళి బుధవారం ఉదయం సుమారు పదకొండున్నర సమయంలో విజయనగరం రైల్వేస్టేషన్‌కి చేరుకుంది.అక్కడ నుంచి బయలుదేరిన నాగావళి కొద్ది వ్యవధిలో విజయనగరం రైల్వేస్టేషన్‌కు సమీపంలో రైలు వెనుక రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఆ సమయంలో రైలు నెమ్మదిగా ప్రయాణిస్తుండటంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అప్రమత్తమైన రైల్వే అధికారులు తక్షణమే ఆ రెండు బోగీలను తప్పించారు. ప్రమాద స్థలాన్ని రైల్వే ఉన్నతాధికారులు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటూ దర్యాప్తు చేపట్టారు. సంఘటన విషయం తెలియగానే విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సంఘటనా స్థలాన్ని సందర్శించి, రైల్వే అధికారులను కారణాలు అడిగి తెలుసుకున్నారు.



వెంకటేశ్వరస్వామి ప్రతిమను నాగేంద్రబాబు దంపతులకు అందజేస్తున్న సీఎం చంద్రబాబు

# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్సీ నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకరంగా కలిశారు. శాసనమండలి ఛైర్మన్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగబాబు సచివాలయంలో సీఎంను కలిశారు.ఈ సందర్భంగా నాగబాబును చంద్రబాబు అభినందించారు.పట్టుదల,ఆకుంఠిత దీక్షతో మీరు ఈ స్థాయికి రాగలిగారు.ఇక మనమంతా కలిసి పట్టుదలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిద్దామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వ్యాఖ్యానిం చారంటున్నారు.పవన్ మొక్కవోని ధైర్యం,ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేయాలనే అభిలాష తనకు ప్రోత్సాహంగా ఉంటాయని చంద్రబాబు అన్నట్లు తెలిపారు.మన విజన్‌ను వివరించినప్పుడు మీతోనే మేమంటూ ముందుకు వస్తారన్నారు.పవన్ కల్యాణ్ మాదిరిగా పట్టుదలతో మనమంతా కలిసి ముందుకు సాగుదామన్నారు.నాగేంద్రబాబు చంద్రబాబు బాటలోనే తామని స్పష్టం చేసినట్లు సమాచారం.గతంలో నాగేంద్రబాబుకు క్యాబినెట్‌లో స్థానం కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు.ఈ ప్రస్తావన వచ్చినప్పుడు మీరు ఎలా నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తామని నాగేంద్రబాబు తెలిపినట్లు సమాచారం.ఈ విషయంలో జనసేన పదవుల కన్నా కూటమి నిర్ణయాలు,ప్రభుత్వ అభ్యున్నతిని ఆశి స్తుందని నాగేంద్రబాబు తెలిపినట్లు సమాచారం.

సీఎం చంద్రబాబును కలిసిన సందర్భంలో నాగ బాబుతో ఆయన సతీమణి ఉన్నారు. నాగేంద్ర బాబుకు ఆయన సతీమణికి సీఎం చంద్రబాబు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు.

# మళ్లీ గంటపైగా శ్రవణ్‌రావు విచారణ

## ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్తమలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా అధినేత శ్రవణ్ రావును సిట్ అధికారులు బుధవారం నాడు గం ట పాటు విచారించారు. గత శనివారం నాడు మొదటి సారి శ్రవణ్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ అధి కారులు ఆరున్నర గంటల పాటు విచారించడ ం తెలిసిందే. మొదటి దఫా విచారణలో సరైన సమాధానాలు చెప్పక పోవడంతో బుధవారం నాడు శ్రవణ్ రావును బుధవారం నాడు మరోసారి విచారణకు పిలిచారు. పోలీసుల నోటీసులకు సమాధానంగా శ్రవణ్ రావు జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి హాజరు కాగా సిట్ ఎసిపి వెంకటగిరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఆయన ను అనేక ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరు వాడిన ఫోన్‌లను వెంటనే ఇవ్వాలని సిట్ అధికారులు శ్రవణ్ రావును కోరగా అ ప్పుడు వాడిన ఫోన్‌లు తన వద్ద ఇప్పుడు లేవని సమాధానం ఇచ్చారని తెలిసింది. అయితే శ్రవణ్ రావు సమాధానాలతో సిట్ అధికారులు సంతృప్తి చెందలేదు. దీంతో ఒక ఫోన్‌ను సిట్ అధికారులకు శ్రవణ్ రావు అప్పగించగా అందులో ఎలాంటి సమాచారం లేక పోవడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారని సమాచారం. అనంతరం సిట్ అధికారులు శ్రవణ్ రావును ఫోన్ ట్యాపింగ్ కేసులో అప్పట్లో జరిగిన ఘటనలపై ప్రశ్నించి కొంత సమాచారం రాబట్టారని తెలిసింది. అయితే చాలా వరకు ప్రశ్న లకు శ్రవణ్ రావు సరైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేశారని తెలిసింది. దీంతో సిట్ అధికారులు ఒకింత అసహనానికి గురై 2023లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎ న్నికల సమయంలో మీరు ఉపయోగించిన రెండు ఫోన్‌లను తమకు అప్పగించాలని, ఇందులో అన్ని వివరాలు వుండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. నాటి ఎన్నికల సమయంలో వాడిన ఫోన్‌లతో పాటు తాము అడిగిన సమాచారం తీసుకుని ఈ నెల ఎనిమిదవ తేదీన మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు శ్రవణ్ రావును ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 03-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల షష్ఠి రా.9.47
రోహిణి ఉ.7.03, మృగశిర ఉ.11.17
వర్జ్యం రా.11.15 - 2.20
దు.ఉ.10.09 - 10.58
శుభసమయం : మ.3.04 - 3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ధనవ్యయం.

**వృషభం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్ధ వంతంగా నిర్వ హిస్తారు. ఆరోగ్యం మందగిస్తుంది.

**మిథునం:** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కర్కాటకం :** ఋణవత్తిడులు తొలగు తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తువులు కొనుగోలు.

**సింహం:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శుభవార్తలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత కలవర పెడుతుంది. నూతన ప్రయత్నాలు అనుకూలించవు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఋణ యత్నాలు ఫలిస్తాయి. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రాలాభం.

**మకరం:** పనులలో విజయం సాధిస్తారు. ప్రముఖ వ్యక్తులనుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కుంభం:** దూర ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. భూ తగాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం :** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3vja.qxd:03-04Pg3fBGOL.qxd 01/01/01 10:54 AM Page 1



# 933 ఎకరాల వక్ఫ్ భూమి మూడేళ్లు లీజుకు

## ముస్లింలకు ఉచిత విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డ్ నూతన పథకం- రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లిం లకు ఉచిత విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డ్ నూతన పథకం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్ తెలిపారు. విజయవాడలోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 3 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండా లపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మ్యానేజింగ్ కమిటీలు, పలు ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ముస్లిం లకు ఉచిత విద్య అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అతి త్వరలో దాని వివరాలు తెలియచేస్తామని అన్నారు. వక్ఫ్ ఆస్తుల అద్దె ల సవరణకు రెంట్ రివ్యూ కమిటీ ను నియమించామని తెలిపారు. 202526 నుంచి 202728 సంవత్సరాలకు గాను డైరెక్ట్ మ్యానేజ్మెంట్ లో ఉన్న 933 ఎకరాల వక్ఫ్ ఆస్తులను లీజుకు ఇవ్వనున్నామని తెలిపారు. రాష్ట్రంలో వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగపడే వక్ఫ్ భూములను అభివృద్ధి చేయడానికి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి డెవలపర్లను, సంస్థలను, పారిశ్రామిక వేత్తలను దీర్ఘకాలిక లీజు లేదా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ ) ద్వారా ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ కింద ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ భూములపై సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక సంస్థలు, వాణిజ్య కాంప్లెక్సులు, విద్యా సంస్థలు, హాస్పిటల్‌లు, ఇతర వాణిజ్య ప్రాజెక్టులు అభివృద్ధి చేసే అవకాశం ఉందని వివరించారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనమండలి సభ్యులు మొహమ్మద్ రుహుల్లా, శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, దావూద్ భాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో కామోన్మాది ఘాతుకంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

## - బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

**విజయవాడ, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో యువతిపై కామోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని అడ్డుకునే ప్రయత్నంలో నిందితుడి చేతిలో యువతి తల్లి నక్కా లక్ష్మి ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. ఈ ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువతి ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.



కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో రాష్ట్ర మంత్రి టి.జి భరత్

# కర్నూలు విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించమని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన టిజి భరత్ కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో ఆకాశ్ అంబానీ



**తిరుమల, ఏప్రిల్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ధనవంతుడనే హంగు ఆర్భాటం అతనిలో కనబడలేదు.. పైగా ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆద్యంతం భక్తిభావంతో స్వామివారి సేవలో తరించాడు ముఖేశ్‌అంబానీ కుమారుడు ఆకాశ్ అంబానీ. బుధవారం ఉదయం అనుచరులతో కలిసి తిరుమలకు చేరుకున్న ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోకి వెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన స్వయంగా కాలినడకన వరాహస్వామిని, పుష్కరిణిని చూశారు. సామాన్యభక్తుడుగానే గజరాజుల ఆశీర్వాదం అందుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆకాశ్‌అంబానీని చూడటానికి ,సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు ఉత్సాహం చూపారు. అయితే అత్యంత వ్యక్తిగత భద్రత నడుమ ఆయన తిరుమల యాత్ర సాగడం విశేషం.

# సంచార జాతుల అభ్యున్నతికి ప్రభుత్వం సమర్థవంతమైన కార్యాచరణ

## - వారి అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం - బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు. బెగ్గింగ్ నిర్మూలనే చంద్రబాబు ధ్యేయంరాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. 201419 మధ్య బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీతో సంచార జాతులకు సీఎం చంద్రబాబునాయుడు రూ.30 వేల మేర ఆర్థిక చేయూత అందించారన్నారు. అదే మాదిరిగా ఎంబీసీలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందజేయనుందన్నారు. గతంలో కంటే అదనంగా ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంచార జాతుల్లో విద్యకు ప్రాధాన్యంనిరక్షరాస్యత కారణంగానే సంచార జాతులు అభివృద్ధిని నోచుకోలేకపోతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సంచార జాతుల వారు తమ పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సూచించారు. విద్యతోనే ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లలను బడులకు పంపాలని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూళ్లో సంచార జాతుల పిల్లలకు నేరుగా అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.



ఇదే విషయమై మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా విద్యా సంస్థల్లో రాయితీపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. అర్హులైన సంచార జాతుల విద్యార్థులకు విదేశీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తామన్నారు.

ఈ సందర్భంగా ఎంబీసీ నాయకులు మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే తమకు న్యాయం జరిగిందని, మరోసారి సీఎం చంద్బరాబు నాయుడు అధికారంలోకి రావడంతో, తమ బతుకులకు భరోసా లభించిందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను ఎంబీసీ నాయకులు ఘనంగా సత్కరించారు.

# చంద్రబాబు పి - 4 కాన్సెప్ట్ అంతా ఓ నాటకం

## - ప్రజలను ఊహాలోకంలోకి తీసుకెళ్తున్న చంద్రబాబు - 8న వైఎస్ జగన్ రాక

## - వైఎస్సార్సీఅనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతోందని, కేవలం ప్రచార ఆర్భాటానికే చంద్రబాబు పరిమితం అవుతున్నారని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెబుతున్న పి 4 కాన్సెప్ట్ అంతా బూటకము.. నాటకమని ,, ఇది అంతా ఎప్పటినుంచో అమల్లో ఉందని సీనియర్ నేత, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో పాటు జగన్ అందించిన సంక్షేమం కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రచారం చేశారన్నారు. ఈ 10 నెలల్లో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. గ్యాస్ సిలిండర్లు మాత్రమే అరకొరగా అందిస్తున్నారని తెలిపారు. పాత సీసాలో కొత్త సారా అన్నట్లు కొత్త కొత్త పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఉగాది రోజున పీ-4 అంటూ నినాదం తీసుకొచ్చారని, ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం కొత్తేమీ కాదన్నారూ .గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఎమ్మెల్యేలు గ్రామాలను దత్తత తీసుకున్నారని, ఆ తర్వాత గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని, 2047 నాటికి కుటుంబ తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు భ్రమల్లో తేలిపోతూ ప్రజలను ఊహా లోకంలో తిరిగేలా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఎంత మంది పేదరికంలో ఉన్నారో ప్రకటించాలన్నారు. జగన్ ఐదేళ్లలో నొక్కిన బటన్లన్నీ తాను పింఛన్ల కోసం నొక్కిన బటన్‌తో సమానం అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అనంత తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే నేరుగా రూ.2.72 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించారని తెలిపారు. భవిష్యత్‌లో చంద్రబాబు అందించే పథకాలను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల 742 పింఛన్ దారులు ఉండేవారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

ఈ ఏడాది ఏప్రిల్‌లో 63 లక్షల 27 వేల మందికి మాత్రమే పింఛన్ మంజూరు చేశారని తెలిపారు. అంటే 10 నెలల వ్యవధిలోనే ఏకంగా 3 లక్షలకు పైగా పింఛన్లను కోత పెట్టారన్నారు. ఒక్క అనంతపురం నగరంలో మాత్రమే వెయ్యి మందికి పైగా పింఛన్లు తొలగించారని తెలిపారు. రీసర్వే పేరుతో దివ్యాంగుల పింఛన్లలోనూ కోతలు పెడుతు న్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు తొలి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం అందిస్తామని చెప్పడం వెనుక లబ్ధిదారుల్లో కోత పెట్టే ఆలోచన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణంగా జూన్ మాసంలో స్కూళ్లు తెరిచాక ఆ నెలాఖరుకు ఎంత మంది విద్యా ర్థులు ఉన్నారన్నారు.

# పవన్ కల్యాణ్ కేసు ప్రత్యేక కోర్టుకు పంపే అవసరం ఏముంది? - హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వాలంటీర్లపై వ్యాఖ్యలు చేసేనాటికి ప్రజాప్రతినిధి కాదు కదా అని పిటిషనర్లను హైకోర్టు ప్రశ్నించింది. వారాహి యాత్ర సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అప్పట్లో వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్లడం మహిళల అపహరణలకు కారణమవు తోందని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ సర్కార్ గత సంవత్సరం ఫిబ్రవరిలో పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ కేసు దాఖలు చేసింది. ఈ విషయంలో అఫిడవిట్లు ఇచ్చిన ఐదుగురు వాలంటీర్లు తాజాగా అఫిడవిట్లు దాఖలు చేస్తూ వైఎస్సార్సీపీ నాయకులు తమ నుంచి సంతకాలు తీసుకొని కోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌పై ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుంటూరు కోర్టులో పిటిషన్ వేశారు. దానిపై విచారణ జరిపిన అక్కడి జడ్జి గత సంవత్సరం నవంబర్ 18న ప్రాసిక్యూషన్ ఉపసంహరణకు ఉత్తర్వులు జారీ చేశారు.

# 6న శ్రీరామనవమి

**తొట్టంబేడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** శ్రీరామనవమి హిందూవులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12గంటల సమయంలో త్రేతాయుగంలో జన్మించాడు. ఈరోజునే ప్రతి ఒక్కరు శ్రీరామనవమి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం, రావణసంహారం తర్వాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమినాడే జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ మహాపర్వదినాన తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. రామయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ట మహాముని దశరథమహారాజుకు పుత్రకామేష్టి యాగం చేయమని సలహాఇచ్చాడు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతనను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వస్తాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఒపాత్రను దశరథుడికి ఇచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగభాగం మొదటిభార్య కౌసల్యకూ, రెండోసగ భాగం చిన్నభార్యయైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చాడు. కొద్దికాలానికే వారు ముగ్గురూ సంతాన భాగ్యానికి నోచుకున్నారు. చైత్రమాసం తొమ్మిదవరోజైన నవమినాడు, మధ్యాహ్నం కౌసల్య శ్రీరామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతునికి, సుమిత్ర లక్ష్మణ శతృఘ్నులకు జన్మనిచ్చారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద

REDEMPTION NOTICE

టు:

(1). M/s వాసవి పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నల్లపు రామయ్య, ఫ్లాట్‌నెం. 405, 4వ అంతస్తు, గోల్డెన్ ఈడిఫైస్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. (2). శ్రీ నల్లపు రామయ్య, తండ్రి: వీరయ్య, డి.నెం. 4-13, రామాలయం వీధి, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. (3). శ్రీ. నల్లపు కిరణ్ కుమార్, తండ్రి: శ్రీరామయ్య, ఫ్లాట్ నెం. 405, 4వ అంతస్తు, గోల్డెన్ ఈడిఫైస్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. (4). శ్రీమతి. నల్లపు అనిత, భర్త: శ్రీ కిరణ్ కుమార్, ఫ్లాట్ నెం. 405, 4వ అంతస్తు, గోల్డెన్ ఈడిఫైస్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. (5). శ్రీమతి. నల్లపు నాగమణి, భర్త: శ్రీ రామయ్య, డి.నెం. 4-13, రామాలయం వీధి, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. (6). శ్రీమతి. గొంటేపి కవిత, భర్త: శ్రీ రమేష్ బాబు, డి నెం. 4-80, రామాలయం వీధి, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. (7). శ్రీ ఎమ్ తులసి దాస్, తండ్రి: శ్రీ దక్షిణ మూర్తి, డి.నెం. 6-92, ఫ్లాట్‌నెం.92, దుర్గా ఎస్టేట్స్, దీప్తి శ్రీ నగర్, మదీనాగూడ, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా-500049.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 89,92,41,351.70 (అక్షరాల ఎనభై తొమ్మిది కోట్ల తొంభై రెండు లక్షల నలభై ఒక్క వేల మూడు వందల యాభై ఒకటి రూపాయలు మరియు డబ్బై పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 10.06.2019 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 31.08.2019 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఈనాడులో తేది.01.09.2019 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన బకాయి తేది 29.03.2025 నాటికి రూ.1,84,90,30,442.09 (అక్షరాల నూట ఎనభై నాలుగు కోట్ల తొంభై లక్షల ముప్పై వేల నాలుగు వందల నలభై రెండు రూపాయలు మరియు తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: విజయవాడ, ఇబ్రహీంపట్నం, ఆర్.ఎస్.నెం. 238/ఎ, డి. నెం. 4-13 నందు డాక్యుమెంట్ నెం. 1517/1994 ప్రకారం మొత్తం 290.40 చ॥గ॥ విస్తీర్ణంలోని నాలుగు అంతస్తుల ఆర్‌సిసి ఫ్రేమ్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం. తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ. ఎన్ కిరణ్ కుమార్.

ఆస్తి నెం.2: హైదరాబాద్, ఖైరతాబాద్, మున్సిపల్ నెంలు. 6-3-639, 640 & 642 ఆర్.ఎస్.నెం. 238/ఎ, ఆఫీస్ నెం. 404 & 405, ఎమ్.సి.హెచ్. నెం.6-3-639, 640 & 642/404 & 405, మొత్తం 400 అనుపాత అవిభాజ్యపు 160.00 చ॥గ॥ (85.80 చ॥గ॥ + 74.20 చ॥గ॥) లేదా133.76 చ॥మీ॥ వాటాతో గోల్డెన్ ఈడిఫైస్ బిల్డింగ్‌లో (1903 చ॥అ॥ + 2200 చ॥అ॥) (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) మరియు కారు పార్కింగ్ నెంలు. 2, 3, 23 & 24 మరియు 4103 చ॥అ॥ విస్తీర్ణంతో 4వ అంతస్తు. డాక్యుమెంట్ నెం. 3104/2006. హద్దులు డీడ్ ప్రకారం. తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు: M/s. వాసవి పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మరియు ఎమ్‌డి శ్రీ ఎన్. రామయ్య.

ఆస్తి నెం.3: కొండపల్లి-521228, ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ ఏరియా, ప్లాట్ నెం. 21(ఎ), ఎస్ నెం. 44, డాక్యుమెంట్ నెం. 3208/2004 ప్రకారం 8132.8 చ॥గ॥ లేదా 6800 చ॥మీ॥లో ఖాళీ స్థలం మరియు అందులోని నిర్మించిన వర్క్‌షాపు కొరకు ఎసి షీట్ రూఫ్ షెడ్, ఆఫీసు కొరకు ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్, ఫాబ్రికేషన్ వగైరా కొరకు ఆర్‌సిసి ప్లాట్ మొదలుగునవి అన్ని సౌకర్యాలతో సహా యావత్తు, హద్దులు డీడ్ ప్రకారం. తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు: M/s. వాసవి పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మరియు ఎమ్‌డి శ్రీ ఎన్. రామయ్య.

తేది: 29.03.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కలెక్టరువారి కార్యాలయం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం.VII

(2013సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయ్యపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్-1 ననుసరించి)

ఆర్.సి. బి1/532/2024 తేది. 01.04.2025

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూల్ ధాఖాలా భూములను విస్తీర్ణము ఎ.0.10 సెంట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, వవ్వేరు గ్రామం నందు Widening and Strengthening of Road from Buchireddypalem to Dagadarthi under R&B ఏర్పాటు కొరకు భూమిని కావలయునని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలో 15వ విభాగంను అనుసరించి సంభంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరముల విచారణ జరిపిన పిమ్మట శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు సంతృప్తి చెంది ఈ దిగువ షేడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింద రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు 2013 సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూమి ఎ.0.10సెంట్లు ప్రజాప్రయోజనములకై అనగా "Widening and Strengthening of Road" from Buchireddypalem to Dagadarthi under AP Roads and Bridges Reconstruction project ఏర్పాటు కొరకు భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

ప్రాజెక్టు పేరు:- "Widening and Strengthening of Road" from Buchireddypalem to Dagadarthi.

జిల్లా: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం: బుచ్చిరెడ్డిపాలెం గ్రామము: వవ్వేరు

| క్రమ సం. | సర్వే నెం. సబ్ డివిజన్ నెం. | పూర్తి విస్తీర్ణం | సేకరించిన విస్తీరం ఎకరాలు | భూమి కరం | సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారు చిరునామా (పట్టాదారు/ అనుభవదారు) | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు, కట్టడములు మరియు ఇతరముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 443-1 | 3.55 | 0.03 | పట్టా-మాగాణి | శ్రీ దొడ్ల శరత్ కుమార్ రెడ్డి తండ్రి పాండు రంగారెడ్డి | 445 | 443-2 | 444 | 445 | బీడు |
| 2 | 446-1 | 0.75 | 0.005 | పట్టా-మెట్ట | శ్రీ అమ్మడినేని రవి కుమార్ తండ్రి రాఘవ రావు | 447 | 446-2 | 445 | 445 | బీడు |
| 3 | 447-1 | 0.72 | 0.005 | పట్టా-మెట్ట | శ్రీ చెన్నారెడ్డి సుబ్బరామి రెడ్డి తండ్రి వెంకు రెడ్డి | 445 | 447/5 | 446 | 445 | బీడు |
| 4 | 542-1బి2 | 2.13 | 0.005 | పట్టా-మాగాణి | శ్రీ మేనకూరు సీతారామి రెడ్డి తండ్రి వీరరాఘవ రెడ్డి | 542-2 | 537 | 542-1బి1 | 542-1బి1 | బీడు |
| 5 | 538-ఎ2 | 0.24 | 0.005 | పట్టా-మాగాణి | శ్రీ మేనకూరు సీతారామి రెడ్డి తండ్రి వీరరాఘవ రెడ్డి | 805-2 | 537 | 537 | 538-ఎ1 | బీడు |
| 6 | 1220-2ఎ | 2.83 | 0.025 | పట్టా-మెట్ట | శ్రీ గునపాటి ప్రసన్న భర్త విజయ కుమార్ | 1226 | 1220-2బి | 1219 | 913 | 3-(తాటి చెట్లు) |
| 7 | | | 0.025 | పట్టా-మెట్ట | శ్రీ కోటా దీప్తి తండ్రి వేంకటేశ్వర రెడ్డి | | | | | |
| | మొత్తం | | 0.10 | | | | | | | |

ఈ భూమి ప్లాను శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు వారి కార్యాలయంలో ఉంచుటమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఎ సమయంలోనైనా తనఖీ చేసుకోనవచ్చును.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గానీ లేదా ఒక ప్రత్యేక భాగములో గానీ ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వట గానీ తొలగించుటగాని చేయవలెను.

సం/- శ్రీ ఓ.ఆనంద్, I.A.S., కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

వార్త

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.

-నెపోలియన్

# ఎండ ప్రచండం

దేశంలో ఎక్కడ చూసినా సాధారణ స్థాయి కన్నా అధికంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదై ఎండలు ప్రచండరూపం దాలుస్తున్నాయి. ఏప్రిల్ నెల మొదలు జూన్ నెలాఖరు వరకూ దాదాపు మూడు నెలలపాటు ఎండ వేడిమి ఎక్కువ ఉండే అవకాశం ఉంటుందని వాతావరణశాఖ ముందే హెచ్చరించింది. ఏప్రిల్ నుంచి ఉత్తర, ఈశాన్య భారతదేశంలోనే కాకసెంట్రల్ ఇండియా వాయవ్య భారతదేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని కేంద్ర వాతా వరణశాఖ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర హెచ్చరిస్తున్నారు. సాధారణంగా భారతదేశంలో వేసవి సీజన్‌లో నాలుగు నుంచి ఏడువరకు హీట్‌వేవ్ డేస్ నమోదవడం సామాన్యం. వాయవ్య ప్రాంతంలోనూ హీట్ వేవ్ అధిక స్థాయిలో ఉండబోతోంది. ప్రధానంగా తెలుగురాష్ట్రాల్లో ఎండల పరిస్థితి గతంలో ఎన్నడూ లేనట్టుగా తయారైంది. తేమ శాతంలో మార్పులు కారణంగా జనం కొలిమిలో ఉన్నట్లుగా ఉంటుంది. రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తెలంగాణలలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇలాంటి వాతావరణ పరిస్థితులు కారణంగా విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉంది. గత యేడాది మే 30వ తేదీన దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు కేంద్ర విద్యుత్‌శాఖ నమోదు వివరాలు చూస్తే తెలుస్తుంది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాది ఇంత వరకు 10 గిగావాట్ విద్యుత్ వినియోగం సూచిస్తోంది. ఇప్పటికే గత రెండునెలల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండలు వడగాల్పులకు దేశంలో అనేక ప్రాంతాలు అట్టుడికిపోతున్నాయి. రానున్న మూడునెలల్లో ఎండ తీవ్రత గతాన్నిమించి ఉంటాయని భారత వాతావరణశాఖ హెచ్చరిస్తోందంటేనే జనంలో గుబులు బయలుదేరింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి నమోదుకానున్నాయి. ఈ మూడు నెలల వేసవి సీజన్ బులెటిన్‌ను సోమవారం నాడు వాతావరణశాఖ విడుదల చేసింది. దక్షిణాది రాష్ట్రాలలో వడగాల్పులు ప్రభావంఎక్కువగా ఉంటుంది. ఉత్తరాదికన్నా దక్షిణాదిలో సగటు కంటే ఎక్కువ వడగాల్పులు వీచే అవకాశ ముంటుంది. ఈ యేడాది మూడు నెలల సీజన్‌లో ఐదు నుంచి ఎనిమిది రోజులు గాడ్పులు వీస్తాయని వాతా వరణశాఖ హెచ్చరిక. ఏప్రిల్ నెలలో దేశంలో 39.2మి.మీ వర్షపాతం నమోదు కావాలి. కానీ గడచిన రెండునెలల కాలంలో దేశంలోని అనేక ప్రాం తాలలో వర్షపు చినుకుపడలేదు. దాంతో నేల పొడిగా మారింది. ఆ కారణం చేతనే ఎండలు, వడగాల్పులు పెరిగాయని వాతావరణ నిపుణులు అంచనా లిస్తున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి హీట్ వేవ్ కోర్ జూన్‌లో 10, అంతకంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉంది. మార్చిలోనే చాలా చోట్ల40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు నెలల కాలంలో 45డిగ్రీల దాకా, అక్కడక్కడ మరింత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఆ రోజుల్లో ఎండలు వడగాల్పుల ప్రభావం నుంచి తట్టుకునేలా కేంద్ర, రాష్ట్రవిప త్తుల నిర్వహణ సంస్థలు వేసవి ఉపశ మన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని తాజా బులెటిన్‌లో కోరింది. వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో బాలింతలు, ఆరోగ్యపర సమస్యలను ఎదుర్కొనే వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు వడగాల్పుల సమాచారాన్ని అందించడం, నగర ప్రాంతాల్లో అర్బన్ హీట్ ఐలండ్స్‌ను గుర్తించి చలవ కేంద్రాలను ఏర్పాటు చేయమని వాతావరణశాఖ ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ విస్తృతస్థాయిలో ప్రచారానికిదింపుతోంది. గత వారం, పది రోజులుగా తెలుగు రాష్ట్రాలలో గాలిలో తేమ శాతంపడిపోయి, తీవ్రవేడిమితో జనం ఆపసోపాలు పడుతున్నారు. తేమశాతం పెరగడానికి కారణం భూతాపమేనని, చెట్ల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం బాగా పెరిగిపో వడం నీటివనరులు ఎండిపోవడమే దీనికంతకూ ప్రధాన కారణంగా శాస్త్రజ్ఞుల విశ్లేషణ. మొన్నోరోజున ఆదిలాబాద్ పగటిపూట ఉష్ణోగ్రత 41.8 డిగ్రీలుగా నమోదయింది. సాధారణం కన్నా 2.9డిగ్రీల సెల్సియస్ పెరిగింది. మరి కొంతమేరకు ఎండలు, వడగాల్పుల సమయంలో బయట ప్రాంతాల్లో ప్రత్యేక పనులున్నా వాటిని వాయిదా వేసు కుని వీలైనంతవరకు ఇంట్లోనే కాలక్షేపం చేయాలని వారి ప్రధాన సూచనగా ఉంది. వేడి నుంచి ఉపశమనం కలిగించే ఫ్యాన్లు, కూలర్లు, ఎసిలు వాడుకోవడం అవసరం ఉంది. దాహం ఉన్నా లేకున్నా మంచినీరు బాగా తాగాలని, రాత్రివేళ చన్నీటితోనే స్నానం చేయాలి. ఉప్పు కలి పిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ద్రావణాలను తరుచు సేవించాలి. కళ్లద్దాలు పెట్టుకోవడం శ్రేష్ఠం. ఎండలో ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇలాంటి సూచనలతో కూడిన కరపత్రా లను పబ్లిక్ కేంద్రాలలో ఉంచడమే కాకుండా వైద్యసేవల్ని అందుబాటులో ఉంచాలి. ఇలాంటి సూచనల తోపాటు వైద్యసేవా కేంద్రాలను సిద్ధం చేయాల్సి ఉంది. రాష్ట్రాల వారీ వర్షపాతం గతంలోని సాధారణం కన్నా తక్కువఉంటుంది. కనుక నీటిఎద్దడి ఏర్పడే అవకాశాలు కూడాఉన్నాయి. నీటి వనరుల నిర్వహణలో ఏమాత్రం లోపంఉన్నా వేసవివ్యాధుల తీవ్రత ఉంటుంది. వీటన్నిటి నుంచి ప్రజల్ని కాపాడేందుకు యుద్ధప్రాతిపదిక మీదచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు చేపట్టాలి.

మన వైఖరి సవరించుకోవడం ద్వారా జీవితాన్ని మెరుగుపర్చుకోవచ్చు.



స్వామి వివేకానంద

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

# ప్రజావాక్కు



### పాలకులు వాస్తవాన్ని గుర్తిస్తారా?

అన్ని ఫ్రీఫ్రీ అంటూ ఓట్లకోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులుఅనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీఅప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారు. ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని చూసి అప్పులు చేసే విధానం రావాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టిపెట్టాలి. భావితరాలగురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని ఈ మధ్యనే విజయవాడలో నిర్వహించిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడుగారు అన్న ఈ మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చి ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులుఈవాస్తవాన్ని గుర్తించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### పాఠ్యాంశాల బోధనలో వ్యత్యాసం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య 49శాతం ఉండగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో చేరుతున్న విద్యార్థులసంఖ్య 51శాతం ఉండడం ప్రమాదసూచిక. విద్య, వైద్యం, విద్యుత్తురోడ్లు, రవాణా, త్రాగునీరు నిర్వహించడం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల బాధ్యత. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నివసించడానికి ఇష్టపడకపోవడం. రెండవ కారణం ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో పాఠ్యాంశాలకు ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలోపాఠ్యాంశాలకు చాలా బేధం ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### వ్యాయామంతో ఆరోగ్యం

**ఆహారమే** నిజమైన ఔషధం అని వైద్య శాస్త్ర పితామహుడు హిపోక్రేట్స్ చెప్పారు. వైద్యులు ఈ విషయాన్ని చెప్పకుండా రోగాలకు మందులురాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రజలు గుర్తించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాలి

**కార్పొరేట్** హాస్పిటల్స్‌లో అత్యవసర వైద్యం కోసం చేరిన రోగులకు ఆపరేషన్ పడినప్పుడు ఫలానా గ్రూప్‌కు సంబంధించిన బ్లడ్ తీసుకురమ్మని రోగులవెంట వచ్చినవారిని తొందరచేస్తారు. ఏదో ప్రాంతం నుంచి హైదరాబాద్ వచ్చిన వారు లేదా ఇక్కడే నివసిస్తున్న వారు అర్జెంటుగా ఎక్కడికి వెళ్ళి తేవాలి. లేదా అదే బ్లడ్ గ్రూప్ ఉన్న మనుషులను సిద్ధం చేసిపెట్టుకోవాలి. అడిగినంత డబ్బు కట్టినప్పుడు అన్నీ అక్కడే సమకూర్చాలి. అంతేకాని రోగుల బంధువులో, మిత్రులో, లేదా తెలిసిన వారో ఎక్కడికో ఉరుకుల పరుగుల మీద వెళ్లి తీసుకురావడం మిక్కిలి శ్రమతో కూడిన పని. అందుచేత ప్రతీ కార్పొరేట్ హాస్పిటల్ లోనూ బ్లడ్‌బ్యాంకులను ఏర్పాటు చేయాలి. రోగులను ఇబ్బంది పాలు చేయడం సమ్మతం కాదు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఏర్పాటుకుహాస్పిటల్స్ మేనేజ్‌మెంటువారికి ఆదేశపూర్వక సలహా ఇవ్వాలి. కేంద్రప్రభుత్వం కూడా ఈవిషయంలోశ్రద్ధ వహించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### బంగ్లా, భారత్ మధ్య సయోధ్య

**బంగ్లా** మధ్యంతర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ యూనిస్ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక అయినవాడు కాదు అని గుర్తుంచుకోవాలి. ఆయన భారత్ నన్ను పట్టించుకోవడం లేదు అని చైనా పర్యటనలో వాపోవడం విడ్డురం. పైగా చైనా కి వెళ్లి భారత ఈశాన్య ప్రాంతానికి సముద్ర తీరం లేదని కావున చైనా ఈ అవకాశాన్ని వినియోగించుకొని ముందుకు వెళ్లాలి. ఇలాంటి వంకర మాటలు మాట్లాడి తనపాడుబుద్ధిని బయట పెట్టుకున్నాడు. కాని భారత్‌తో ఉన్న జల సంబంధాన్ని, సాంస్కృతిక సంబంధాన్ని యూనిస్ మరిచిపోతున్నాడు. ఒకవేళ గంగా నది జలాలు ఆపేసిన లేదా కుషియారా నది జలలపైన భారత్ ఆపితే ఆ దేశానికి గుండెకాయ వంటి రహీంపూర్ కాలువ ఎండిపోతుందని, వ్యవసాయరంగం కుదేలు అవుతుందని యూనిస్ మరిచిపోతున్నాడు.

-భారత అవినాష్, జనగామ

### కల్తీని అరికట్టాలి

**ఆహారభద్రతా** నిబంధనలను పాటించని కల్తీరాయుళ్లను చైనా, బంగ్లాదేశ్‌లు మరణశిక్ష విధిస్తున్నాయి. స్పెయిన్, ఫ్రాన్స్, బ్రెజిల్, అమెరికా వంటివి నిరంతర తనిఖీలతో జనారోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. వారి స్ఫూర్తితో దేశీయంగాను కల్తీరాయుళ్లపై ఉక్కుపాదం మోపి కల్తీని అరికట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నైపుణ్య విద్యకు ప్రాధాన్యత పెరగాలి

భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారినివయసు, తరగతి వారీ విద్యాసామర్థ్యాలు గడించేలా పాఠశాల యాజమాన్యాలు వ్యూహరచన చేసుకోవడం, ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో సమకూర్చుకోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు వేయకుండా సిలబస్ ఆధారిత బోధనవైపే దృష్టిపెట్టడం, సాంప్రదాయ బోధనా విధానాలకు స్వస్తిపలికి అనుభవాత్మక స్టెమ్ ఆధారిత విద్యద్వారా టీచింగ్ లెర్నింగ్ ప్రక్రియ లో పిల్లల భాగస్వామ్యాన్ని బలపరచడం ప్రధానాంశాలుగా గుర్తించినప్పుడే నూతన విద్యావిధాన స్ఫూర్తిని కాపాడగలం. నాణ్యమైన విద్యకు నగిషీ పెట్టగలం. తద్వారా ఉన్నత విద్యాస్థాయిలో అనగా 9,10 తరగతుల్లో ఎదురవుతున్న 12.6 శాతం డ్రాప్ అవుట్‌ని తగ్గించగలం.



మల్లాడి శ్రీనగేష్

నూతన విద్యా విధానం 2020 దేశ విద్యావ్యవస్థలో ఓ విప్లవాత్మక మార్పును తీసుకురావాలని తద్వారా విద్యార్థుల పూర్తిస్థాయి ప్రతిభా పాటవాలను వెలికి తీసి సంపూర్ణమూర్తిమత్వంతో వికసించేలా తీర్చిదిద్దాలని, బహుళరంగ, పరిశోధనాత్మక విద్యా ప్రాధ్యానతను పెంపొందించాలనేది నూతన విద్యావిధాన ప్రధాన భూమికగా చెప్పవచ్చు. 34 సంవత్సరాల తర్వాత అనగా 1986 విద్యావిధాన రూపకల్పనను స్ఫూర్తిగా పరిగణించి 21వశతాబ్దపు నైపుణ్యాల పరిగణలోనికి తీసుకొని ఓ విప్లవాత్మక విద్యావిధానాన్ని రూపొందించి భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఆర్థిక, సామజిక, వర్గ, మత, కుల లింగ లేదా దైవాంగులనే వివక్ష లేకుండా అందరికీ పరిపూర్ణమైన సమగ్రాభివృద్ధి దిశగా అనుభవాత్మక వృత్తిపరమైన విద్యాలక్ష్యాలను కూడా అనుసంధానం చేయడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ దిశగా దేశ యువతను సత్ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి తద్వారా దేశప్రగతిని ఇనుమడింప చేయడానికి నూతన విద్యావిధానం 2020 రూపొందిందని నిపుణులు వక్కాణిస్తూనే వున్నారు. సాంకేతిక పోటీ ప్రపంచంలో యువత చేపట్టాల్సిన ఉద్యోగ వ్యాపారరంగాల నిడివిని అధ్యయనం చేసి తదనుగుణమైన విద్య వృత్తిపరమైన నైపుణ్యాల కల్పనలను పరిగణనలోనికి తీసుకొని విద్యార్థి దశ నుండి ఆయా కీలకాంశాలను కరికులంతో అనుసంధానం చేసి పాఠశాల ఉన్నత విద్యాస్థాయి ప్రమాణాలను మెరుగుపరచడం తద్వారా చదువును మరింత నిర్మాణాత్మకమైన దిశలో కొనసాగించడానికి నూతన విద్యావిధానం ఓ సమగ్ర రీతిన విద్యాప్రణాళికలు రచించేలా పూర్తివెసులు బాటు కల్పించింది. ఈ దిశగా విద్యార్థులను ప్రాథమిక ఉన్నత విద్యలో తీర్చిదిద్దినట్లయితే భవిష్యత్తరాల్లో కొత్త తరాల ఉద్యోగరంగాల్లో ప్రతివిద్యార్థి రాణించడానికి వెసులు బాటు కల్పించడం ఈవిద్యా విధాన ప్రధాన భూమికగా అవగతమోతోంది. అనగా 1964లో కొఠారి కమిషన్, 1952 సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ , 1986, 2019 విద్యావిధాన ప్రతిపాదనలు నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ సర్విస్ సిఫార్సులు కూడా ఈ నూతన విద్యావిధాన రూపకల్పనలో పరిగణనలోనికి తీసుకున్నట్టు అవగతమోతోంది. దీనికితోడు నైపుణ్యాధారిత విద్యను ప్రోత్సహించడం తద్వారా విద్యాహక్కు చట్టం 2009లో పొందుపరచిన బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోనికి తీసుకురావడానికి మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల వృత్తినైపుణ్యాల పెంపు కులవర్గ భాష, ప్రాంత, లింగ వివక్షలేని సమ్మిళిత అందరికీ సమాన విద్యను అందించడం అనే ప్రాథమిక సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని చదువుకే తొలితరమైన కుటుంబ విద్యార్థులకు పటిష్టమైన పునాది ఏర్పరచడానికి పూర్వప్రాథమిక విద్యను అందించడం, కరికులంలో స్థానికతను జోడించడం వంటి మూలసూత్రాలునూ తన విద్యావిధానానికి వెన్నెముకలుగా చెప్పవచ్చు. ఈ విద్యావిధానం విద్యార్థులను సాధికారత దిశగా ప్రోత్సహించడమేకాక విద్యాహక్కు చట్టాన్ని పూర్వ పాథమిక విద్యాస్థాయి వయసును కూడా జోడించి 318 వయసువరకు ప్రతిపాదించి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4ప్రకారం 2030 సంవత్సరాంతానికి నిర్దేశించబడిన నాణ్యమైన విద్యాలక్ష్యాల సాధనలో మనదేశం పాత్రను కూడా ఒక ప్రధాన అజెండాగా రూపొందించిందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకనగా ప్రతివిద్యార్థి ఈవిద్యావిధాన అమలుతో ఆధునిక ప్రపంచంలో ప్రామాణికాలుగా పరిగణించబడ్డ 21వశతాబ్దపు నైపుణ్యాలను పుణికి పుచ్చుకొనేలా విద్యావ్యవస్థను బలపరచాలనేదే మూలసూత్రంగా, ఉపాధ్యాయులను ప్రాతిపదికన నిరంతర శిక్షణా కార్యక్రమాల ద్వారా వారి వృత్తి



నైపుణ్యాలను పెంపొందించడం, కరికులంలో స్థానికతను జోడించడం, పుస్తకాంశాలే కాకుండా జీవననైపుణ్యాల ఒరవడిని కూడా పాఠశాల విద్య నుండి అభ్యసనా ప్రక్రియలో జోడించడం వంటి కీలకాంశాలు విద్యార్థుల్లో కిశోర దశకు చేరుకున్న యువతీయువకులకు వారిభవిష్యత్తు నిర్మాణంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను కూడాజోడించడం ఒక ప్రధాన భూమికయని చెప్పవచ్చు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్లఏర్పాటు ద్వారా పాఠశాల విద్యలో అడుగిడిన మొదటి జనరేషన్ కుటుంబాలకు పూర్వ ప్రాథమిక విద్యతోబాటు ఉన్నతవిద్యను ప్రోత్సహించడానికి కూడాప్రాధాన్యతను అందించింది. ఈలక్ష్యాల దిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, ఈ విధాన అమలుకు చేపట్టిన కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం, పూర్తి నిబద్ధతతో పాఠశాల విద్యకు క్రొత్తరూపును తీసుకురావడం అనేది మనందరికి ముందున్న సవాలు. ఈవిధానం విద్యార్థిజ్ఞానాన్ని పెంచడానికే కాకుండా సంపూర్ణమూర్తిమత్వాన్ని సాధించడానికి ఉపకరించే 21వశతాబ్దపు నైపుణ్యాలను అనగా క్లిష్టమైన ఆలోచన, విశ్లేషణ , అనుభవాత్మక విద్య, సృజనాత్మకత, కమ్యూనికేషన్ వంటి విషయాలను ప్రత్యేకంగా యోచించి విద్యావిధాన రూపకల్పన దాని స్వరూప స్వభావాన్ని ఆమోదించడం జరిగింది. అంతేకాక విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్గించడం అంటే విద్యార్థి ప్రాథమిక ఉన్నత విద్య వరకు తాను మాతృభాషలో చదుకొనే అవకాశం ఏర్పరచింది. తద్వారా మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్పించడంవలన చదువుతో బాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కల్గిస్తుంది. త్రిభాషా సూత్రం కొన్ని రాష్ట్రాల్లో వ్యతిరేకత కనబరచినా విద్యార్థులు మాతృభాషలో చదువుకున్నా స్థానికేతర భాషల్లో కూడాప్రావీణ్యం, ప్రవేశం సాధిస్తే మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవడంలో అదనపు అర్హతగా కూడా భావించవచ్చుయనేది కూడా ఓప్రత్యేక అంశంగా చూడవచ్చు. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నత విద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచక్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చేవిద్యార్థులకు అందరికీ నాణ్యమైన సమాన విద్యా సామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. దీనికితోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమికస్థాయిలో ఫౌండేషనల్లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడంద్వారా ప్రాథమిక పాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికీ అవగాహనతో చదవడం, రాయడం గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీస్థాయికి విద్యార్థి చేరే నాటికి ప్రతివిద్యార్థీ తమ తరగతిస్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్నిస్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం వంటి కీలకాంశాలు సమ్మిళిత విద్యా లక్ష్యసాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈప్రక్రియలో పాఠశాలలు తమపాఠశాలకు వచ్చే ప్రతివిద్యార్థి నేపథ్యాన్ని, పరిగణలోకితీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని చైల్డ్‌ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యాచట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడం కూడా నూతన విద్యావిధాన ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. మరోకవైపు, భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్క రించి వారినివయసు, తరగతి వారీ విద్యా సామర్థ్యాలు గడించేలా పాఠశాల యాజమాన్యాలు వ్యూహరచన చేసుకోవడం, ప్రాథమికపాఠశాలల్లో బహు ళతరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో సమకూర్చుకోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు వేయకుండా సిలబస్ ఆధారిత బోధనవైపే దృష్టిపెట్టడం, సాంప్రదాయ బోధనా విధానాలకు స్వస్తిపలికి అనుభవాత్మక స్టెమ్ ఆధారిత విద్యద్వారా టీచింగ్ లెర్నింగ్ ప్రక్రియలో పిల్లల భాగస్వామ్యాన్ని బలపరచడం ప్రధానాంశాలుగా గుర్తించినప్పుడే నూతన విద్యా విధాన స్ఫూర్తిని కాపాడగలం. నాణ్యమైన విద్యకు నగిషీ పెట్టగలం. తద్వారా ఉన్నత విద్యాస్థాయిలో అనగా 9,10 తరగతుల్లో ఎదురవుతున్న 12.6 శాతం డ్రాప్‌అవుట్‌ని తగ్గించగలం.

# అంధత్వ నివారణకు చర్యలు చేపట్టాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్, నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్, వంటి అంతర్జాతీయ జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయ పరుస్తూ, అంధత్వరహిత సమాజంకోసం కృషి చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒకరూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికిసరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ, సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈసమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టిలోపంతో బాధపడుతుండగా, వీరిలో 90శాతం మందికి నివారించదగిన సమస్యలే ఉండటం విచారకరం. అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈవారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు




చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ చికిత్సా పద్ధతులను, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతోపాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి. భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం ప్రాబల్యాన్ని 0.3శాతానికి తగ్గించడం. దీనికోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకంకింద కొనసాగుతున్నాయి. అంధత్వనివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్నసమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలాఅవసరం. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈవారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతిఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషిచేద్దాం. కంటిసమస్యలను ముందుగానే గుర్తించి, సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మనజీవితాల్లో వెలుగు నింపుకుందాం.

# సామాన్యుల చెంతకు సంతోషం చేరేదెన్నడు!

ఐ.ప్రసాదరావు

ఈ సంవత్సరం వివిధ దేశాలకు ప్రపంచ సంతోష ర్యాంకులు ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్ బీయింగ్ రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో భారత దేశం 118వ స్థానంలో ఉండుట పట్ల మన స్థాయి ప్రపంచానికి తెలియవచ్చింది. మనం ఎంతో అభివృద్ధి సాధించేసేము అని, త్వరలో 500 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అని తెలుపుతున్న నేటి పాలకుల మాటలకు అర్థాలే వేరులే అన్నట్లు ఈ సంతోషసూచిక ఒక మేలు కొలుపుగా మేల్కొల్పింది. మనదేశానికి స్వాతంత్రం వచ్చి, సుమారు 78 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ అందరికీ విద్య, నాణ్యమైన విద్య ఆమడదూరంలో ఉంది. కుల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఆర్థిక అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతూనే ఉంది. అందుచేతనే మనం గతం కంటే కొన్ని విషయాల్లో మెరుగ్గా ఉన్నా, చాలా విషయాల్లో వెనుకబడి ఉండుటచే సంతోష సూచికలో చాలా వెనుకబడి ఉన్నామని తేటతెల్లం చేస్తోంది. ఆదాయ వ్యయాలు, వృద్ధి, వ్యక్తుల మధ్య సంబంధబాంధవ్యాలు, పరస్పర నమ్మకం, ఆత్మ సంతృప్తి, ఆయురారోగ్యాలు, సామాజిక మద్దతు, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, దానగుణం, అవినీతి స్థాయి వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని సంతోష సూచికలు కేటాయిస్తారు. ఈ క్రమంలో మనం 118వ స్థానంలో నిలిచింది. మనకంటే పెద్ద దేశం అయిన చైనా 68వ స్థానంలో నిలిచింది. గొప్పగా చెప్పుకునే అమెరికా 24వ స్థానంలో ఉండుట గమనించదగిన విషయం. ఇక ప్రపంచంలోనే సంతోష సూచికలో మొదటి స్థానంలో 'ఫిన్లాండ్' నిలువగా, తరువాత స్థానాల్లో డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్ నార్వే వంటి దేశాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాల్లో విద్యా వైద్యానికి, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ప్రభుత్వాలు నిధులు, శ్రద్ధ వహిస్తారు. దురదృష్టవశాత్తూ మనదేశంలో ఈ విద్యా వైద్యరంగాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం, అరకొర నిధులు మంజూరు చేయడం, లాభసాటి వ్యాపారంగా మార్చివేసి ప్రైవేటీకరణ ప్రోత్సహించడం వలనే మనం ఆర్థిక సామాజిక రాజకీయరంగాల్లో వెనుకబడి ఉంటున్నాం. అంకెలు, సంఖ్యలు, ర్యాంకులు చూసి మురిసిపోవడం తప్పా, వాస్తవికదృష్టితో చూడటం లేదు. ఇక మన ప్రభు



త్వాల ప్రాధాన్యత మారాలి. ఎన్నాళ్లు ఈ ఉచిత పథకాలు పెంచుకుంటూపోతారు.? అధికార కైవసం కోసమే నేటి పాలకులు పనిచేస్తున్నారు తప్ప, ప్రజలను స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేయడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాల అయినా, రోజు రోజుకు పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంది. దిగుమతులు పెరగడం సర్వసాధారణం అయిపోయింది. కేవలం దేశంలో ఉన్న కార్పోరేట్ వ్యక్తులు, సంస్థలను పెంచి పోషించేందుకు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరుగుతుంది. ప్రజల సంపద దోచిపెడుతున్న పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మన సంతోష సూచికలో మొదటి వరుసలో ఎలా చేరుకుంటాం అనే ప్రశ్నకు ఇకనైన సమాధానం వెతకాలి. ముఖ్యంగా మన దేశంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాజ్యాంగ ఆశయాలు లక్ష్యాలు చేరుకునేందుకు ప్రయత్నాలుచేయాలి. అవినీతిపై ఉక్కుపాదంమోపాలి. పర్యావరణాన్ని రక్షించాలి. ప్రకృతి వనరుల దోపిడికి అడ్డుకట్ట వేయాలి. సెక్యులర్ భావనతో పాలనచేయాలి. సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుచేయడానికి సన్నాహాలు చేయాలి. మతోన్మాద శక్తులను నియంత్రించాలి. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషిచేయాలి. ప్రజల్లో సమభావం కల్పించాలి. ప్రభుత్వ రంగసంస్థలను కాపాడుకోవడం కోసం పరితపించాలి. పాఠ్యాంశాల్లో నైతిక, మానవ విలువలు జోడించాలి. అక్రమాలను అరికట్టాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఓటుబ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలకాలి. కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలి. నేటికీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యావైద్య సౌకర్యాలులేవు. త్రాగునీరు లేదు. రహదారులు లేవు. విద్యుత్, రవాణా సౌకర్యాలు లేవు అంటే అతిశయోక్తికాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'సంతోషం' అందరికీ ఎలా చేరువవుతుంది. దాదాపుయేనభై కోట్ల మందికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయినా పేదరికం వెంటాడుతూనే ఉంది. కనీసం మూడు పూటలా తిండితినే పరిస్థితి నేటి పాలకులు అందించే విధంగా చర్యలు చేపట్టాలి. అంతేగానీ, అధికారం కోసంపాకులాడే పథకాలు అమలుచేస్తూ కాలం గడపరాదు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు'అభివృద్ధి అంటే అద్దాల మేడలు, నాలుగు రహదారులు, ఆరుభవనాలు కాదు' అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. ప్రజలు అందరికీవిద్య వైద్యం, కనీస అవసరాలు లభించేలా చేయడం ద్వారానే సంతోషం మన సొంతం అవుతుంది అని గ్రహించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రజలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. వివక్షతలు, అసమానతలు లేని సమాజ స్థాపనకు నేటి పాలకులు శ్రీకారంచుట్టాలి. అప్పుడే 'సర్వేజనా సుఖినో భవంతు' అనే నానుడి నిజం అవుతుంది.

అమరావతి వార్త

## సత్తెనపల్లి కోర్టుకు హాజరైన మాజీ మేయర్ కావటి మనోహర్‌నాయుడు



**సత్తెనపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు గుంటూరు కార్పొరేషన్ మాజీ మేయర్ కావటి మనోహర్‌నాయుడు బుధవారం హాజరయ్యారు. వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పై విశాఖలో ఎయిర్ పోర్టులో జరిగిన దాడికి నిరసనగా క్రోసూరు లో చేసిన ధర్నాపై అప్పటి టిడిపి ప్రభుత్వం వీరిపై కేసు నమోదు చేసింది. ఆ కేసులో కోర్టుకు ఆయన హాజరు కాగా, విచారణ నిమిత్తం కేసును వాయిదా వేసినట్లు వారి న్యాయవాది మర్రి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

## ఆర్టీఏ కమిటీ సమావేశం

**గుంటూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** నగరంలో ప్రైవేటు సిటి బస్సుల రూట్ల అనుమతులకు బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో జరిగిన ఆర్‌టిఏ సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.జాతీయ రహదారి పై జంక్షన్ నుంచి పెదపలకలూరు వరకు,ఆర్టీసీ బస్టాండ్ నుంచి లాం వరకు,ఆర్టీసీ బస్టాండ్ నుంచి అడవి తక్కెళ్లపాడు వరకు పొతంగూరు మణిహోటల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు,ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు రెడ్డిపాలెం మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌వరకు,గుజ్జనగుండ్ల నుంచి గుండవరం వరకు మొత్తం 6రూట్ల లో సిటి బస్సులు తిప్పుకోవడానికి 54మంది ధరకాస్తులు చేసుకున్నారు.వీటికి సంబంధించి కలెక్టర్ అధికారులు దరఖాస్తుదారులతో సమీక్షించారు.సిటి బస్సుల అనుమతులకు సంబంధించి ఆర్టీఏ అధికారులు ఏప్రిల్ 9వ తేది నాటికి రిమార్కులు అందించాలని,అనంతరం అనుమతుల మంజూరుకు ఆర్‌టిఏ కమిటీ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.సమావేశంలో జిల్లా ఉప రవాణ కమీషనర్ సీతారామిరెడ్డి,ఆర్టీసీ ఆర్‌ఎం కృష్ణకాంత్,ట్రాఫిక్ డిఎస్పీ రమేష్,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు,దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వ్యాధితో చిన్నారి మృతి



**నరసరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని బాలయ్యనగర్‌లో చిన్నారి ఆరాధ్య బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయిందని వార్తలతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే మృతిచెందిన చిన్నారి ఆరాధ్య పెదనాన్న రాము ఆరాధ్యకు ఎటువంటి చికెన్ ఐటమ్ తినిపించలేదన్నారు. జ్వరం రావడం, ఊపిరితిత్తుల్లో ఇబ్బంది కలగడంతో పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించడం జరిగిందన్నారు. అయితే వారి సూచనలతో మెరుగైన వైద్యం కోసం మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్‌కు పాపను తీసుకెళ్ళామన్నారు. అక్కడ చికిత్స పొందుతూ పాప చనిపోయిందని తెలియజేశారు. వైద్యశాఖ అధికారులు తమ ఇంటికి రావడం జరిగిందన్నారు. వైద్య పరీక్షలను నిర్వహించారని, ఏవరికీ పాజిటివ్ రాలేదన్నారు. రెండు నెలలుగా తమ కుటుంబంలో చికెన్ వంటివి తిన్న దాఖలాలు కూడా లేవని తెలియజేశారు. కాగా బర్డ్ ఫ్లూ వార్తలతో పట్టణంలోని చికెన్ షాపుల్లోనూ, చిన్నారి మృతిచెందిన ఇంటి సమీపంలోనూ వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు రక్త నమూనాలను సేకరించారు.

## అనధికారికంగా పార్కింగ్ నిషేధం : కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్2,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని (ట్రావెల్స్) బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల సెంటర్ వరకు ప్రధాన రహదారి వెంబడి అనధికారికంగా పార్కింగ్ నిషేధమని, పార్కింగ్ చేసిన వాహనాలను 24 గంటల్లోగా (గురువారం) స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో వాటిని జెసిబిలతో తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన రహదారులపై వాహనాలు రోజులతరబడి పార్కింగ్ చేసి ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నారన్నారు. తొలి విడతగా టిబి బంగ్లా నుండి నగరంపాలెం, 3 బొమ్మల వరకు ఇరువైపులా అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనాలను గురువారానికి తమ స్వంత స్థలాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. అలా తొలగించని వాహనాలను ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది జెసిబిల ద్వారా తొలగిస్తారని, అందుకు పూర్తి భాధ్యత సంబందిత వాహన యజమానులే వహించాల్సి ఉంటుందని తెలిపారు.

## భద్రత,రక్షణ చర్యలు పకడ్బందీగా అమలుచేయాలి : కలెక్టరు

**గుంటూరు,ఏప్రిల్2,ప్రభాతవార్త :** జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు,వసతి గృహాల్లో 18ఏళ్ళలోపు బాలబాలికలు,మహిళలపై నేరాలు నివారించేందుకు నిర్ధేశించిన ముందస్తు భద్రత,రక్షణ చర్యలు పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ ప్రవేశ మార్గాల వద్ద పర్యవేక్షణ కోసం సిసిటివి



కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.దీంతో రాకపోకలు సాగించే వారి వివరాలు తెలుసుకోవడంతో పాటు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు విచారణకు ఎవిడెన్స్ కు ఉపయోగపడుతుందన్నారు.తల్లిదండ్రులు కాకుండా విద్యార్థుల కోసం వచ్చే ఇతర బంధువుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసుకోవాలన్నారు. వసతి గృహాలు ఉన్న ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటుచేసి బాలల సంరక్షణ చర్యలు పర్యవేక్షించాల న్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ 18ఏళ్ళలోపు బాల బాలికలపై నేరాలు నియంత్రించడానికి ఘటన జరిగిన తర్వాతే చర్యలు తీసుకునే కంటే ముందస్తుగానే కొద్దిపాటి జాగ్రత్త రక్షణ చర్యలతో నేరాలను నివారించవచ్చన్నారు .బాలికలు కనిపించకపోతే వెంటనే సమీప పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వారిపై నేరాలు జరిగే లోపే పోలీసులు విచారణ చేసి కనిపెట్టే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లారెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలి,అడిషనల్ ఎస్పీ జివి రమణమూర్తి, డిఎస్పీ సుబ్బారావు,ఆర్ఐఓ జీకె జుబేర్,డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ,డీఈఓ సీవి రేణుక,ఐసిడిఎస్ పిడి కెవిహెచ్ఎస్ విజయలక్ష్మీ,విభిన్న ప్రతిభావంతులు ఏడి సువార్త,డీవీఈవో జి.పద్మా ,అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి భవాని,సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం కొండారెడ్డి,నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ డి.శ్రీనివాసరావు,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మురళీధర్,ఏపిఆర్ఎస్ ప్రిని ్స పాల్ ఏ.బాలశ్రీ,ఏపిపియుఎస్ఎంఏ నగర అధ్యక్షులు కన్నా





మాస్టారు,. ఏపిపిఎస్ఏ ప్రతినిధి ఎం.రవీంద్రబాబు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల్లో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కమిషనర్

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్2,ప్రభాతవార్త :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు సంతృప్తికర స్తాయిలో పారిశుధ్యం అందేలా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ ఆదేశించారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ కలిసి నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పారిశుధ్యం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మెరుగైన పర్యవేక్షణ కోసం శానిటరీ డివిజన్లను 32కు పెంచటంతో పాటు అవసరమైన పుష్ కాట్స్, ప్లాస్టిక్ బిన్స్, ఆటోలు, ట్రాక్టర్లు, అదనపు కార్మికులను కేటాయించినప్పటికీ, ప్రజలకు సంతృప్తికరంగా పారిశుధ్య పనులు చేపట్టడంలో లోపం జరుగుతుందన్నారు. పారిశుధ్య పనులు క్షేత్ర స్తాయిలో సమర్ధవంతంగా నిర్వహించడంలో సెక్రటరీలు, ఇన్స్పెక్టర్, యస్.యస్ ల పర్యవేక్షణ లోపం ఉందన్నారు. నగరంలో పారిశుధ్య పనుల్లో నిరక్ష్యాన్ని సంహించబోమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి శానిటరీ ఇన్స్పెక్టర్ విధిగా స్టాక్ రిజిస్టర్లను మైంటైన్ చెయ్యాలని, కార్మికుల హాజరు సెక్రటరీలే తీసుకోవాలన్నారు. కమర్షియల్ సంస్థలు తమ వ్యర్ధాలను నిర్దేశిత ఏజెన్సీ వాహనాలకే అందించాలని, రోడ్ల మీద లేదా డ్రైన్లలో చెత్త వేస్తె భారీ అపరాధ రుసుము విధించాలన్నారు. ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఉగాది, రంజాన్ వంటి పెద్ద పండుగల సమయాల్లో కూడా తూర్పు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో శానిటేషన్ సక్రమంగా లేదన్నారు. కార్మికులు, సెక్రటరీలు నిర్దేశిత సమయంలో విధుల్లో ఉండటంలేదని, ప్రతి రోజు ఇంటి నుండి చెత్త సేకరణ చేయడంలేదని ప్రజల నుండి పిర్యాదులు అందుతున్నాయన్నారు. శానిటేషన్ మెరుగుకు కమీషనర్ పూర్తి స్తాయిలో చర్యలు తీస్కుంటున్నప్పటికి క్షేత్ర స్తాయి సిబ్బంది ఆశించిన స్తాయిలో పనిచేయటంలేదన్నారు. ముఖ్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు బాధ్యతగా విధుల్లో ఉంటేనే మెరుగైన పారిశుధ్యం సాధ్యమోతుందన్నారు. ప్రతి డివిజన్లో అందరికి కనిపించేలా శానిటరీ సెక్రటరీ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, యస్.యస్ ల ఫోన్ నెంబర్లను స్థానికులకు తెలిసేలా ప్రకటన డిస్ప్లే చేయాలన్నారు. మెరుగైన పారిశుధ్యానికి



అధికారులవైపు నుండి చేసే కృషికి ప్రజాప్రతినిధుల నుండి కూడా పూర్తి సహకారం అందిస్తామన్నారు.సమావేశంలో సి.యం.హెచ్.ఓ డాక్టర్ అమృతం, యం.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, ఈ.ఈ సుందర రామి రెడ్డి, వెహికల్ షెడ్ డి.ఈ.ఈ, ఎ.ఈ, యస్.యస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## టెండర్లు నిర్వహించి జిఎంసికి ఆదాయం సమకూరేలా చర్యలు : ఇంచార్జి మేయర్ సజీలా

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్2,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్‌లకు టెండర్ నిర్వహించి జిఎంసికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటున్నామని, గత నెల 27న జరిగిన టెండర్ కం బహిరంగ వేలంలో హెచ్చు టెండర్ దాఖలు చేసిన వారి టెండర్లను స్టాండింగ్ కమిటి ఆమోదించిందని నగర ఇంచార్జి మేయర్ షేక్ సజిలా తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఇంచార్జి మేయర్ షేక్ సజిలా నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన 13 ప్రాంతాల్లోని మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్ లు, మార్కెట్ లకు మార్చి 27న సీల్డ్ టెండర్, బహిరంగ వేలం చేపట్టగా టెండర్ దార్లు పాల్గొని టెండర్ దాఖలు చేశారని, టెండర్‌లో పాల్గొని, అధిక బిడ్ దాఖలు చేసిన వాటిని స్టాండింగ్ కమిటి విపులంగా చర్చించి ఆమోదించిందని తెలిపారు. ఆమోదించిన వాటిలో డాక్టర్ కొల్లి శారదా హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లో రుసుం వసూళ్లు చేసిన హక్కు, పివికె నాయుడు మార్కెట్ లోపల కూరగాయలు, వెలుపల ఆకుకూరల వర్తకుల నుండి రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, విజ్ఞాన మందిరం రోడ్డులోని మరుగుదొడ్లు, పింక్ టాయ్ లెట్స్, తహశీల్దార్ ఆఫీస్ వద్ద, నాజ్ సెంటర్ లోని మరుగుదొడ్లను నిర్వహించి రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, వెన్ లాక్ మార్కెట్ సెల్లార్ లో సైకిల్ స్టాండ్ నిర్వహించి రుసుం వసూళ్లు చేసే హక్కు, పాల ఆసుపత్రి వద్ద కూరగాయల మార్కెట్ లో రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, అరండల్ పేట 1వ లైన్లోని పచ్చగడ్డి



మార్కెట్ లో రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, గాంధీ పార్క్ లోని క్యాంటీన్ నిర్వహణ, పివికె నాయుడు మార్కెట్ ఉత్తరం, దక్షిణ ఫెన్సి ంగ్ లో సైకిల్ స్టాండ్ నిర్వహించి రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, గాంధీ పార్క్ లో మెయిన్ గేటుకి కుడివైపు పార్కింగ్ నిర్వహించి రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, సండ్రీస్ మార్కెట్ లో దిగుమతి చేయు పండ్లకు రుసుం వసూళ్లు చేసుకునే హక్కు పొందిన టెండర్ దార్ల టెండర్లను ఆమోదించామని పేర్కొన్నారు.సమావేశంలో స్టాండింగ్ కమిటి సభ్యులు కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మీ ృదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమీషనర్ డి.శ్రీనివాసరావు, కౌన్సిల్ సెక్రెటరి పి.శ్రీనివాస్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చిన్నారిని దత్తత




**బాపట్ల,ఏప్రిల్02,ప్రభాతవార్త:** బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఐదేళ్ల చిన్నారి పట్ల మానవత్వం చాటుకున్నారు. బుధవారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో ఆయన పర్యటించారు.ఎమ్మెల్యే ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు.ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు. ఆ పాపతో మాట్లాడించారు.ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు. ఐదేళ్ల మేఘ శ్రీ తోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసిందనే విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుంది. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపోయిందిని చిన్నారి నాయనమ్మ ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేసేశారు. ఆ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుంటానని వెల్లడించారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయంతో ఆ ప్రాంత ప్రజలు చేతులు జోడించి నరేంద్ర వర్మ ఉదారతపై ప్రశంసల వర్షం కురిపించారు. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది. చిన్నారి మేఘ శ్రీ కి ఇప్పుడు కొండంత అండ లభించింది. జీవితానికి భద్రత లభించింది. కుటుంబానికి భరోసా దక్కింది. ఇవేమీ ఆ చిన్నారికి తెలియదు. ఒక చిన్న హృదయానికి ఒక పెద్ద మనసు ఆదుకుంది. హృదయానికి హత్తుకుంది.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దత్తత పుత్రికగా ఆ చిన్నారి ఇప్పుడు అడుగు ముందుకేసింది.

## ఉపాధి సోపాన పథక అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**తిరువూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** బిసి ఈబిసి కమ్మ కాపు కార్పోరేషన్‌లకు సంబంధించి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు 3న గురువారం ఉదయం 10.30 లకు 10 గ్రామల వారికి, 4న శుక్రవారం ఉదయం 10.30 లకు మండల పరిషత్, కార్యాలయం తిరువూరు నందు బిసి ఈబిసి వైశ్య కమ్మ కాపు కార్పోరేషన్‌లకు సంబంధించిన ధరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతాయని, దరఖాస్తుదారులందరూ అప్లికేషన్‌తో పాటు క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్, పాన్‌కార్డు, వైట్ రేషన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్టు సైజు ఫోటోతో హాజరు కావలసినదిగా తిరువూరు ఎంపిడివో కార్యాలయం నుండి తెలియపరచడమైనది.

## మాజీ సిఎం జగన్మోహనరెడ్డిని కలసిన ఫార్మసీ విద్యార్థిని తల్లిదండ్రులు

**తాడేపల్లి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ని కలసిన రాజమహేంద్రవరంలో ఆత్మహత్యాయత్నం చేసిన ఫార్మసీ విద్యార్థిని నల్లపు నాగ అంజలి తల్లిదండ్రులు.తమ కుమార్తె ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వైఎస్ జగన్‌ను కోరిన అంజలి తల్లిదండ్రులు అనంతలక్ష్మీ,దుర్గారావు.అంజలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పూర్తి అండగా



ఉంటామని వైఎస్ జగన్ హామీ,అవసరమైన పూర్తి న్యాయ సహాయం అందించనున్నట్లు వారికి భరోసా.మాజీ ఎంపి, వైసీపీ అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌ను కలసి తమ కుమార్తె పరిస్థితిని వివరించిన అంజలీ తల్లిదండ్రులు,ఈ సందర ్బంగా వైఎస్ జగన్‌ను కలసిన వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి,అధికార ప్రతినిధి శ్యామల

## భక్తిశ్రద్ధలతో చందనోత్సవం

**పొన్నూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయం శ్రీ మహాకుంభాభిషేక మహోత్సవము అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శ్రీనివాసుల శ్రీనివాస దీక్షిత అయ్యంగార్ యాజీకత్వంలో, అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్స వాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామివారికి విష్వక్సే న పూజ, పుణ్యాహము, ధృవమూర్తికి పంచామృత విశేష స్నపన, మూలమంత్ర హవనము నిర్వహించారు. మూల విరాట్‌లను చందనంతో అలంకరించి చంద నోత్స వం నిర్వహిం చారు. దేవాలయం శాశ్విత ధర్మకర్త ఆకుల వెంకటేశ్వరరావు, ఉభయదా తలుగా పేర్లు నమోదు చేయించుకున్న దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నా రు. దేవాలయం వద్ద భక్తుల కోలాహలంతో పండుగ వాతావరణం వెల్లివిరిసింది.



నాలుగవ తేదీ ఉదయం 7గంటలకు విమాన శిఖర కుంభాభిషేకము, ధేను దర్శనము, పూర్ణాహుతి, మహదాశీర్వచనం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యజ్ఞకుండములలో పేర్లు నమోదు చేయించుకున్న దంపతులు అగ్నిదేవునికి హవిస్సులను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. దేవాలయం అధ్యక్షుడు అల్లం సాంబశివరావు, ఉపాధ్యక్షుడు అప్పికట్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి శింగంశెట్టి శివ శంకర్ నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా రెడ్డి అంకమ్మ తల్లి కొలుపుల మహోత్సవం

### -కార్యక్రమంలోపాల్గొన్న ఇరువురు శాసనసభ్యులు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** 143వ రెడ్డి అంకమ్మతల్లి దేవస్థానం స్థానిక గంజి బజార్‌లో ఉన్న రెడ్డి అంకమ్మతల్లి దేవస్థానంలో ఉగాది పురస్కారాలు,కొలుపుల మహోత్స వం జరిగినవి ముఖ్యఅతిధిగా గుంటూరు-1 ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ పాల్గొని ఆయన మాట్లా డుతూ ఈ ఉగాది సంవత్స రంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాయ న్నారు. మరో ముఖ్యఅతిధి గుంటూరు-2 ఎమ్మెల్యే పిడుగురాళ్ళ మాధవి మాట్లాడుతూ ఈ కొలుపులు ప్రారంభించి 1845 సంవత్స రం నుండి కొలుపులు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతున్నా యన్నారు. కార్యక్రమంలో పిడుగురాళ్ళ సురేష్‌బాబు, భానుప్రసాద్,దావ్వలూరి శ్రీను,మురళీ పుడుగు రాళ్ళ ఐలేశ్వరరావు, మురళీ, దీపు,అవినాష్, వి.విజయ లక్ష్మీ, గుంటూరు గణేష్, స్థానికులు,





తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. అప్సా స్టేట్‌వైస్ ప్రెసిడెంట్ వంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీఈగా వెంకటేశ్వర్లు నియామకం

**గుంటూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి (ఏసిఈ)గా డిప్యూటీ రిజిస్ట్రార్ ఏ.వేంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం ఇన్‌చార్జ్ వైస్ చాన్స లర్ ఆచార్య కె.గంగాధరరావు వెంకటేశ్వర్లుకు నియామక పత్రం అందజేశారు. వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఫైనాన్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా వికాస జాయింట్ సెక్రటరీ నేలపాటి నాగేశ్వరరావు, వై.రాధాకృష్ణలు వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టండి

### -విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** విస్తృతంగా నగరంలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టాలని మున్సి పల్ కమీషనర్ ధ్యానచంద్ర



ఇచ్చిన ఆదేశాల మేరకు బయాలజిస్ట్ సూర్య కుమార్ అజిత్‌సింగ్‌నగర్,శ్రీనగర్ కాలనీ,సత్యన్నా రాయణపురం,విధ్యాధరపురం ప్రాంతాల్లో మలేరియా సిబ్బందితో యాంటీ లార్వా ఆపరేషన్లను నిర్వహించారు. అజిత్‌సింగ్‌నగర్,పి అండ్ టి కాలనీ పరిసర ప్రాంతాల్లో ఆయన మలేరియా సిబ్బందితో సైడ్ డ్రైన్‌లలో నీరు నిల్వ ఉన్న కాల్వల్లో దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నందున, వాటిలో డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేసి,సైడ్ డ్రైన్‌లో నీటి ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా పరిశుభ్రంగా యాంటీ లార్వా ఆపరేషన్‌లో భాగంగా దోమలు ఉత్పత్తి చెందకుండా ఎంఎల్ ఆయిల్‌ను స్ప్రే చేయించారు. కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలను పరిశుభ్రపరచడమే కాకుండా, ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి, కాలవపైన దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకున్నారు. మలేరియా సిబ్బంది బోట్ల సహాయంతో గుర్రపుడెక్కలను తొలగించి కాల్వ ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారున ట్రక్సర్ మిషన్ సహాయంతో త్వరగా గురప్రుడెక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు.

## గంపలగూడెం మండలానికి జలజీవన్ మిషన్ ద్వారా కృష్ణా వాటర్ పైపులైన్లు నిర్మించాలి

**ఎ కొండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలానికి కిడ్నీ ప్రభావిత ప్రాంతాలకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రభుత్వం నిర్మిస్తున్న కృష్ణా వాటర్ పైప్‌లైన్ పనులను తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం మండలానికి విస్తరింప చేయాలని జనసేన పార్టీ తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు బుధ వారం ఎ కొండూరు మండలం చీమలపాడులో మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశ్సారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనవాణిలో గంపలగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చింతలపాటి వెంకట కృష్ణారావు, ఉపాధ్యక్షుడు జరబల రామకృష్ణతో కలిసి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఎ కొండూరు మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుద్ధి చేసిన కృష్ణాజలాల పంపిణీ జలజీవన్ పథకం కింద పనులు శరవేగంగా జరుగుతున్నాయని డిఎంఎఫ్‌టి ద్వారా 2025 జూలై వరకు ఎ కొండూరు మండలం కిడ్నీ



ప్రభావిత ప్రాంతాల్లో అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని గంపలగూడెం కిడ్నీ ప్రభావిత ప్రాంతాలైన నారికంపాడు, నారికంపాడు తండా, వినగడప, వినగడప తండా, కనుమూరు, అను ముల్లంక తదితర గంపలగూడెం మండల పరిసర ప్రాంతాల్లో విస్తరింపచేయాలని కిడ్నీ వ్యాధి బాధిత ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా కృష్ణావాటర్ అందించి ఆదుకోవాలని డిసిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు శ్రీనివాసరావు తెలిపారు. గంపలగూడెం మండల పిహెచ్‌సిలో కిడ్నీ రోగుల కోసం మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వినగడప కట్టలేరుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన నిర్మించాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసి వారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఇరువురు వ్యక్తులు అరెస్టు

**గుంటూరుతూర్పు,ఏప్రిల్2,ప్రభాతవార్త:** ఒంటరిగా వెళ్తున్న మహిళలను సామాన్య వ్యక్తుల ముసుగులో వెంబడించి వారి మెడలో బంగారు చైన్లను బలవంతంగా లాక్కొని చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను (ఆటో డ్రైవర్,టైలర్) నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో "చైన్ స్నాచింగ్" దొంగతనాలలో నిందితుల అరెస్టుకు సంబంధించి వివరాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) కె సుప్రజ పర్యవేక్షణలో సౌత్ డిఎస్పీ భానోదయ ఆధ్వర్యంలో 10 రోజుల్లోనే చైన్ స్నాచింగ్స్ కేసులను ఛేదించిన నల్లపాడు సిఐ వంశీధర్,ఎస్సై జనార్ధన్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో చేంజ్ మ్యాచింగ్ కేసులలో సుమారు 50 లక్షల విలువైన బంగారు చైన్లను గుంటూరు జిల్లా పోలీసులు రికవరీ చేయడం జరిగినదని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత మార్చి నెలలో నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగయ్యపాలెం గ్రామములో, గుంటూరు క్లబ్ దగ్గరలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళల మెడలో నుండి బంగారు చైన్లను స్కూటీపై వచ్చి బలవంతంగా లాక్కొని వెళ్ళినారని నల్లపాడు పోలీస్ వారికి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నల్లపాడు సీఐ వంశీధర్ దర్యాప్తు చేపట్టారని తెలిపారు. బాధితులు తెలిపిన సమాచారం ఆధారంగా లింగాయపాలెం గ్రామము, గుంటూరు క్లబ్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను అణువణువు పరిశీలించి, వీటితో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి లోతైన దర్యాప్తు జరిపి ఏటుకూరు రోడ్ నందలి డిఎస్ నగర్ కాలనీకి చెందిన వల్లెపు శ్రీను అనే వ్యక్తి ఈ చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడినాడని కనిపెట్టి అతన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో నిందితుడు వల్లెపు శ్రీను రోజువారి టైలరింగ్ పనిచేస్తూ ఉంటాడని, ఆతనికున్న ఆర్థిక ఇబ్బందుల కారణంగా గత రెండు సంవత్సరాలు అనగా 2022 సంవత్సరం నుండి గుంటూరు వసంతరాయపురం కాలనీకి చెందిన అన్నపరెడ్డి శివ సుబ్రహ్మణ్యం అనే వ్యక్తితో కలసి ఈ చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని చెప్పడం జరిగినది. ఈ అన్నపరెడ్డి శివ సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి 2009 సంవత్సరంలో చీరాల నుండి గుంటూరుకు వచ్చి స్థిరపడి వృత్తిరీత్యా ఆటో డ్రైవర్గా పనిచేస్తూ ఉంటాడని, వీరిద్దరూ 2018 సంవత్సరంలో ఒక సినిమా ధియేటర్లో కలుసుకొని అప్పటినుండి పరిచయం ఏర్పడి స్నేహం చేసుకుంటూ ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తెలిసింది. నిందితులు గుంటూరు నగరంలో ధనవంతులు ఎక్కువగా నివసించే ప్రదేశాలను ఎంపిక చేసుకొని, చైన్ స్నాచింగ్ కు పాల్పడాలనుకున్న రోజు సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఆ ప్రాంతంలో రెక్కి నిర్వహిస్తూ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళలను వెంబడించి వారి మెడలో నుండి బంగారు చైన్లను బలవంతంగా లాక్కొని స్కూటీ మీద పారిపోవడం చేస్తూ ఉంటారని, దొంగిలించిన సొమ్మును తెలిసిన వారిద్వారా బంగారు షాపుల్లో అమ్మి సొమ్ము చేసుకుంటూ వాటిని తమ అప్పులు తీర్చుకోవడానికి మిగిలిన వాటిని తమ సరదాలకు వాడుకుంటారని తెలిసింది. వీరిద్దరూ కలిసి గుంటూరు జిల్లాలోని 13 చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడినారని, వీరిద్దరిపై ఇప్పటివరకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా ఎటువంటి కేసు నమోదు కాలేదనీ తెలిపారు.నిందితుల వద్ద నుండి 13 చైన్ స్నాచింగ్ దోపిడీ కేసులకు సంబంధించి సుమారు రూ. 32,00,000/ విలువైన 390 గ్రాముల బంగార చైనులను రికవరీ చేయడం జరిగింది.ఈ చైన్ స్నాచింగ్ కేసులను కేవలం 10 రోజుల్లోనే చేదించిన నల్లపాడు సీఐ వంశీధర్, పోలీస్ బృందాన్ని, వారికి దిశ నిర్దేశం చేసిన సౌత్ డిఎస్పి బానోదయని, దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించిన జిల్లా అదనపు ఎస్పీ ( క్రైమ్స్) కె.సుప్రజ ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినారు. ఎస్సై జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుళ్ళు సాంబశివరావు, మస్తాన్ వలి, బిక్ష నాయక్, వెంకటేశ్వర్లుకి ప్రశంసా పత్రాలను అంద జేశారు. గుంటూరు జిల్లాలో పాత నేరస్తులు, రౌడీ షీటర్లు,జైలు శిక్ష అనుభవించిన వారి యొక్క పూర్తి వివరాలను సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్ వారి డేటా బేస్ లో పొందుపరచి వారిపై నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగినదనీ కావున ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని బైండ్ ఓవర్ చేయడం జరిగినదని, వారు మరల అదే కార్యకలాపాలకు పాల్పడితే వారికి జరిమానా లేదా జైలు శిక్ష విధించే విధంగా కూడా చర్యలు జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా తమ నివాస ప్రాంతాలు, వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలును అమర్చుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

-నిందితుల వద్ద నుండి సుమారు 32,00,000లక్షల విలువైన 390 గ్రాముల బంగారు చైన్లు రికవరీ

-ఇప్పటివరకు 13 చైన్ స్నాచింగ్స్ దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి

-2022 సంవత్సరం నుండి గుంటూరు, బాపట్ల జిల్లాల్లో చైన్ స్నాచింగ్స్‌కు పాల్పడుతున్న నిందితులు.

-నల్లపాడు సిఐ వంశీధర్ తన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.



## 60 సంవత్సరాలు దాటిన తాత్కాలిక ఉద్యోగులను తొలగించిన వర్సిటీ

**గుంటూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ఏఎన్‌యులో 60సంవత్సరాలు వయస్సు నిండిన దినసరి వేతన ఉద్యోగులను తొలగించారు.దినసరి వేతన ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురికి రిలీవింగ్ ఉత్తర్వులు అందజేశారు.ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ దినసరి ఉద్యోగుల కమిటీ బుధవారం విసి ఆచార్య కె.గంగాధరరావు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం లను మర్యాదపూర్వకంగా కలిశారు. తాము ఏఎన్‌యులో ఎన్నో సంవత్సరాలుగా విధులునిర్వహించామని తమ సేవలను పరిగణనలోనికి తీసుకొని ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ అందజేయాలని కోరారు. 1972చట్ట ప్రకారం విధులు నిర్వహించిన ప్రతి ఉద్యోగికి గ్రాట్యూటీ అవకాశం కల్పించాలని కోరారు.వీరి విన్నపాన్ని పరగణనలోనికి తీసుకున్న అధికారులు సానుకూలంగా స్పందించారు. చట్టప్రకారం తాము ఉద్యోగులకు ఉన్న బెనిఫిట్స్‌ను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.అయితే ఇతర ప్రభుత్వ సంస్థలు విశ్వవిద్యాలయాల్లో ఉన్న విధానాన్ని పరిశీలించిన తర్వాత తగుచర్యలు చేపడతామని దినసరి ఉద్యోగులకు సూచించారు.

## శాంతియుత నిరసన ర్యాలీ వాయిదా

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ఏఈఎల్‌సి స్టీరింగ్ కమిటీ కన్వీనర్ పాస్టర్ రెవ.ఇసుకపాటి శ్యామ్‌కుమార్ బుధవారం తలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీ వాయిదా పడింది.ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం ఎన్నికల విధానం హైకోర్టు నిబంధనలకు విరుద్ధంగా జరపతలపెట్టిన ఆయా నాయకుల నిర్ణయాలకు నిరసనగా శ్యామ్ కుమార్ ఇసుకపాటి శాంతియుత నిరసన ర్యాలీ తలపెట్టి ఆ మేరకు సంఘస్థులను సిద్ధపరిచాచు.రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సంచలనంగా మారిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంబంధించిన స్థానిక అంశాలు శాంతి భద్రతకు ఇబ్బందికరంగా ఉన్నట్లు పోలీసులు తెలపడం జరిగింది. ఈ నేపధ్యంలో పోలీసు అధికారుల సూచన మేరకు శ్యామ్‌కుమార్ ఇసుకపాటి శాంతియుత నిరసన ర్యాలీని వాయిదా వేశారు.ర్యాలీ మరల ఎప్పుడు అనే విషయాన్ని పత్రికాముఖంగా తెలియజేస్తామని ఈ సందర్భంగా శ్యామ్‌కుమార్ ఇసుకపాటి వెల్లడించారు.

## రాజకీయాలకు అతీతంగా శివశక్తి ఫౌండేషన్ సేవలు

### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,ఏప్రిల్2,ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ తరుపున చేస్తున్న సేవా కార్యక్రమాలు నిరంతరం



కొనసాగిస్తామని ఫౌండేషన్ స్థాపకులు, ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని బస్టాండ్‌సెంటర్, స్థూపం సెంటర్ తదితర ప్రధాన కూడళ్ల వల్ల శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఫౌండేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలసి జీ.వీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత 30ఏళ్ల నుంచి శివశక్తి ఫౌండేషన్ సేవలు కొనసాగిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, కంటి ఆపరేషన్లు, అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ముమ్ముందు కూడా మరింతగా సేవా కార్యక్రమాలు చేపడుతామని జీ.వీ లీలావతి దంపతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదతరులు పాల్గొన్నారు.

## భరతనాట్య కళాకారిణి గాలి రేవతిదేవికి ఉగాది పురస్కారం

**వినుకొండ,ఏప్రిల్2,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో భాగంగా పట్టణానికి ప్రముఖ భరతనాట్య కళాకారిణి, శ్రీలక్ష్మి నత్య కళాశాల డైరెక్టర్ గాలి రేవతిదేవికి ఉగాది పురస్కారం, కళా సరస్వతి బిరుదు ప్రధానం చేయడం జరిగినట్లు తెలియజేశారు. 35 ఏళ్ళ నుంచి శిక్షణానుభవంతో ఎంతో మందిని కళాకారిణులుగా తీర్చిదిద్దిన రేవతి పురస్కారం రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు కళాకారులు, మేధావులు, కవులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలియజేశారు.



## జాషువా కళాప్రాంగణం నందు రుణమేళా

**వినుకొండ,ఏప్రిల్2,ప్రభాతవార్త:** నేడు పురపాలక సంఘం కార్యాలయం జాషువా కళాప్రాంగణం నందు బిసి,ఈబిసి, కాపు రుణ అర్హత మేళా కార్యక్రమం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. దరఖాస్తు చేసు_న్న లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తుంది

### -సీపీఐ నాయకులు బూదాల శ్రీను

**బొల్లాపల్లి,ఏప్రిల్2,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దేశంలో నిరంకుశ పాలన చేస్తుందని సిపిఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు విమర్శించారు. సిపిఐ మండల కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు సారధ్యంలో మండలకేంద్రమైన బొల్లా_పల్లి, వెల్లటూరు, అయ్యన్నపాలెం, మేకలదిన్నే, బండ్లమోటు తదితర గ్రామాల్లో సిపిఐ ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ మతోన్మాద దోరిణితో మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. వక్‌బోర్డులో సంస్కరణల పేరుతో మైనార్టీలకు చెందిన ఆస్తులకు కొల్లగొట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను సంఘటితమై అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




## మునిసిపల్ షాపుల బకాయిలు వెంటనే చెల్లించాలి

### -షాపుల యజమానులకు నోటీసులు స్వయంగా అందించిన కమీషనర్

**చిలకలూరిపేట,ఏప్రిల్2,ప్రభాతవార్త:** మున్సిపల్ షాపుల అద్దెలు చెల్లించకుండా బకాయిలు పేరుకుపోయిన దుకాణదారులు 2,3రోజుల లోపు పూర్తి అద్దె బకాయిలు చెల్లించనిలో దుకాణాలకు



తాళం వేయడం జరుగుతుందని షాపుల యజమానులకు మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరి బాబు తెలియచేశారు. పట్టణంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దెకుంటున్న కొంతమంది వ్యాపారులు అద్దెలు చెల్లించకపోవడంతో దాదాపు రూ80లక్షల రూపాయిలు బకాయిలు పేరుకు పోయాయి. దీనిని గుర్తించిన మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, రెవెన్యూ అధికారి పి సుబ్బారావు, ఇన్‌స్పెక్టర్ అబ్దుల్‌ఖాదర్, సిబ్బంది స్థానిక చంద్రమౌళి మార్కెట్ కూరగాయల ప్రాంతం, గాంధిపార్క్ చుట్టూతా ఉన్న దుకాణాదారులను కలసి అద్దెలను చెల్లించాలని కోరుతూ స్వయంగా వారికి నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అద్దెకుంటున్న అద్దెదారులు మున్సిపాలిటికి దీర్ఘకాలికంగా అద్దెలు చెల్లించకుండా వ్యాపారం చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అద్దె బకాయిదారులకు సెప్టెంబర్ నెలనుంచే బకాయిలు చెల్లించమని, సచివాలయ రెవెన్యూ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బందికి అద్దెలు చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించమని కోరారు. ఒక్కొక్క షాపుకు 20నుంచి 30సార్లు తిరిగినా ఆర్థిక సంవత్సరం చివరి తేది అంటే మార్చి31వ తేదినాటికి అద్దెలు చెల్లించని కారణంగా వారిని కలసి అద్దెలు చెల్లించాలని మరోసారి అడగటం జరిగిందన్నారు. వచ్చే సోమవారం లోపు అద్దెబకాయిలు చెల్లించనివారి షాపులకు మున్సిపల్ సిబ్బంది తాళాలు వేయడం జరుగుతుందని కమీషనర్ వివరించారు. ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చామని, ఇకపై సమయం ఇచ్చే అవకాశం ఉండదని ఆయన తెలిపారు. కావున దుకాణదారులు వెంటనే బకాయిలు చెల్లించి మున్సిపాలిటికి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## గురుకుల పాఠశాలలు, కళాశాలలో ప్రవేశాలకు గడువు పెంపు

**విజయపురిసౌత్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశాలు, 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీలకు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరం సీట్ల భర్తీకి నిర్వహించే ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు స్వీకరణ గడువును ఏప్రిల్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపల్ ఎన్.సరోజిని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇ-మెయిల్, పోస్టు ద్వారా పంపే దరఖాస్తులు పరిశీలించమని తెలిపారు.



## నేడే రుణ అర్హత మేళా

**కారంపూడి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రుణ అర్హత మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. 2024-25 సంవత్సరం బీసీ, ఈబీసీ, కాపు, జనరిక్ ఫార్మసీ లబ్ధిదారులకు రుణ అర్హత మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఉదయం 10.30 గంటలకు క్రెడిట్ క్యాంపులో పాల్గొనాలని గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు టాంటాం ద్వారా తెలియజేయాలని అన్నారు. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులు కారంపూడి, ఒప్పిచర్ల, పెద్దకొదమగుండ్ల శాఖ మేనేజర్లు, సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు రుణ అర్హత మేళాలో పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు.



## అధ్యక్ష పదవికి న్యాయం చేస్తాం

### -బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్

**పొన్నూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పలువురు ముస్లీం పెద్దలు బాజిసాహెబ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాజిసాహెబ్ మాట్లాడుతూ అధ్యక్ష పదవికి వన్నెతెచ్చేవిధంగా, న్యాయం జరిగేవిధంగా కమిటిని ముందుకు తీసుకెళ్తానన్నారు. రవి ఫీ స్వీట్స్ అధినేత షేక్ ఖాదర్ బాజి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాజి, లాడెన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కెఎల్‌యులో ఘనంగా ముగిసిన ఈసీఈ విభాగం అంతర్జాతీయ సదస్సు

**తాడేపల్లి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండురోజుల అంతర్జాతీయ సదస్సు ఘనంగా ముగిసింది.పర్యావరణ హితమైన పరిజ్ఞానంతో భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని సాంకేతిక పరిజ్ఞానంలో స్థిరమైన పురోగతులు సాధిస్తున్నట్లు ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రెస్సియా ప్రతినిధి డాక్టర్ మోనుబైతా ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రకాల నూతన ఆవిష్కరణలను వివరించారు.కెఎల్‌యు వైస్ ప్రిన్సిపాల్ ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సుమన్ మాలోజీ మాట్లాడుతూ ఈ సదస్సుకు చైనా,తైవాన్, ఇటలీ, ఇండియాలోని ఐఐటి,ఐఐఐటి, ఎన్‌ఐటీల నుంచి మొత్తం 176మంది ప్రతినిధులు హాజరై ప్రసంగించినట్లు పేర్కొన్నారు.వరా_ ధ్యలను, కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా వాతావరణ తాపాన్ని నివారించడం వంటి లక్ష్యాలను ఏర్పాటుచేసుకోవాలని బెంగళూరులోని ఇస్రో శాస్త్రవేత్తలు రాజా వివిఎస్ శ్రీధర్ లు తెలియజేశారు.సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించటంలో ప్రాముఖ్యతను ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ బిటిపి మాదవ్,సలహాదారులు డాక్టర్ సంతోషి వివరించడంతోపాటు సదస్సులో పోస్టర్ ప్రదర్శనలు,సాంకేతిక చర్చలు,కెఎల్‌యులోని నానలో టెక్నాలజీ రీసెర్చ్ గ్రూప్,నానో మెటీరియల్స్,బయో సెన్సార్లు ప్రదర్శించినట్లు తెలిపారు.హాజరైన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ఆచార్య డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.



## కాలగమనానికి పుస్తకాలే పునాదిరాళ్లు

**రెంటచింతల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మనిషిలోని భావాలకు, ఊహలకు అక్షర రూపం ఇచ్చి సాహితీ వేత్తలుగా, కవులుగా, శాస్త్రవేత్తలుగా, రచయితలుగా, మేధావులుగా తీర్చిదిద్దే పుస్తకాలు కాలగమనానికి పునాది రాళ్ల వంటివని కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.భాగ్యమేరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు పుస్తక పఠనం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనంతో విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, సంస్కారం, మానవీయ విలువలు పెంపొందుతాయన్నారు. పుస్తకాలు ఆత్మీయ నేస్తాలని, వాటిని చదివితే పాతతరం వారితో సంభాషించిన అనుభూతి కలుగుతుందన్నారు. రచయితలు గతించినా వారి పుస్తకాలు నశించలేదన్నారు. శ్రీనాథుడు, పోతన వంటి కవులను మనం చూడకున్నా వాళ్ల గ్రంథాలు వెలువడి శతాబ్దాలు గడిచినా ఆ గ్రంథాలు చదువుతూ మనం స్ఫూర్తి పొందుతున్నామన్నారు. పుస్తక పఠనం లేకపోతే ఈ సమాజం కలం లేని, కాగితం లేని, మేధస్సులేని నిర్జీవ సమాజంగా సాగుతుందని, సమాజం పునరుజ్జీవం పొందాలంటే పుస్తక పఠనంపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మరో నల్ల చట్టాన్ని తెచ్చిన మోదీ

### -కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందే దిలీప్

పొన్నూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశాన్ని మతతత్వ రాజ్యంగా నిలపడమే లక్ష్యంగా పెట్టుకున్న మోడి ప్రభుత్వం వక్ఫ్ సవరణ పేరిట మరో నల్ల చట్టాన్ని తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందే దిలీప్ ఆరోపించారు. ముస్లీంల మనోభావాలు దెబ్బతీయడమే ఆర్ఎస్ఎస్, బిజెపి అజెండా అని, ముస్లీంలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడమేనన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్డియే పక్ష పార్టీలు అయిన టిడిపి, జనసేనలు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను విస్మరించి ముస్లీంలను వంచించారన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విప్ జారీ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రక తప్పిదానికి మద్దునిచ్చారన్నారు. ఇది వారి నయవంచన నైజాన్ని మరోసారి రుజువు చేసిందన్నారు రాష్ట్రంలో వున్న దళిత, ముస్లీంలు ఈ ప్రాంతీయ పార్టీలు ఆడుతున్న ద్వంద్వ నాటకాన్ని పసిగట్టి వారిని దూరం పెట్టిన నాడే ప్రజాస్వామ్యం మనుగడ అని దిలీప్ చెప్పారు.



## రాష్ట్ర పంచాయితీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసిన జనసేన నాయకుడు చరణ్‌తేజ

**చిలకలూరిపేట,ఏప్రిల్2,ప్రభాతవార్త:** ఎక్కడ పనిచేసినా ప్రజల సమస్యలు పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకు వెళుతూ మన్ననలు పొందుతున్న ఐఏఎస్ అధికారి,చిలకలూరిపేట పట్టణానికి చెందిన రాష్ట్ర పంచాయితీ రాజ్ కమీషనర్‌గా పనిచేస్తున్న మైలవరపు కృష్ణతేజ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలసి స్థానిక జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ బుధవారం శుభాకాంక్షలు తెలియచేశారు. మానవత్వమే నా పదం, సేవా తత్పరతే నా పథం అని అంటూ కేరళ రాష్ట్రంలో అనేక క్యాడర్‌లలో పనిచేసిన యువ ఐఏఎస్ అధికారి వేలాదిమంది జీవితాలలో అక్కడ వెలుగులు నింపి నేటి యువతకు మార్గదర్శకుడయ్యారని అన్నారు. భావితరం భవిష్యత్‌కోసం, వారిలో మార్పుకోసం కృష్ణతేజ అనుక్షణం శ్రమిస్తారని, నేటి యువతకు ఆయన చేస్తున్న పలు సేవాకార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని చరణ్‌తేజ తెలిపారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని వృద్ధాశ్రమాలలో, కోటప్పకొండ వద్దనున్న ఆశ్రమంలో బుధవారం చరణ్‌తేజ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ముస్లింలకు నష్టం కలిగించే అంశాలకు తెదేపా వ్యతిరేకం : వర్ల రామయ్య

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ముస్లింలకు నష్టం కలిగించే అంశాలకు టిడిపి వ్యతిరేకమని పార్టీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎన్డీయే ప్రవేశపెట్టిన బిల్లులో ముస్లింలకు ఇబ్బంది కలిగించే అంశాలను ఇప్పటికే ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారన్నారు. వక్ఫ్‌బోర్డులో ముస్లింయేతరుల ప్రవేశాన్ని సైతం తాము ఆమోదించడం లేదన్నారు. ఈ చర్య వలన మైనార్టీలలో అనేక అనుమానాలు, గందరగోళం నెలకొందన్నారు. బిల్లు ఆమోదానికి బిజెపికి అవసరమైన 272 ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్డీయేకు బలం పార్లమెంట్‌లో 293 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. 16 మంది టిడిపి ఎం.పి.లు వ్యతిరేకించినా బిల్లు ఆగదన్నారు. అదే విధంగా వైఎస్సార్‌సీపీ మైనార్టీల గురించి పట్టించుకోలేదని, అటువంటి పార్టీ తెలుగుదేశాన్ని విమర్శించడం హాస్యాస్పదమని పార్టీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి పాల్గొన్నారు.



## కనువిందు చేస్తున్న వసంత నవరాత్రి మహోత్సవాలు

**పొన్నూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** పట్టణంలోని సాయినగర్‌లో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జరుగుతున్న వసంత నవరాత్రి మహోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. బుధవారం ఉదయం స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో మంగళస్నానం చేయించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. చామంతి పూలతో సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ షిరిడి సాయి సేవా మండలి భజన సమాజం ఆధ్వర్యంలో గీతామృతం పారాయణ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీ షిరిడి సాయి సేవా మండలి చైర్మన్ సర్రాజు మధుసూదనరావు నేతృత్వంలో సభ్యులు బెల్లంకొండ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ ఏర్పాట్లు చేశారు.



## యోగానంద లక్ష్మినరసింహ రాతి నిర్మాణానికి విరాళం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని కోటబజార్ పులుపులవారివీధిలో వేంచేసియున్న వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మినరసింహస్వామి దేవాలయ రాతి నిర్మాణానికి రాజమాతాదేవి జ్యూయలర్స్ నిర్వాహకులు జె.లక్ష్మిప్రసాద్ - పద్మప్రియలు రూ.3,01,116లను దేవస్థాన కమిటీకి బుధవారం అందజేశారు. దేవాలయ నిర్మాణంలో 16 స్తంభములతో కూడిన మండపానికి ఐదవ స్తంభం దాతగా వారు విరాళం అందించారని తెలిపారు. భక్తుల కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## ఒంటిపూట బడులు నిబంధనల మేరకు జరగాలి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ప్రభుత్వం మార్చి 15వ తేదినుంచి ఒంటిపూట బడులను నిర్వహించాలని ఆదేశాలిచ్చినప్పటికీ కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ ఇష్టానుసారం పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయి.ఈ నేపద్యంలో గుంటూరు జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ,ప్రైవేట్,సిబిఎస్ఈ,ఐసిఎస్ఈ,ఐజిసిఎస్ఈ,ఐబి పాఠశాలలు ఉదయం 7.45నుంచి 12.30గంటల వరకు మాత్రమే పాఠశాలలు నిర్వహించాలని,దీనిక భిన్నంగా ఎవరు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని గుంటూరు జిల్లా విదా_ ్యశాఖాధికారి సి.వి.రేణుక తెలియజేశారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**తాడేపల్లి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** కెఎల్‌యు జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ ప్రజలకు సూచించారు.బుధవారం యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం,ఆస్టర్ రమేష్ హస్పటల్స్, అమరావతి ఐ హస్పటల్,బ్రేసెస్ అండ్ ఫేసెస్ డెంటల్ హాస్పటల్స్ సంయుక్తాధ్వర్యంలో తాడేపల్లి మండల పరిధిలోని చిర్రావూరులో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో బిపి,షుగరు, ఈసిజీ,ఎముకలు,గుండె,నేత్ర సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్‌ప్రసాద్ తెలిపారు.శారీరక శ్రమ లేకపోవడం వలన శారీరక,మానసిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని,రక్తపోటు మదుమేహం,మెదడు పనితీరు తగ్గటం,నిద్ర సమస్యలు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు. శిబిరంలో వైద్య సేవలందించిన డాక్టర్ దీప్తి,డాక్టర్ కె.శైలజ,డాక్టర్ ఎన్.వేణు,డాక్టర్ ఫణి,డాక్టర్ భార్గవ్‌లను యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్థసారధివర్మ,విసి డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్ వెంకట్రామ్,ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పి.శ్రీకాంత్‌రెడ్డి,గ్రామపెద్దలు కె.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.



# ప్రజా వేదికలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** నరసరావుపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ గ్రామాల నుండి, పట్టణంలోని వివిధ వార్డుల నుండి తమ సమస్యలను కార్యాలయంలో తెలియజేసి పరిష్కారం పొందవచ్చన్నారు. మొత్తం రూరల్ ఏరియా నుండి 54, పట్టణ పరిధిలో 145 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అదే విధంగా వితంతు పెన్షన్ ఇప్పించాలని ఆరుగురు, వృద్ధాప్య పెన్షన్ ఇప్పించాలని 14 మంది అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. అదే విధంగా జొన్నలగడ్డ రైతులు హైవే రోడ్డుకు సంబంధించి ఎలైన్‌మెంట్ మార్చాలని నలుగురు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. స్థలాలకు సంబంధించి ముగ్గురు తమ సమస్యలను తెలియజేశారన్నారు. మొత్తం మీద 226 అర్జీలు గ్రీవెన్స్‌కు వచ్చాయన్నారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వార్డుల్లోని సచివాలయాలకు, సంబంధితశాఖ అధికారులకు పంపామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# ప్రజాదర్బార్‌కు 80 అర్జీలు



వినుకొండ,ఏప్రిల్2,ప్రభాతవార్త: సమస్యలు పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి అందే అర్జీలను అధికారులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కొత్తపేట జీ.వీ క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుంచి 80 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ ప్రధాన లక్ష్యం అన్నారు. అధికారులు సమస్యలు పరిష్కారంలో అలసత్వం వహించకుండా ప్రజలతో ఓపిగ్గా మెలగాలన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడులో ప్రజాదర్బార్

**పెదకూరపాడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను విన్నారు. చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాధితుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలియజేశారు.

# ఓబిఎంఎంఎస్ ద్వారా ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు

## -కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 202425 ఏడాదికి సంబంధించి ఆన్ లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ మోనిటరింగ్ సిస్టం (ఓబిఎంఎంఎస్)లో ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈ నెల 3వ తేదీ (గురువారం) బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో లబ్దిదారుల దరఖాస్తుల పరిశీలన క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓబిఎంఎంఎస్ ద్వారా ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలైన బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబిసి కార్పొరేషన్, ఏపి వైశ్య కమ్యూనిటి కార్పొరేషన్, బ్రాహ్మణ కమ్యూనిటి కార్పొరేషన్, కమ్మ కమ్యూనిటి కార్పొరేషన్, క్షత్రియ కమ్యూనిటి కార్పొరేషన్, రెడ్డి కమ్యూనిటి కార్పొరేషన్లకు సంబందించి వార్షిక ప్రణాళిక, బ్యాంక్ లింక్డ్ స్కీంల లబ్దిదారులను ఎంపిక చేయడానికి, వారి దరఖాస్తులను పరిశీలించ డానికి గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు తూర్పు నియోజకవర్గం లబ్దిదారులకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ కాపీ, విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ ల జిరాక్స్ కాపీలు, ఒక పాస్ పోర్ట్ ఫోటోతో నిర్దేశించిన క్యాంప్ లకు హాజరు కావాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌కు పట్టణ ప్రజలు హాజరై వలు వినతులను ఎమ్మెల్యే కన్నాకు అందించారు. అలాగే ప్రజల సమస్యలను ఎమ్మెల్యే కన్నా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించే ప్రతి సమస్యను ప్రజాదర్భార్‌లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# ప్రజల సమస్యలకే ప్రాధాన్యం : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల,ఏప్రిల్02,ప్రభాతవార్త:** ప్రతి మనిషి అభివృద్ధే తన లక్ష్యమని ప్రజల అభీష్టమే తన మార్గమని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.బుధవారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో పర్యటించి, ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య పర్యటిస్తూ ప్రజల సమస్యలే తనకు ప్రాధాన్యమన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు,డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు. అభివృద్ధికి వాహకంగా రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. గునివిని గోపాల కృష్ణ రెడ్డి పక్షవాతం వచ్చి బాద పడుతన్న భాదితున్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ. 10,000/ ల ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యాడ్ కమిటి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మందపాటి ఆంధ్రెయ,సోమాల ప్రసాద్, బీరం మరియమ్మ,చెన్నుపాటి హైమావతి,రమాదేవి,నజ్మ మరియు వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లు మండలంలో ఈతకు వచ్చిన యువకుని మృతి

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండలంలో బుధవారం ఈతకు సరదాగా వచ్చి యువకుడు మృతి చెందారు. వివరాలను ఎస్ఐసురేష్ తెలిపారు. మండలంలోని శ్రీరాం పురం గ్రామ పరిధిలోని బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ వద్దకు 21సంవత్సరాల వయస్సు ఉన్న హర్షతుల్లాతన బంధువులతో కలిసి వచ్చారు. ద్విచక్రవాహనాలపై వచ్చిన వారు ఈత కొట్టేందుకు కాలువలో దిగారు. హర్షతుల్లాకు ఈత రాక పోవడంతోఅలాగే నీటి ప్రవాహానికి కొట్టుకు పోయారు. నీటిలో మునిగిపోవడంతో కనిపించ లేదు. గాలింపు చర్యలను చేపట్టడంతో రాజుపాలెం మండలం పెద నెమలిపురి గ్రామానికి చెందిన హర్షతుల్లా మృతదేహం లభ్యమైంది. మృతదేహా నికి పోస్ట్‌మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు నకరికల్లు ఎస్.ఐ. సురేష్ తెలిపారు.


# శిశు గృహలో క్రెడిల్ బేబి రెసిపిటేషన్ సెంటర్

**నరసరావుపేట, ఏప్రిల్2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా మహిళాభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శిశు గృహలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్రెడిల్ బేబి రెసిపిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతూ అభాగ్యులైన శిశువులకు అమ్మఒడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అటువంటి వారిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఊయల లో ఉంచాలన్నారు. వద్దు అనుకున్న చిన్నారులను కాలువల్లో , చెత్త కుప్పల్లో వేయవద్దని సూచించారు. అపదలో ఉన్న శిశువుల సమాచారం తమ కార్యాలయానికి తెలిపితే వారికి రక్షణ,పోషణ ఇవ్వటం జరుగు తుందన్నారు. కార్యక్రమానికి కార్యాలయ సూపరిండెంట్, నోడల్ ఆఫీసర్, ఈఓ, డిసిపిఓ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పి.డి. ఉమాదేవి, సూపరింటెండెంట్ లోకానందం, నోడల్ ఆఫీసర్ అరుణ, డిసిపిఓ శౌరిరాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాధం భౌతికకాయానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

**నాదెండ్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామసర్పంచ్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు తండ్రి పెరుమాళ్లపల్లి జగన్నాధం మంగళవారం



మరణించారు. విషయం తెలుసుకున్న శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి జగన్నాధం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తోపాటు యం వెంకటస్వామి, తలతోటి రత్తయ్య, పోపూరి అయ్యప్ప, గరికపాటి వెంకట్రావు, మల్లవరపు బుజ్జి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నాదెండ్ల మండలంలో సమాఖ్య స్వయం సహాయక సంఘాల శిక్షణ

**నాదెండ్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల మండల సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల 2025-26 సంవత్సరానికి సంబందించి వార్షిక అప్పులు, ప్రణాళికలు తయారు చేయడం కోసం విఓఎలు మరియు ఎన్యుమరేటర్ల మండలస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిధిగా



ప్రాజెక్ట్ డైరక్టర్ ఝాన్సీరాణి పాల్గొని మాట్లాడుతూ వారికి యాప్‌లు ఏలా చేయాలోవివరించారు. వీటిలో ఏదైనా సమస్యలు ఉంటే తెలియచేయమని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, డిపియం హనుమానాయక్, ఎపియం రమేష్‌బాబు,సిసిలు సాంబశివరావు, హేమలత, సుధారాణి, ఎల్‌సి నాగూర్, అకౌంటెంట్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** నిరుద్యోగులు జాబ్‌మేళాలను ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పొందుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించే మెగా జాబ్‌మేళాను నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ వ్యాపార దిగ్గజం అమరరాజా కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. గ్రోత్ కారిడార్‌లో ఆపరేటర్లు, అప్రెంటిస్ షిప్ ట్రైనీ ఉద్యోగాలకు 10, ఇంటర్, ఐటీఐ కనీస విద్యార్థలు ఉంటే చాలని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ముందుగా స్టైఫండ్ కింద రూ.12 నుంచి రూ.15 వేలు, భోజనవసతి ఉంటుందన్నారు. ట్రైనింగ్ పూర్తయిన అనంతరం నెలకు రూ.22 వేల జీతంతో కెరీర్ ప్రారంభమవుతుందని వెల్లడించారు. యువత తప్పనిసరిగా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మంచినీటి చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి చలివేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు



వివిధ పనుల నిమిత్తం అనేక ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడకు రావడం జరుగుతుందన్నారు. అటువంటి వారికి ఈ చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయన్నారు. ఇంకా మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలన్నారు. కార ్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ వెంట టిడిపి సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వాసిరెడ్డి రవి, కొవ్వూరి బాబు తదితరులు ఉన్నారు.

# బోరు మోటార్లు చోరీ నిందితులు అరెస్టు

**మాచర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పొలాల్లో రైతులు ఏర్పాటు చేసిన బోరు మోటార్లను రాత్రికి రాత్రే చోరీ చేస్తున్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచర్ల మండలం కంభంపాడు గ్రామ పొలాల్లో గత నెల 22న రెండు బోరు మోటార్లు



చోరీకి గురయ్యాయి. బాధితులు 23వ తేదీన మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు చోరీ చేసిన నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై రవిబాబు తెలిపారు.

# వాక్ఫ్ బోర్డు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి : ప్రజా సంఘాలు

నరసరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం తీసుకుని వస్తున్న వాక్ఫ్ బోర్డు చట్టం బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలని బుధవారంప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లో మైనార్టీ సంఘాలతో



పాటు పిడియం, సిపిఐ నాయకులు మస్తాన్‌వలి, మౌలాలి, కరీముల్లా, నల్లపాటి రామారావు, రామకృష్ణ, సిలార్, రంగయ్య, నాయక్ తదితరులు మాట్లాడారు. బిల్లును ఆపే వరకుపోరాటం చేస్తామన్నారు.లౌకికవాద దేశంలో ఇటువంటి బిల్లులకు స్థానం లేదన్నారు. ఈ చర్యలతో కేంద్రం మతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రచేస్తుంద న్నారు. ఇతరులకు ముస్లిం ఆస్తులను కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందని ఇటువంటి కార్యక్రాన్ని అడ్డుకుని తీరుతమన్నారు. కేంద్రానికివ్యతిరేకంగా నినదాలు చేసారు.

# వేసవి ఎండలతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** వేసవి ఎండలతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణ్రగత దృష్ట్యా మధ్యాహ్న సమయంలో ఎండలో తిరగకపోవడమే మంచిదని, ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో ప్రతి వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రాగునీటి చలివేంద్రం వద్ద బుధవారం గుడిపూడి కాంతారావు రెండవ



వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత నిమ్మరం పంపిణీని ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి పరిధిలో వారు తమకున్నంతలో ఇతరులకు సహాయం చేస్తే ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, మండల టిడిపి నాయకులు మక్కెన సాగర్, అర్తిమళ్ళ శ్రీనివాసరావు, వాసిరెడ్డి అనీల్‌కుమార్, నరేష్, జనచైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్, కొర్రపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెయ్యి మందికి నిమ్మరసం పంపిణీ చేశారు.

# అభివృద్ధి ఓర్వలేక గ్రామాల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నారు

## -తెదేపా నాయకులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన


**వినుకొండ,ఏప్రిల్2,ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేస్తున్నారని తెదేపా సీనియర్



నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు విమర్శించారు. బుధవారం కూటమి నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మక్కెన మాట్లాడుతూ మేళ్ళవాగు అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా ఇద్దరి మధ్య వివాదం ఏర్పడి ఇరువర్గాల మధ్య తగవులు జరిగితే బొల్లా వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వివాదానికి కారణం అయిన వైకాపా యూత్ పార్టీ నాయకుడు సాంబిరెడ్డి అతని బృందం గురించి ఊరిలో ఎవర్ని అడిగినా చెబుతారని నిజాలను కప్పిపుచ్చి బొల్లా విష ప్రచారం చేస్తున్నారని మక్కెన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ సమయంలోనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో వినుకొండ నియోజకవర్గంలో చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, ఎంపి లావు కృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బొల్లా ఈ వక్ర మార్గం ఎంచుకొని గ్రామాల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో కూటమి నేతలు లెనిన్‌కుమార్, పెమ్మసాని నాగేశ్వరరావు, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నరసి ంహారావు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకంలో జనసేన పార్టీ నాయకులు అప్పాపురపు నరేంద్ర బుధవారం అన్నదానం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ ధర్మపత్ని దేవకిదేవి పుణ్యతిధి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. 180 మంది రోగులకు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు. న్యాయవాది అన్నం కృష్ణ జరుగుతున్న కార్యక్రమాన్ని తెలుసుకొని దాతగా నిలిచారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రావు, శ్రీరామమూర్తి, రామకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, నరసింహారావు, కోటేశ్వరరావు, వీరాస్వామి, అప్పారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం ఎందుకు : ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆగ్రహం

-పారిశుద్ధం బాగాలేదంటూ ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు
-మురుగుతో ప్రజలు బాధపడాలా
-స్వచ్ఛ సర్వేషణ్ తో సరిపెడితే పారిశుధ్యం కనిపించదా
-మున్సిపల్ అధికారులకు బాధ్యత లేదా
-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్.

**గుంటూరు తూర్పు, ఏప్రిల్2 ప్రభాతవార్త :** పారిశుద్ధ్యంపై ఎందుకు అంత నిర్లక్ష్యం.. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు ఆలకించరు. మురుగుతో ప్రజలు అల్లాడుతుంటే కనీసం పట్టించుకోరా.. స్థానిక ఎమ్మెల్యే వస్తున్నారని తెలిసినా సంబంధిత అధికారులు అందుబాటులో ఉండరా ప్రజలకంటే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలు ఎక్కువయ్యాయా అంటూ మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని రాజీవ్ నగర్ లో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కు వెళ్లిన ఎమ్మెల్యేకు స్థానిక పారిశుధ్యం బాగాలేదంటూ ఆ ప్రాంత ప్రజలు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే సంబంధిత అధికారులు ఎక్కడంటూ ప్రశ్నించారు. ఆ సమయానికి ఎవరూ లేకపోవడంతో ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. పారిశుధ్యం అధ్వానంగా ఉంటే ప్రజలు ఎలా నివసిస్తారని అధికారులను నిలదీశారు. ఇదేనా జీఎంసీ పని తీరు అని ప్రశ్నించారు. అనంతరం వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించబోమని హెచ్చరించారు. రూ.1.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన... గుంటూరులోని రాజీవ్ నగర్ 9వ లైన్ ఎక్స్టెన్షన్ లో 75 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్స్,సిసి డ్రైన్స్, వసంతరాయపురం 3వ లైన్ లో రూ.39 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి శకం ఆరంభ మైందని తెలిపారు. ప్రతి ప్రాంతాన్ని చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నామని, దీనికి ప్రణాళికాయుతంగా ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు మున్సిపాలిటీని సుందరంగా మారుస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేయర్ సజీల, కార్పొరేటర్ భారతి, దయా రత్నం, గొల్ల ప్రభాకర్, ఆనంద్, వాణి, చిట్టిబాబు, సింధు, కిషోర్, నవీన్, తిరుపతిరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# అఖిలభారత విద్యార్థి సమైక్య నూతన కమిటీ ఏర్పాటు

**గుంటూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ఏఎన్‌యులో అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు నాసరయ్య మాట్లాడుతూ వ్యవస్థపరమైన సమస్య లను పరిష్కరించాలని నూతన కమిటీకి పిలుపునిచ్చారు.



అలానే జీవో నెంబర్ 77 మరియు పెండింగ్ బకాయిలు నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు తెచు ్చకొని పోరాటానికి సన్నద్ధం అవ్వాలని తెలుపుతూ నూతన కమిటీలో పదవులను ప్రకటించారు.మహిళా అధ్యక్షురాలిగా పూర్ణ,అధ్యక్షులుగా బలసాని దిలీప్,ఉపాధ్యక్షులుగా అఖిల్,ప్రధాన కార్యదర్శి రాజేష్,కార్యదర్శిగా పాలం నాసరయ్య,ట్రెజరీ కిరణ్,గణేష్,డేవిడ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్




**కొల్లిపర,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి శక్తివంశన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన రాజేంద్రప్రసాద్ మాటా ్లడుతూ పట్టభద్రుల సమస్యలను.. నిరుద్యోగుల ఇబ్బందులను శాసన మండలి వేదికగా పరిష్కరిస్తానని స్పష్టం చేసారు.కార్మిక..కర్షక..అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హమీ ఇచ్చారు.కృష్ణా-గుంటూరు పట్టభద్రులు తనపై నమ్మకంతో కనీవినీ ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు.ఎన్నికల సమయంలో ఆలపాటి టీడీపీకి సంభందించిన వ్యక్తని ఆయన నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించలేరని చెడుగా ప్రాపకాండ చేసారని అందులో వాస్తవం లేదన్నారు.టీడీపీ తరపున గెలిచినప్పటికీ పట్టభద్రులు సమస్యలను శాసన మండలిలో వినిపించేందుకు వెనకడుగు వేయబోనన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు..యువనేత నారా లోకేష్‌లను ఒప్పించి..మెప్పించి పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఆలపాటిని అభినందించిన వారిలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,దుగ్గిరాల మారె ్కట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నీటి సంఘ ఉపాధ్యక్షుడు ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి,టీడీపీ నేతలు గుదిబండి గోవర్ధనరెడ్డి,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి,ఆళ్ళ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 14న సామాజిక న్యాయ రాజ్యాధికార సాధనపై సదస్సు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ డి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్రీయ మహజన సమితి ఆధ్వర ్యంలో ఈనెల 14వ తేది సోమవారం ఉదయం 11గంటలకు ఆలా హస్పటల్ ప్రక ్కన ఉన్న మదర్ థెరిస్సా కమ్యూనిటీ హాల్లో సామాజిక న్యాయసాధన,రాజ్యాధికార సాధన సదస్సు జరగనున్నట్లు రాష్ట్రీయ మహాసభ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కంభం ఆనందకుమార్ వెల్లడించారు.మంగళవారం లాడి ్జసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్యక్రమానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదిన రాజ్యాధికార సాధన ర్యాలీ లాడ్జి సెంటర్‌నుండి ఉదయం 10గంటలకు బయలుదేరుతుందని,అరండల్‌పేట పోలీస్‌స్టేషన్,లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా మధర్ థెరిస్సా కమ్యూనిటీ హాల్ వరకు కొనసాగుతుందన్నారు.కార్యక్రమానికి అంబేద్కర్ వాదులందరూ పెద్దఎత్తున పాల్గొనాలని ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు.కార్యక్రమ ంలో బండ్లమూడి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**బాపట్ల,ఏప్రిల్02,ప్రభాతవార్త:** భూముల రీ సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలని చేయాలని రాష్ట్ర భూపరిపాలన ఆదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయంనుండి



రాష్ట్ర భూ పరిపాలన ఆదనపు కమిషనర్ జిల్లా కలెక్టర్లతో భూముల రీసర్వే మరియు నీటి పన్ను వసూలు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల రీ సర్వేని ప్రభుత్వం విధించిన గడువులోగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ భూములకు సంబంధించి సాగునీటిపన్ను వసూలు చేయడానికి చర్యలుతీసుకోవాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూఅధికారి జి.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

**బాపట్ల,ఏప్రిల్02,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం,పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా భావిస్తున్నానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.బుధవారంబాపట్ల పట్టణంలోని శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోందని గత ఐదేళ్ల ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారన్నారు.



పెన్షన్ ల కోసం వృద్ధులు,వికలాంగులు, మహిళలు,ఉద్యోగాల కోసం యువత,విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు,తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి,వాటిగురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**బాపట్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని బాపట్ల జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ కే పిచ్చయ్య అన్నారు.బుధవారం రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు



బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బాపట్ల జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ కే పిచ్చయ్య అధ్యక్షతన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచినా నేటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న 12వ పిఆర్సిని,ఐ ఆర్‌ను ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర నాయకులు సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 30శాతం ఐఆర్ ను ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ లో తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో కో ఛైర్మన్ కె.వినయ్ కుమార్ మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో కో చైర్మన్ అమర్నాథ్ మాట్లాడుతూ చనిపోయిన ఉపాధ్యాయుల పిల్లలకు ఇంతవరకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం దురదృష్టకరమని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డిప్యూటీ సెక్రటరీ జనరల్ డి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం సిపిఎస్ ఉద్యమంలో ఉపాధ్యాయులపై పెట్టిన పోలీస్ కేసులను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కో చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఫ్యాప్టో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు పీ.డీ సోషలిజం బడుగు శ్రీనివాసరావు, అడుగుల శ్రీనివాసరావు,ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు ఉదయ శంకర్, తేలప్రోలు శ్రీనివాసరావు, విజయబాబు,జె.శ్రీనివాస రావు, సుభాని, నాగరాజు జిల్లా నలుమూలల నుంచి సుమారు వందమంది కార్యకర్తలు హాజరయ్యారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్‌కి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

## ప్రాంగణ నియామకాల్లో 8మంది ఆర్‌విఆర్ జెసి కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని కళాశాల అందిపుచ్చుకున్న ప్రతి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగించుకుంటూ నిత్యం మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి



శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని సూచించారు .బ్యాంకింగ్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న ఈఎస్ఏఎఫ్ ప్రాంగణ నియామ కంలో 8మంది ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాల సిబ్బంది అభినందించారు.ఈ విద్యాసంవత్సరానికి ఇప్పటివరకు 761మంది విద్యార్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ హర్షం వ్యక్తంచేశారు. బ్యాంకింగ్ రంగంలో సాంకేతిక నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ కారణంగా,తమ కళాశాల విద్యార్థులకు ఇలాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో అవకాశాలు రావడం గర్వకారణమని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈఎస్ఏఎఫ్ ప్రాంగణ నియామకంలో సిఎస్ఈ విభాగం నుండి ఒకరు, సీఎస్ఎమ్ విభాగం నుండి ఒకరు,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి ఇద్దరు,ఐటి విభాగం నుండి ఇద్దరు,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకరు,సివిల్ విభాగం నుండి ఒకరు ఉద్యోగ అవకాశాలు పొందారని,వీరికి రూ.4.25లక్షల వార్షిక వేతన ప్యాకేజీ లభించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,వివిధ శాఖల విభాగాధిపతులు,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు,డాక్టర్ కె.సురేష్‌బాబు తదితరులు ఉద్యోగాలు సాదించిన విద్యార్థులను అభినందించారు.

## యరజర్ల నాగాచారికి కాళహస్తి కళావాహిని పురస్కారం

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై బుధవారం ప్రముఖ రంగస్థల నటులు,హార్మోనిస్టు కీ.శే.పొతకమూరి కాళహస్తీశ్వరరావు 16వ వర్ధంతి సభ జరిగింది.ప్రధాన కార్యదర్శి ,కాళహస్తి కళావాహిని పొతకమూరి తారక బ్రహ్మేశ్వరరావు సభ పరిచయం చేశారు. సభాధ్యక్షులుగా కాళహస్తి కళావాహిని అధ్యక్షులు, నటులు, దర్శకులు ,ప్రముఖ ఎం.వి.ఎల్. నరసింహారావు ముఖ్యఅతిథిగా తెలుగు విభాగాధిపతి,హిందూ కళాశాల ప్రొఫెసర్ ఎర్రాపగడ మల్లికార్జున రావు పాల్గొన్నారు.తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్.వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అతిథులు,సంస్థవారు యరజర్ల నాగాచారికి కాళహస్తి కళావాహిని పురస్కార ప్రధానం చేసి సత్కరించారు.ముఖ్యఅతిథి మాట్లాడుతూ పొతకమూరి కాళహస్తీశ్వరరావు నాటక రంగానికి చేసిన సేవలు అభినందనీయమన్నారు .ప్రముఖులతో పాటు నాటకాలలోని అనేక లోటుపాట్లను సరిదిద్ది నాటకాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన కాళహస్తీశ్వరరావు మన మనస్సుల్లో చిరస్మరణీయంగా నిలుస్తారన్నారు.అనంతరం నవ్యకళ కల్చరల్ అసోసియేషన్,హైదరాబాద్ వారిచే ఏ.అర్జునరావు దర్శకత్వంలో నర్తనశాల పౌరాణిక నాటకం ప్రదర్శించారు.నటీనటులు కీచకుడిగా ఎం.అర్జునరావు,విరాటరాజు బి.శ్రీనివాసులు, కంకుభట్టు ఎస్.గాబ్రియేలు,వలలుడు ఎమ్.శ్రీనివాస్,బృహన్నల జి.మధుసూధనరావు,తంత్రిపాలుడు ఎస్.బ్రహ్మాజీ రావు,దామగ్రంధి డిఆర్ఎస్ఎన్ మూర్తి,జీమూత మల్లుడు పి.ఆంజనేయులు,సుధేష్ణదేవి సురభి విజయలక్ష్మి,సైరంధ్రీ సురభి వెంగమాంబ,ఉత్తర ఎమ్.అశ్వనిగా తమ నటన చాతుర్యంతో నాటకాన్ని రక్తి కట్టించారు.పి.వినాయకరాజ్ బృందం సంగీతాన్ని సమకూర్చారు.సంస్థ వారు కళాకారులను సత్కరించారు.



## సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యమిస్తాం: గైనకాలజీ డాక్టర్లు

**మాచర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సిజేరియన్ కాన్పుల కన్నా సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యమిస్తామని సీహెచ్‌సీ గైనకాలజీ డాక్టర్లు పి.దేవీసౌమ్య, ఎం.మరియ



సాగర్ రాణి అన్నారు. ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రసవానికి చేరిన వారి పరిస్థితిని బట్టి నాణ్యమైన వైద్యం అందేలా చూస్తున్నామన్నారు. సాధారణ ప్రసవం జరిగేలా చూస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితిలో తప్ప, మిగతా కాన్పులన్నీ సాధారణ కాన్పులు జరుగుతున్నాయన్నారు. కాన్పులకు చేరినవారు పురిటి నొప్పులు తాళలేక ఆపరేషన్‌కు మొగ్గచూపుతున్నారన్నారు. వారికి సాధారణ కాన్పు పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. సాధారణ కాన్పు వల్ల తల్లి త్వరగా కోలుకుంటుం దని, కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు బిడ్డకు ఇవ్వొచ్చని తెలిపారు. సాధారణ కాన్పు వల్ల తల్లి త్వరగా కోలుకొని బిడ్డకు పాలివ్వడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ శారీరకంగా మానసికంగా బాగా ఎదుగుతారని తెలిపారు. సాధారణ కాన్పు జరిగితే ఆసుపత్రిలో రెండు లేదా మూడు రోజులుంటే సరిపోతుం దన్నారు. అదే సిజేరియన్ కాన్పుల వల్ల ఆసుపత్రిలో వారం రోజుల వరకు ఉండాల్సి వస్తుందన్నారు. అంతేకాకుండా అంటు వ్యాధులు, బ్లీడింగ్ సమస్యలు ఏర్పడతాయన్నారు. తదుపరి కాన్పుల్లో కూడా సమస్యలు ఉంటాయన్నారు. సిజేరియన్ కంటే సాధారణ కాన్పు తల్లికి, బిడ్డకు క్షేమం అని వారు పేర్కొన్నారు. తప్పనిసరి అయితేనే సిజేరియన్ ద్వారా కాన్పు చేయడానికి చూస్తామన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన రావాలన్నారు.

## చర్మకారులను ఆదుకోవాలి

### -స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులను వెడల్పు చేస్తున్న అంశాల్లో రోడ్డు పక్కన చర్మకార వృత్తి చేసుకుంటున్న చాలామంది చర్మకారులు ఉపాధి కోల్పోయారని నగరపాలక సంస్థ అధికారులు వారికి షాపులు కేటాయించి ఆదుకోవాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అధికారులను కోరారు.ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ చర్మకారు వృత్తి చేసుకుంటున్న అత్యధికమంది చర్మకార వృత్తిదారులు తమ వృత్తి విధానంలో ఎన్నో ఇబ్బందులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో నగరపాలక సంస్థ అధికారులు వారికి ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లలో తగిన ప్రాధాన్యత కల్పించి వారికి షాపులను కేటాయించాలని ఏసుబాబు మాదిగ



కోరారు.కొల్లి శారధ మార్కెట్ హిందూకళాశాల వెనక వైపు పలుచోట్ల అవకాశం కల్పించే విధంగా అధికారులు తగిన చొరవ చూపుతూ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.చర్మకారుల సమస్య ఇప్పటిది కాదని సంవత్సరాల తరబడి గుంటూరు నగరంలో సమస్య జటిలంగా ఉందని,తగిన ప్రత్యామ్నాయ చర్యలతోనే సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు తగిన పరిశీలన జరపాలని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.షెడ్యూల్ కులాల ఆర్థిక, సామాజిక, సాంఘీక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయడం అభినందనీయమని ఏసుబాబు మాదిగ ప్రశంసించారు.

## మాకొద్దు బాబోయ్ అర్ధరాత్రి త్రీఫేస్ విద్యుత్ సరఫరా

## పంటచేలకు ఉదయం విద్యుత్తు సరఫరా చేయాలి

**ఎ కొండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మాధవరం ఫీడర్ నుండి ఇటీవల అధికారులు త్రీఫేస్ విద్యుత్ సరఫరాను అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 9 గంటలకు సరఫరా చేయడం వల్ల వ్యవసాయ విద్యుత్ మోటార్ల కింద పంటలు సాగుచేస్తున్న సన్నచిన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతంలో ఈ త్రీఫేస్ సరఫరా అధికారులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా చేసిన సమయంలో పంటపొలాల్లో పగటి వేళ ఎటువంటి ప్రాణభయం లేకుండా పంటలకు మోటార్ల కింద నీరు పెట్టేవాళ్లమని కాని ఇటీవల కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులు మాధవరం విద్యుత్ ఫీడర్ సరఫరా అర్ధరాత్రి వల్ల పంటచేలల్లో విషపురుగులు విద్యుత్ వైర్లు తెగిపడి కింద భూమిపై ఉన్న సమయంలో ప్రమాదాల వల్ల మృత్యువాత పడే ప్రమాదం ఉందని అందువల్ల ఈ అర్ధరాత్రి త్రీఫేస్ విద్యుత్ సరఫరాను వెంటనే పాత విధానంలోకి మార్చి ఉదయం పూట త్రీఫేస్ సరఫరా చేసి పంటలను రక్షించి ఆదుకోవాలని మాధవరం కుదప కృష్ణారావుపాలెం చీమలపాడు రామచంద్రాపురం గ్రామాల రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్‌లో పోస్టుమాస్టారు వైఖరి ఆక్షేపణీయం

**ఎ కొండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పరిధిలోని మండల కేంద్రమైన ఎ కొండూరులోని సబ్ పోస్టాఫీసులో సబ్ పోస్టుమాస్టారు విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని పాత కొండూరుకు చెందిన ప్రభుత్వ ఫీజు రియంబర్స్‌మెంట్ మంజూరైన విద్యార్థుల ఆరోపించారు. ఈ సబ్ పోస్టుమాస్టార్ ప్రభుత్వం మంజూరు చేసిన ఫీజు రియంబర్స్‌మెంట్ డబ్బుకోసం పోస్టాఫీసుకు వెళితే రేపురా మాపురా అంటూ కాలయాపనచేస్తూ పోస్టాఫీసు చుట్టూ తిప్పుతున్నాడని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ఈ సబ్ పోస్టుమాస్టార్ విధి నిర్వాహణలో నిర్లక్ష్యం దురుసు ప్రవర్తనపై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ డబ్బులు సకాలంలో చెల్ ్లించే విధంగా చర్యలు తీసుకుని తమ విద్యా భవిష్యత్తును కాపాడాలని విద్యార్థులు తల్లిదండ్రులు విజయవాడలోని పోస్టల్ శాఖ ఉన్నతాధికారులకు తిరువూరు పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## 7300 ఎంఏహెచ్ బ్యాటరీతో ఐక్యూజెడ్

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** హై ఫెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూజెడ్ 10 సిరీస్ ఈనెల 11న భారత్‌లో ఆవిష్కరిస్తామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. రెండురోజులుండేలా 7300 ఎంఏహెచ్ బ్యాటరీ యువనిపుణులు, విద్యార్థులకు మరింత సౌకర్యవంతంగా వుంటుందన్నారు.

## శాంసంగ్ స్మార్ట్‌థింగ్స్‌తో కస్టమైజ్డ్ కూలింగ్

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** తమ తాజా ఆవిష్కరణ కస్టమైజ్డ్ కూలింగ్ ఇంటి చల్లదనాన్ని పునర్నిర్వచిస్తుందని శాంసంగ్ ఇండియా ప్రతినిధులు ప్రకటించారు. ఈతరహా మొట్టమొదటి ఫీచర్, స్మార్ట్‌ఎయిర్ కండీషనర్లు, సర్టిఫైడ్ ఫ్యాన్లు, స్విచ్‌లతో సమకాలీనకరించి మరింత విద్యుత్ పొదుపు అవుతుందన్నారు.

## ముట్లూరు జడ్పిహెచ్ఎస్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక

**గుంటూరు విద్య,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** స్థానిక ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాల్లో బుధవారం జరిగిన జిల్లాస్థాయి ఎంటర్‌పెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండిపి 2025)సైన్స్ ఎక్ ్స్పో లో ముట్టూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ స్మార్ట్ హెల్మెట్ సైన్స్ ప్రాజెక్టు



ఎంతో ప్రజా ప్రయోజనకరంగా ఉండడంతో ఆ ప్రాజెక్టు ద్వితీయస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.9వ తరగతి విద్యార్థి సందు పవన్‌దుర్గా,8వ తరగతి విద్యార్థులు తోటకూర మహాలక్ష్మి,సందు మోక్షితలు ఈ ప్రాజెక్టును ప్రదరి ్శంచగా విద్యార్థులకు గైడ్‌టీచర్‌గా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్,వి.ఎస్.రామాంజనేయులు వ్యవహరించారు.కార్యక్రమంలో గుంటూరు డిప్యూటీ డిఈవో జి.ఏసురత్నం,జిల్లా సైన్స్ ఆఫీసర్ గౌస్‌మీరా,గుంటూరు రేంజ్ ఉర్దూ హైస్కూల్స్ డిఐ ఎండి ఖాశీం,ఈఎండిపి జిల్లా కోఆర్డినేటర్ ఏ.శర్మ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను గైడ్ టీచర్ వి.ఎస్.రామాంజనేయులు మూట్లూరు గ్రామపెద్దలు అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు జోషి మేరీ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు ప్రశంసలు కురిపించారు.

## ఘనంగా టిడి జనార్దన్ జన్మదిన వేడుకల నిర్వహణ

**వత్సవాయి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి మాజీ శాసన మండలి సభ్యులు టీడీ జనార్దన్ జన్మదిన వేడుకలు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా లింగాల గ్రామంలో మునేటి ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం సమయాన ఈ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అమయిన టిడి జనార్దన్ జన్మదినమును పురస్కరించుకొని ఆలయంలో ఆయన పేరుతో ప్రత్యేక అభిషేక, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరంహైదరాబాద్ నుండి గన్నవరంకు ఫ్లైట్లో వస్తున్న టిడి జనార్దన్ కు తన స్వగ్రామమైన లింగాల మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, జిల్లాలో పలు ప్రాంతముల నుండి వచ్చినవారు విమానాశ్రయమునకు వెళ్లిఘనంగా ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడి జనార్దన్ మాట్లాడుతూ తన జన్మదినోత్సవాన్ని ఇంతటి ఘనంగా నిర్వహించినందుకు తన అభిమానులకు పార్టీ కార్యకర్తలకు నాయకులకు తన కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్లశాతం పెంపుకు ఆవిష్కరణలు చేయాలి

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ప్రతి ఎన్నికలోనూ 80శాతం పైగా ఓట్ల నమోదుకు ఎన్నికల కమీసన్ 5 ఆవిష్కర ణలు చేస్తే సరిపోతుందని హైకోర్టులో ఓటర్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దరఖాస్తుదారు, నెల్లూరుకు చెందిన అలహరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటర్‌ప్రోగ్రెస్ కార్డు ఇవ్వాలని, ఓటర్కు



ఓటుహక్కు ఎలా వినియోగించుకున్నారో సెల్‌ఫోన్ సందేశమివ్వడం, ఇండియా ఓటర్‌యాప్ రూపొందించడం, ఓటుహక్కుపై పూర్తి పాఠ్యాంశం ఉన్నతస్థాయి పాఠశాలల స్థాయినుండి అందించడం, మద్యం దుకాణాలకు ముసుగులు వేయడం ద్వారా ఓటింగ్ 90శాతం వరకు పెరుగుతుందన్నారు.

## యువత జీవితంలో క్రీడలు అత్యంత ప్రాముఖ్యం

**కర్లపాలెం,ఏప్రిల్02,ప్రభాతవార్త:** యువకులు క్రీడలను తమ జీవితంలో ప్రాముఖ్యమైన అంశంగా పెట్టుకుని వాటిలో అధికంగా రాణించాలని కర్లపాలెం మండల వైసీపీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు తెలిపారు. మండల పరిధిలోని నర్రావారిపాలెం గా గ్రామంలో కోన ప్రీమియర్ లీగ్ పదవ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన బుధవారం ప్రారంభించారు. మొదటి బహుమతిని కోన నిఖిల్, రెండవ బహుమతిని మార్పు బెనర్జీ, మూడో బహుమతిని యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. వ్యక్తిగత బహుమతులను



నర్రా వెంకట సుబ్బారావు, మరక మాధవ గోపి, మరక రాజు, నర్ర గోపి అందిస్తున్నారు మొదటి మ్యాచ్ ఎంవి రాజుపాలెం పెద్ద పులుగువారిపాలెం జట్ల మధ్య జరిగింది. అనంతరం వైసిపి నాయకులు మార్పు బెనర్జీ మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు లేకుండా మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడాకారులు అభినందనలు పొందాలన్నారు. మొదటి మ్యాచ్లో టాస్ గెలిచి ఎంవి రాజుపాలెం టీం ఫీలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పెదపులుగువారిపాలెం జట్టు నిర్నిత 10 ఓవర్లకు 117 పరుగులు సాధించింది. వీటిలో ఓపినర్ బ్యాట్స్మెన్ నంగు వాసుదేవరెడ్డి 52 పరుగులు, పులుగు తిరుపతిరెడ్డి 36 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎంవి రాజుపాలెం 80 పరుగులు సాధించింది. పెద పులుగు వారి పాలెం జట్టు 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వాసుదేవరెడ్డి అందుకున్నారు. గ్రామ పెద్ద అక్కల శ్రీనివాస్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో దబ్బుకూటి పృధ్వీరాజ్, యల్లావుల వేణు, అక్కల వెంకయ్య స్వామి రెడ్డి నంగు రామకృష్ణారెడ్డి, నర్ర మణికంఠ,మరక బద్రి, అక్కల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాలు ఏర్పాటు చేయండి సంఘాలను బలోపేతం చేయండి

**కొల్లిపర,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** డ్వాక్రా సంఘాలు ప్రతి నెలా సమావేశాలు ఏర్పాటు చేసి సంఘాల మరింత బలోపేతం చేయాలని డీఆర్‌డిఏ ఎపిఎం రమాదేవి అన్నారు.బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళలతో సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా



తీసుకున్న రుణాలను సక్రమంగా చెలిస్తూ ఉంటే తిరిగి అధిక రుణం పొందే అవకాశం ఉందన్నారు.డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆదాయ..అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకు రుణాలను వినియోగించాల న్నారు.సమావేశంలో సీసీలు విజయకుమార్,మధు,ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మి తదితరులు ఉన్నారు.

## రైతుల సొంత పొలాల్లో ఫాంఫాండ్స్ ఏర్పాటు చేసుకోవాలి : ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ప్రభుత్వం కూలీల ద్వారా రైతుల సొంత పొలాల్లో ఫాంఫాండ్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగి గ్రామ పంచాయతీ వద్ద అధికారులు ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలను వేసుకుంటే పూర్తి సబ్సిడీ సౌకర్యాన్ని



కల్పించామన్నారు.సమావేశంలో సర్పంచ్ వేమూరి దీనమ్మ,ఏపివో వెంకయ్య,పంచాయతీ కార్యదర్శి మృత్యుంజయరావు,ఫీల్డ్ అసిస్టెంట్లు రాజేంద్ర,సాగర్,నాంచారయ ్య తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు

**మాచర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సేవాశ్రమంలో పదో తరగతి పూర్తియిన విద్యార్థినీ విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ, స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్‌లకు సంబంధించి ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి బుధవారం తెలిపారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి గౌతమ్‌రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డిలు హాజరై శిక్షణా తరగతులు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.




## ఆర్టిజంకు చిన్న వయసులోనే చికిత్స చేయిస్తే పిల్లల భవిష్యత్తు మెరుగుపడుతుంది : గాయత్రీ దేవి

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ఆర్టిజం ఒక నాడీ సంబంధిత సమస్యగా,చిన్న వయస్సు లోనే గుర్తించి తగిన చికిత్సలు అందిస్తే పిల్లల భవిష్యత్తును మెరుగుపర్చవచ్చని హ్యాపీ చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ డైరెక్టర్ గాయత్రీదేవి పేర్కొన్నారు. ప్రపంచ ఆర్టిజం దినోత్సవం సందర్భంగా హ్యాపీ చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ వారు,ఎంజీ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనంలో బుధవారం సాయంత్రం ఆర్టిజంపై అవగాహనను కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆర్టిజం దినోత్సవం సందర్భంగా ఆర్టిజం ఉన్న పిల్లలను ఎలా గుర్తించాలి, వారితో ఎలా వ్యవహరించాలి,వారికి తగిన సహాయాన్ని ఎలా అందించాలి అనే విషయాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక శిక్షకులు,తల్లిదండ్రులు,వైద్య నిపుణులు పాల్గొని,ఆర్టిజం ఉన్న పిల్లలకు సరైన విద్యావిధానం,మానసిక అభివృద్ధి,సామాజిక పరిపాలన,ఉపాధి అవకాశాలపై చర్చించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకొని,పిల్లలకు అందివ్వాల్సిన ప్రేమ,ఓర్పు ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రత్యేక శిక్షణా కేంద్రాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్టిజం పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు మద్దతునిచ్చే ప్రయత్నం చేశారు.

# విదేశీ విద్యార్థులపై అమెరికా ఏఐ నిఘా

## అక్రమ వసలదారుల ఏరివేతకూ ఏఐ వినియోగం




**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈ మెయిల్స్ పంపినట్లు అధికారుల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓ కీలకమైన విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ అనుకూల ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడానికి వారిపై నిఘా పెట్టడానికి అమెరికా ప్రభుత్వం ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాద అనుకూల పోస్టులు, స్టోరీలకు ఇన్‌స్టాలో లైక్ కొట్టినా దొరకబుచ్చుకునేలా ట్రంప్ యంత్రాంగం సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నాయి.

యుఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వంలో అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన నాటి నుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు చేశారు, ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. నివేదికలోని వివరాల ప్రకారం.. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై కొంతకాలంగా ఏఐ నిఘా కొనసాగుతోంది. విద్యార్థులు వారు చేసిన పోస్టులను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వారి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయి.

బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో బహిష్కరణ వేటు పడినప్పటికీ యుఎస్‌లోనే ఉంటున్న అక్రమ వలసదారులను (విద్యార్థులు) గుర్తించడానికి కూడా ట్రంప్ యంత్రాంగం వీటిని ఉపయోగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు లక్షకుపైగా విదేశీయుల ప్రొఫైల్‌లను ఫెడరల్ అధికారులు స్కాన్ చేశారు. ఓపెన్ డోర్స్ నివేదిక ప్రకారం2023-24 విద్యా సంవత్సరంలో అమెరికా రికార్డుస్థాయిలో 1.1 మిలియన్‌ల అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చింది. వీరిలో 3 లక్షలకుపైగా భారత్ నుంచి వచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికాకు వ్యతిరేకంగా ఉన్న అన్ని విషయాలపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగానే జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్న వారి సోషల్ మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగ శాఖ జల్లెడ పడుతోంది. ఒకవేళ అదే నిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలో చదువుకునే వీల్లేకుండా తక్షణమే స్వదేశానికి పంపించే యోచనలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. ఈ మేరకు హెచ్చరిక సందేశాలు అందుకున్నారు. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సిబిపి హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.



# వక్ఫ్ బిల్లుకు ఓటింగ్ పెడితే బలాబలాల్లో ఎన్డీయేదే పైచేయి

## ఉభయసభలోనూ గెలవడం సులభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:**వివాదాస్పద వక్ఫ్‌సవరణ బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని కేంద్రప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నాయి. తొలుత దీనిపై సభలో చర్చనిర్వహించి అనంతరం ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ క్రమంలోపార్లమెంటులో కూటముల బలా బలాలు చర్చకు వస్తున్నాయి. లోక్‌సభలో గట్టెక్కాలంటే బిజెపికు సాధారణ మెజార్టీ 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం సభలో బిజెపికి సొం తంగా 240 మంది ఎంపిలున్నారు. మిత్రపక్షా లయిన టిడిపికి 16,జెడియుకు 12 మంది ఉన్నారు. ఇక ఎల్జేపీ రామ్‌విలాస్‌కు ఐదుగురు, ఆర్‌ఎల్డీపీకి ఇద్దరు,శివసేన శిండేకు ఏడుగురు ఎంపిలున్నారు.మొత్తంగా బిజెపికి 282 మంది ఎంపిల బలం ఉంది. ఉభయసభల్లోను బిల్లుకు మద్దతివ్వాలని ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు ఇప్పటికే నిర్ణయించాయి. ఇక ఇతరచిన్నపార్టీల నుంచి కూడా మద్దతులభిస్తే తమకు 295 ఓట్లు అనుకూలంగా వస్తాయని ఎన్డీయే భావిస్తోంది. దీనివల్ల సులువుగానే బిల్లు ఆమోదం పొందడం ఖాయం. కాంగ్రెస్ విపక్షాలకు లోక్ సభలో 234 మంది ఉన్నారు. ఇండియా కూట మిలోని భాగస్వామ్య పక్షాలు మంగళవారం పార్లమెంట్ హౌస్‌లో ప్రత్యేకభేటీ నిర్వహించాయి. కాంగ్రెస్, సమాజ్‌వాది, ఎన్సీఈపీ ఎస్పీ, టిఎంసి, ఆప్, డిఎంకె వామపక్షాల నాయకులు వచ్చారు. వీరంతా బిల్లుపై క్రియాశీలకంగా చర్చలో పాల్గొంటూనే బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయించాయి.బిజు జనతాదళ్‌వంటి కొన్నిపార్టీలు మాత్రం తటస్థంగా ఉన్నాయి.ఇక రాజ్యసభ విషయానికి వస్తే బిజెపికి అక్కడ కూడా మెజార్టీ ఉంది. 245మంది సభ్యులున్న ఎగువసభలో బిల్లు ఆమోదం పొందాలంటే 119మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం బిజెపికి సొంతంగా 98మంది ఎంపిలున్నారు. మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయే సంఖ్యాబలం 125గా ఉంది. ఈ వక్ఫ్‌సవరణ బిల్లు గురువారం పెద్దల సభకు వస్తుంది.

# బిలియనీర్ భారతీయ మహిళగా సావిత్రి జిందాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా విడుదలయింది. ఆజాబితాలో అత్యంత సంపన్న భారతీయ మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు. టాప్‌టెన్ ఇండియన్ బిలయనీర్ల జాబితాలో ఆమె మూడోస్థానంలో ఉన్నారు. ఓపి జిందాల్‌గ్రూపు ఓనర్‌గా ఆమె ఉన్నారు. ప్రస్తుతం ఆమె హర్యానా ఎమ్మెల్యేగాక ఒనసాగుతున్నారు. ఫోర్బ్స్ బిలియనీర్స్ 2025 జాబితాలో బిలియనీర్ ఇండియన్ వుమన్‌గా నిలిచారు. ఆమె ఆస్తుల విలువ సుమారు 35.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆజాబితాలో తెలిపారు. ముకేష్ అంబానీ, గౌతమ్ ఆదాని తర్వాత ఆజాబితాలో సావిత్రిమూడోస్థానంలో ఉన్నారు. టాప్ 10 భారత బిలియనీర్లలో ఏకైక మహిళ ఆమే కావడం విశేషం. ఉక్కు, విద్యుత్, సిమెంట్; మౌలికవనరుల రంగాల్లో జిందాల్ గ్రూపు వ్యాపారాలున్నాయి. ఆ గ్రూపునకు సావిత్రిఛైర్మన్‌గా ఉన్నారు. ఆమెభర్త ఓంప్రకాశ్ జిందాల్ కంపెనీ స్థాపించారు. 2005లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఓపి జిందాల్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతి తర్వాత వ్యాపారాన్ని నలుగురు కుమారులకు విభజించారు. ముంబైలో ఉండే ఆమె కుమారుడు సజ్జన్ జిందాల్ జెఎస్‌డబ్ల్యుస్టీల్; సిమెంట్; పెయింట్స్, ఇన్‌ఫ్రా వ్యాపారం చేస్తున్నాడు. ఎంజి మోటారు ఇండియా విద్యుత్ వాహనాల కంపెనీలో 35శాతం వాటా తీసుకున్నారు. ఢిల్లీలో నివసించే నవీన్ జింజిల్ జిందాల్ స్టీల్‌పవర్ చూసుకుంటున్నారు. భారత్ బిలియనీర్ల జాబితాలో కొత్తగా ఐదుగురు చేసారు. భారతీయ బిలియనీర్లమొత్తం ఆస్తుల విలువ 941బిలియన్ డాలర్లు. గత ఏడాదితో పోలిస్తే ఇది తగ్గింది. స్టాక్, కరెన్సీ ఒడిదొడుకులతో విలువలు తగ్గినట్లు భావిస్తున్నారు.



# అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన లాలూ ప్రసాద్‌యాదవ్

**పాట్నా, ఏప్రిల్ 2:** బీహార్ మాజీ సీఎం ఆర్జేడిఅధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు తీవ్ర అస్వస్థత సోకవడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఆయన ఢిల్లీకి వెళ్లేందుకు పాట్నా విమానాశ్రయానికి బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అస్వస్థతకు గురికావడంతో ఆయన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ఎయిర్‌ఇండియా విమానంలో ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలోచేరినట్లు తెలిసింది. లాలూప్రసాద్‌యాదవ్ గుండెసంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు రక్తంలో చక్కెరస్థాయిలు పెరగడం వల్ల ఆయన ఆరోగ్యం క్షీణించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయనకు వైద్యపరీక్షలు అనంతరం ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు.

# లక్ష మంది అవామీ లీగ్ కార్యకర్తలు భారత్‌కు పరార్



## బంగ్లాదేశ్ సంచలన వ్యాఖ్యలు

**ఢాకా, ఏప్రిల్ 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వ అడ్వైజర్ ఒకరు తీవ్ర విమర్శలు చేశారు. భారత్‌లో కూర్చొని ఆమె తన సొంత దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని బంగ్లా ప్రభుత్వ సమాచార సలహాదారు మహ్‌ఫుజ్ ఆలమ్ ఆరోపించారు. అంతేకాదు.. హసీనాతో పాటు ఆమె పార్టీ అవామీ లీగ్‌కు చెందిన దాదాపు లక్ష మంది కార్యకర్తలు భారత్‌కు పారిపోయి ఆశ్రయం పొందుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. రంజాన్ సందర్భంగా ఢాకాలో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హసీనా ప్రభుత్వ హయాంలో అదృశ్యమైన లేదా ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబసభ్యులతో సమావేశం నిర్వహించారు.ఇందులో పాల్గొన్న ఆలమ్ మాజీ ప్రధానిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'తన తల్లిదండ్రుల హత్యకు ప్రతీకారంగా హసీనా దేశంలో పలు అక్రమాలకు పాల్పడ్డారు. ఎదురుతిరిగిన వారి ప్రాణాలు తీసేందుకు కడా వెనుకాడలేదు. 2013-14 మధ్య ఓటు హక్కు కోసం ప్రజలు పోరాడుతున్న సమయంలో పెద్దసంఖ్యలో మిస్సింగ్ ఘటనలు చోటుచేసుకున్నాయి. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు. ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ఆమె ఎన్నో దారుణాలు చేశారు' అని ఆలమ్ మండిపడ్డారు. 'అవామీ లీగ్‌ను వ్యతిరేకించిన వారిని ఉగ్రవాదులు, మిలిటెంట్లుగా ముద్రవేసి వారిని కన్పించకుండా చేశారు. ఇప్పుడు కూడా భారత్‌లో కూర్చుని బంగ్లాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారు. హసీనాతోపాటు దాదాపు లక్ష మందికిపైగా అవామీ లీగ్ కార్యకర్తలు ఆ దేశానికి పారిపోయారు. వారికి భారత్ ఆశ్రయం ఇవ్వడం దురదృష్టకరం' అని ఆలమ్ ఆరోపించారు.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. స్వదేశంలో హసీనాపై 100కు పైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.



# సరిహద్దుల్లోకి చొరబడి పాక్ ఆర్మీ కాల్పులు

## ధీటుగా బదులిచ్చిన భారత్ ఆర్మీ

**జమ్ము,ఏప్రిల్ 2:** భారత్ పాక్‌స రిహద్దు వద్ద అలజడిచోటుచేసుకుంది. దాయాది దేశ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌జిల్లాలో నియంత్రణ రేఖవద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్ 1న కృష్ణఘాటి సెక్టార్‌వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడింది. ఆప్రాంతంలో మందుపాతర పేలిన ఘటన చోటుచేసుకుంది. తర్వాత పాక్‌సైన్యం కాల్పులుజరిపి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ ఘటనపై మా ఆర్మీకూడా ధీటుగా జవాబిచ్చిందని,ప్రస్తుతం అదుపులో ఉందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ప్రాణనష్టం ఇతర వివరాలగురించి వెల్లడికావాల్సి ఉందన్నారు. పాక్ ఆర్మీ కాల్పుల్లో భారత బృందాల్లో ఎవ్వరూ గాయపడలేదని తేల్చింది. 2021లో ఇరువైపులా డిజి మిలిటరీ ఆపరేషన్స్ శాంతిస్థాపనకోసం పలు అంశాలను అంగీకరించారని, నియంత్రణ రేఖవద్ద కాల్పులవిరమణకుకూడా ఒప్పందం ఉందని ఆర్మీగుర్తుచేసింది. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోఉందని భారత్ ఆర్మీ తెలిపింది.

# అసోం శాట్ టెక్నాలజీకి ఇస్రో అన్ని విధాలా సహాయం

## మంత్రి మహంత్‌తో సమావేశమైన ఇస్రో ఛైర్మన్



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** అస్సాం రాష్ట్ర ప్రయోజనాల కోసం అక్కడి ప్రభుత్వం రూపొందించిన అసోం శాట్ ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం పెంచడానికి ఇస్రో నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. అస్సాం ప్రభుత్వానికి చెందిన రెవెన్యూ, విపత్తు నిర్వహణ, ఐటి సైన్స్ టెక్నాలజీ మంత్రి కేశబ్‌మహంత్‌తో ఇస్రోఛైర్మన్ వి.నారాయణన్ సమావేశమయ్యారు. అస్సాంఅభివృద్ధి కోసం అంతరిక్ష పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సహకారం ఉంటుందన్నారు. స్పేస్ టెక్నాలజీ ఆధారిత అప్లికేషన్ల విని యోగాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని మంత్రి ఇస్రో ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయం, జలవనరుల నిర్వహణ, ఫారెస్ట్ అండ్ అకాలజీ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ ప్లానింగ్, ప్రకృతి వైపరిత్యాలను పసిగట్టడం వంటివాటి కోసం ఇస్రో సహకారాన్ని మంత్రి కోరగా, వి.నారా యణన్ ఈ మేరకు హామీ ఇచ్చారు.

# ప్రతీకార సుంకాలతో పదేళ్లలో లక్షకోట్ల బిలియన్ డాలర్ల రాబడులు


## వైట్‌హౌస్ యంత్రాంగం భారీ అంచనాలు

## పన్నుల భారం పెరుగుతుందంటున్న అమెరికన్లు



**వాషింగ్టన్,ఏప్రిల్ 2:** భారత్‌తోసహా ప్రపంచంలోని అనేక దేశాలపై విధిస్తున్న ప్రతీకార సుంకాలవల్ల అమెరికాకు ప్రతి ఏటా భారీస్థాయిలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. శ్వేతసౌధం వర్గాలకథనంప్రకారం ఏటా 600 బిలియన్ డాలర్లనుంచి 700 బిలియన్ డాలర్ల రాబడులు వస్తాయని అంచనా. మరో పదేళ్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల రాబడులు రాగలవని వైట్‌హౌస్ అధికారులు చెపుతున్నారు. చైనా మెక్సికో కెనడా నుంచి దిగుమతిచేసుకునే కొన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు గతంలోనే స్పష్టంచేసారు. మరికొన్ని వస్తువులపై ఇవి భారీగా ఉండనున్నాయనే సంకేతాలు ఇచ్చారు. వీటివల్ల అమెరికాకు ఏమేరకు ఆదాయం సమకూరు తుందనే విషయం ఆసక్తిగా మారింది. వీటిపై వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాట్లాడుతూ కొత్త ట్యారిఫ్‌ల వల్ల ఏటా 600 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అంచనా వేసారు. ఆటో ట్యారిఫ్‌లవల్ల మరో 100 బిలియన్ డాలర్లు రాగలవన్నారు. చట్టసభ సభ్యులతో ఆర్థికమంత్రి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ ఈ సుంకాలపై పరిమితి ఉం టుందని, ఆ దేశాలతో చర్చల తర్వాత వీటిని తగ్గించే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ మాత్రం వీటి విధానానికి సంబంధించి అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. శ్వేతసౌధం వర్గాల అంచనాకంటే ఈ ఆదాయం తక్కువే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 100 బిలియన్ డాలనుంచి 200 బిలియన్ డాలర్ల వరకూ వస్తే చాలా అదృష్ట మేనని మూడీస్ ప్రధాన ఆర్థికవేత్తమార్క్ జాం డీపేర్కొన్నారు. దిగుమతులపై సరాసరి 20శాతం పన్ను విధిస్తే ఒక్కో కుటుంబంపై అదనంగా 3400 డాలర్లనుంచి 4200 డాలర్ల భారంపడుతుందని యేల్‌యూనివర్సిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు.

దేశీయంగా ఉత్పత్తులు పెంచడం వల్ల ఆరంగంలో ఉపాధి అవకాశాలు పెరుగు తాయని ట్రంప్ యంత్రాంగం అంచనావేస్తోంది. ఈక్రమంలో తమ అధ్యక్షుడు ట్రంప్ విధానాలు ఖచ్చితమైనవేనని ధీమా వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు మిత్రదేశాలుమాత్రం ఈ సుంకాలు ఎప్పటికైనా ముప్పుగానే ఉంటాయని భావిస్తున్న సంగతి తెలిసిందే.



# రష్యాలో కొవిడ్ తరహా మిస్టరీ వైరస్?

**మాస్కో, ఏప్రిల్ 2:** రష్యాలో అంతుచిక్కని వైరస్ విజృంభిస్తున్నట్లు పలు వార్తాసంస్థలు పేర్కొంటున్నాయి. అక్కడి ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో దీర్ఘకాలిక జర్వంతో బాధపడుతున్నారని తెలిపాయి. వైరస్ కారణంగా వారు దగ్గుతున్నప్పుడు రక్తం పడుతోందనే నివేదికలు ప్రపంచ దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రష్యాలో మిస్టరీ వైరస్ విజృంభిస్తోందని మార్చి 29న పలు నివేదికలు వెలువడ్డాయి. పలు నగరాల్లో ప్రజలు వారాల తరబడి జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్ర దగ్గుతో బాధపడుతున్నారని ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని అవి పేర్కొన్నాయి. అయితే కొవిడ్ టెస్టులు చేసినప్పుడు నెగిటివ్ వచ్చిందని ఇది మరో కొత్త వైరస్ అయి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశాయి. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా అనే మహిళ ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోందని.. కొన్ని రోజులకు దగ్గుతున్న సమయంలో రక్తం పడుతున్నట్లు తెలిపిందని నివేదికలు వెల్లడించాయి. ఎన్ని మందులు వాడినప్పటికీ తగ్గుదల కనిపించట్లేదని ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటువంటి అనేక ఇతర కేసుల గురించి వివరించాయి. మరికొందరు నెటిజన్లు తాము తీవ్రమైన రక్తంతో కూడిన దగ్గుతో బాధ పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**అవన్నీ తప్పుడు ప్రచారాలు:** కాగా ఈ నివేదికలను రష్యన్ అధికారులు ఖండించారు. తాము జరుపుతున్న పరీక్షల్లో దేశంలో ఎలాంటి నూతన వ్యాధి కారకాలు బయటపడలేదని.. కొత్త వైరస్ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని వెల్లడించారు. రకరకాల వదంతులు, తప్పుడు ప్రచారాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ అందులో నిజం లేదన్నారు.

నివేదికల్లో పేర్కొన్న మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు మైకోప్లాస్మా న్యుమోనియా ఉన్నట్లు నిర్ధారించారని తెలిపారు. ఒకవేళ కొవిడ్ తరహా వైరస్ వస్తే దానిని ఎదుర్కోవడానికి తగిన సదుపాయాలు ఉన్నాయన్నారు.



# ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలనకు కార్యనిర్వాహక వ్యవస్థ ఒక్కటే..

## రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ప్రభుత్వం ఒక్కటే అంతిమ వ్యవస్థ అని ప్రజాస్వామ్యంలో పాలన అనేది కార్య నిర్వాహక వ్యవస్థద్వారా మాత్రమే సాగుతుందని రాజ్యసభ ఛైర్మన్‌జ గదీప్‌ధన్‌ఖడ్ అన్నారు. న్యాయస్థానాలవల్లకానేకాదన్నారు. నీట్ కేంద్రీకరణపై గతంలో సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ప్రస్తావించిన సమయంలో రాజ్యసభ ఛైర్మన్ ఈ సంచలన వ్యాఖ్యలుచేసారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో డిఎంకె సభ్యురాలు కనిమొళి ఎన్వీఎన్ సోమూ మాట్లాడుతూ జాతీయ అర్హత పరీక్ష నీట్‌ను వికేంద్రీకరించాలని డిమాండ్‌చేసారు. ఈ ప్రతిపాదనను కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ తోసిపుచ్చారు. గతంలో దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన ఆయన కేంద్రీకృత విధానాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న ఛైర్మన్ ప్రజాస్వామ్యంలో పాలన కేవలం కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారానే సాగుతుందని అన్నారు. ఎందుకంటే ఎగ్జిక్యూటివ్‌అనేది పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందన్న ఆయన ఇది ఇతర ఏజెన్సీలద్వారా ఎలాసాగుతుందని ప్రశ్నించారు.

# అధ్యక్ష ఎన్నికలపై అఖిలేష్ సెటైర్‌కు ధీటుగా అమిత్‌షా జవాబు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** వక్ఫ్ సవరణబిల్లుపై బుధవారం లోక్‌సభలో జరుగుతున్న చర్చలోభాగంగా సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యంగ్యాస్త్రాలు గుప్పించుకున్నారు. బిజెపి అధ్యక్ష ఎన్నికపై అఖిలేష్ సెటైర్లు వేయగా అమిత్‌షా అంతే ధీటుగా స్పందించారు. వక్ఫ్‌సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న అఖిలేష్‌న ప్రపంచంలోని అతి పెద్దపార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని బిజెపినుద్దేశించి ఎద్దేవా చేసారు. అఖిలేష్‌జీ నవ్వుతూ ఒక విషయం వెల్లడించారు. నేను కూడా నవ్వుతూనే సమాధానం ఇస్తాను. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుమందిచేతుల్లో ఉం టుంది. దీనితో ఆ ఐదుగురినుంచే అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. కానీ మేం ఒక ప్రక్రియను పాటించాలి. 12నుంచి 13కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు సమయం పట్టదు. ఎందు కంటే మరో 25యేళ్లు మీరే పార్టీ అధ్యక్షు డుగా ఉంటారు. అందులో మార్పేమీ ఉండదని అమిత్‌షా ధీటుగా స్పందించారు.

# పునర్విభజనపై కలిసేందుకు మోడీ అపాయింట్‌మెంట్ కోరిన స్టాలిన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ కేంద్రంపై పోరాటంచేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పునర్విభజనకు సంబం ధించిన మెమోను సమర్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని స్టాలిన్ సమయం కోరారు. ఈ మేరకు గతనెల 27న ఆయనమోడీకి ఒక లేఖరాసారు. ఆ లేఖను స్టాలిన్ బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. లోక్‌సభ నియోజ కవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనున్నదన్న విషయమై చర్చించేందుకు వివిధ పార్టీల నేతలతో స్టాలిన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. డీలిమిటేషన్‌పై పలు తీర్మానాలు చేసారు. ఈ క్రమంలో దీనికి సంబంధించిన మెమోను అందించేందుకు మోడీని సమయం కోరినట్లు స్టాలిన్ తెలిపారు. ఈ అంశంపైమా వినతిని వినిపించేందుకు అత్యవసరంగా సమయం ఇవ్వాలని ఆయన ఈసందర్భంగా అభ్యర్థించారు. స్పందన కోసం ఎదురు చూస్తామన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరుగుతుంది. ఇందుకు అనుసరించే విధివిధానాలవల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవల డిఎంకె నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాలర ఊపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుం దని స్టాలిన్ ఆరోపించారు. సొంతదేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపో తామన్నారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని న్యాయ బద్ధంగా, పారద ర్శకంగా పునర్విభజన చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ ఎలాంటిచర్చలు చేపట్టకుండానే నియో జకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోందని అది మనకు ప్రమాద ఘంటి కల్లాంటి వేసన్నారు.

# మయన్మార్‌కు 625 మెట్రిక్‌టన్నుల భారత్ విపత్తు సాయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** భారీ భూకంపంతో మైన్మార్ థాయిలాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడిప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. మైన్మార్‌లోమృతుల సంఖ్య ఇప్పటివరకూ 2719కిచేరింది. ప్రకృతి విపత్తుతో అల్లాడపోతున్న ఆదేశానికి భారత్ తన సాయాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరూ 625 మెట్రిక్ టన్నుల సహాయక సామగ్రిని భారత్ అందించింది. ఆపరేషన్‌బ్రహ్మలో భాగంగా 625 మెట్రిక్‌టన్నుల వరకూ మానవతాసాయం విపత్తునివారణ సామగ్రిని భారత్‌కు అందించామని విదేశాంగ శాఖ వెల్లడించింది. సహాయక కార్యక్రమాల నిమిత్తం 6 విమానాలు, ఐదు నేవీ నౌకలు వినియోగించామన్నారు. ప్రకృతి విపత్తు సంభవించినప్పటినుంచి భారత్ ఇప్పటివరకూ మూడు విడతలుగా తన సాయాన్ని పంపించినట్లు పేర్కొన్నారు. అందులో ఆహార పదార్థాలు తాత్కాలిక నివాసంకోసం టెంట్లు స్లీపింగ్ బ్యాగులు, వాటర్ ప్యూరిఫయర్లు,సోలార్ ల్యాంప్ జనరేటర్లు అత్యవసర వైద్యపరికరాలతోపాటు 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు. ఆపరేషన్‌బ్రహ్మ కింద ఐఎన్ఎస్ సాత్పూరా, ఐఎన్‌ఎస్ సావిత్రినౌకలు శనివారం యబయలుదేరి సోమవారం మైన్మార్‌కు చేరుకున్నాయి. అవి 50 టన్నుల సామగ్రిని యాంగూన్‌లో అందించాయి. మరో రెండు నౌకలు మంగళవారంచేరాయి. మైన్మార్‌లోని మాండలేలో 200 పడకల సామర్థ్యంతో ఒక తాత్కాలిక ఆసుపత్రిని కూడా భారత సైన్యం ఏర్పాటు చేసింది. అందులో 118 మంది సేవలందిస్తున్నారు. 442 టన్నుల సహాయక సామగ్రితో ఐఎన్ఎస్ ఘరియాల్‌నౌక మంగళవారం విశాఖపట్టణంనుంచి బయలుదేరింది. అందులో బియ్యం, వంటనూనెతోసహా ఔషధాలున్నాయి. ఈ సందర్భంగా మైన్మార్‌కు మరింత సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ ప్రకటించింది. నిమిషాలవ్యవధితో వచ్చిన భూకంపాలతో మైన్మార్ కుదేలయిన సంగతి తెలిసిందే. బలమైన ప్రకంపనల ధాటికి పలునిర్మాణాలు, భారీ భవనాలు ఎక్కడికక్కడ పేకమేడల్లా కూలిపోయాయి. దీనితో సహాయక చర్యలకు పెనుసవాల్‌గా మారింది. ఇప్పటివరకూ మృతుల సంఖ్య2719కిచేరింది. వారిలో ఐదేళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారు. 4521 మంది గాయపడగా 441 మంది ఆచూకి తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరుగుతుందని మరింతగా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

03-04pg6exHMNWJQEP.qxd:03-04pg6exHMNWJQEP.qxd 01/01/01 9:44 AM Page 1



# హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉంది

## విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహా నగర అధ్యక్షుడు సానా శ్రీనివాస్

**విజయవాడ, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర అధ్యక్షులు సానా శ్రీనివాస్ అన్నారు. లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర చేపట్టిన అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి , యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ బృందం చేపట్టిన దక్షిణ భారత యాత్రలో భాగంగా మహానగరానికి విచ్చేసిన సందర్భంగా బుదవారం వారిని విజయవాడ విశ్వహిందూ పరిషత్ కార్యాలయానికి ఆహ్వానించి గౌరవించారు. ఈ సందర్భంగా సానా శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ లాక్ష్యంగా హిందువులను జాగృతం చేసేందుకు యాత్రలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే రీతిలో మరెక్కడా లేనివిధంగా హర్యానాలో ఆది మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నిర్మాణం పట్ల అందుకు కృషి చేస్తున్న ఈ బృందాన్ని విశ్వహిందూ పరిషత్ అభినందించింది. ఈ సందర్భంగా దక్షిణ భారత యాత్ర చేపట్టిన చాంద్ మాల్ అగర్వాల్ బృందాన్ని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ఈ సమావేశంలో అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి , యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రజలందరికీ ఆది మహాలక్ష్మి ఆశీర్వచనాలు లభించాలని ఆయన పేర్కొన్నారు. తమయాత్రకు మద్దతుపలికి గౌరవించిన విశ్వహిందూ పరిషత్ ప్రముఖులను అభినందించారు. సత్కారం అందుకున్న వారిలో చాంద్ మాల్ అగర్వాల్, పీఎం గోయిల్, ఓం ప్రకాష్ అగర్వాల్, పురుషోత్తం కేజ్రీవాల్, అనిల్ కుమార్ గోయిల్, శ్యాంసుందర్ లిడ్మానీయ, యాత్ర మీడియా బృందం బడే ప్రభాకర్, జి ఎస్ ఎస్ రాజు, ఆవాల దుర్గాప్రసాద్, టీవీ రంగారావు, బద్దం సుమలత, వర్మ తదితరులు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పి రాఘవరాజు, కే. రామకృష్ణ, బి. వెంకట బాలకోటేశ్వరరావు, పేర్ల రవీంద్ర గుప్తా, కొంపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



యాదవ కార్పొరేషన్ పాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి అచ్చెన్ననాయుడు

# టిడిపితోనే యాదవుల అభ్యున్నతి,ఆర్థిక సమృద్ధి

## - మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్ 2,ప్రభాత వార్త ప్రతినిధి:** టీడీపీతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు తొలుత యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్రం లభించిందన్నారు. వెనుబడిన కులాలకు సీఎం చంద్రబాబునాయుడు మరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నర్సింహయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహయాదవ్ అని చెప్పారు. యాదవులను వ్యాపారులు చేస్తాం : మంత్రి సవియాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటున్నట్లు మంత్రి సవిత వివరించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నర్సింహా యాదవ్ కు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం : మంత్రి పార్థసారథిసీఎం చంద్రబాబునాయుడితోనే బీసీలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.

జగన్ అయిదేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్పొరేషన్ల పాలక వర్గాలకు నిధులు లేవు సరికదా...కూర్చీలు కూడా సమకూర్చలేదన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ చూశారని మండిపడ్డారు.

# ఆర్టీసిలో సరికొత్త విద్యుత్ బస్సులు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఆర్టీసీలో సరికొత్త విద్యుత్ బస్సుల రాకకు రంగం సిద్ధమవుతోంది. తొలి దశలో 750 బస్సులను రాష్ట్రానికి పంపేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. బస్సుల టెండర్లు పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వం, కాంట్రాక్టర్ ను ఎంపిక పూర్తి చేసింది. ప్రస్తుతం బస్ బాడీలు సైతం సిద్ధం చేసిన కాంట్రాక్ట్ సంస్థ, రాష్ట్రానికి బస్సులు పంపే ఏర్పాట్లు చేస్తోంది. ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయడమే తరువాయి రాష్ట్రంలోని నగరాల్లో విద్యుత్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. తొలి దశలో 10,000 ఎలక్ట్రిక్ బస్సులు: పట్టణ ప్రాంతాల్లో పట్టణ బస్సు కార్యకలాపాల కోసం "శీలీ నిబస్ సేవా" పథకాన్ని ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం, ఎంపిక చేసిన రాష్ట్రాలకు కొత్తగా విద్యుత్ బస్సులను పంపేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని పలు పట్టణాలు, నగరాల్లో 10,000 ఎలక్ట్రిక్ బస్సులను తొలి దశలో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. కాంట్రాక్టర్లను సైతం ఎంపిక చేసింది. పబ్లిక్, ప్రైవేటు, పార్ట్ నర్షిప్ మోడల లో విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. తొలి దశలో దేశవ్యాప్తంగా 10,000 బస్సులను ప్రవేశపెట్టేందుకు 20 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ బస్సులను ఏర్పాటు చేసి తిప్పనుంది. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గోల్ సంయుక్తంగా పథకాన్ని పర్యవేక్షించనున్నాయి. రాష్ట్రంలోని అర్హతగల 11 నగరాల్లో పీఎం ఇ- బస్సు సేవా పథకం" కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతేడాది సెప్టెంబర్ 26న ప్రతిపాదనను సమర్పించగా కేంద్రం ఆమోదించింది. రెండు విభాగాల్లో విద్యుత్ బస్సులు: ఇందులో భాగంగా ఏపీలోని 11 నగరాల్లో 1050 బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించి ఆమోద ముద్ర వేసిన కేంద్ర ప్రభుత్వం, తొలుత 750 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటోంది. కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీస్ లిమిటెడ్, విద్యుత్ మంత్రిత్వ శాఖ, గోల్, ఆధ్వర్యంలో తొలి దశలో రానున్న 750 ఈ బస్సుల కోసం టెండర్లు పిలిచి అర్హత కలిగిన సంస్థల కాంట్రాక్టర్లను ఖరారు చేసింది. టెండర్లలో పుణెకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సెల్యూషన్స్ సంస్థ ఎల్1 గా నిలిచి రాష్ట్రంలో ఈ బస్సులు తిప్పే కాంట్రాక్టు దక్కించుకుంది.

నగరాల్లో 12 మీటర్లు, 9 మీటర్లు పొడవు ఉన్న రెండు విభాగాల్లో విద్యుత్తో నడిచే ఏసీ సిటీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం తెలిపింది 12 డిపోల పరిధిలో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తారు.తొలిదశలో రానున్న 750 బస్సుల్లో 9 మీటర్లు పొడవు కలిగిన ఏసీ బస్సులు 129 ఉన్నాయి. వీటికి కిలోమీటర్ కు 62 రూపాయల 17 పైసలు చొప్పున కాంట్రాక్ట్ సంస్థకు ఆర్టీసీ అద్దె చెల్లించాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. 12 మీటర్లు పొడవు

కలిగిన ఏసీ బస్సులు 621 వస్తుండగా, కిలోమీటర్ కు 72 రూపాయల 55 పైసలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# శ్రీకాళహస్తిలో కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీనివాస కళ్యాణాన్ని కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.పట్టణానికి చెందిన వాసవి అర్యవైశ్యసంఘం సారధ్యంలో మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు పట్టణంలోని ఆర్యవైశ్యులే కాకుండా పట్టణానికి చెందిన ప్రముఖులు కూడా హాజరయ్యారు. పెనుగొండ మహిమాన్విత క్షేత్రానికి చెందదిన పీఠాధిపతులు శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా వాసవి ఆర్యవైశ్య సంఘం తిరుమల తిరుపతి వారి దేవస్థానం సహకారంతో పీఠాధిపతుల పర్యవేక్షణలో 'శ్రీ శ్రీనివాస కళ్యాణాన్ని' ఏర్పాటు చేసారు. చక్కటి కళ్యాణవేదిక: బుధవారం మహేష్ కళ్యాణ్ సదన్ అలంకారాలతో నిండింది. సంప్రదాయ బద్దంగా కళ్యాణ మండపాన్ని తీర్చి దిద్దారు.చక్కటి విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా ఆకర్షణీయంగా ముస్తాబు చేసారు. సంప్రదాయాన్ని అద్దంపట్టేటట్లు అరటి చెట్లతోనూ, మామిడి తోరణాలతో అలంకరించారు.వచ్చే వారికి స్వాగతాలను ఏర్పాటు చేసారు.కళ్యాణవేదికను ఎంతో చక్కగా అలంకరించారు.ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాలు రెండు ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి సమీపసంలోని బజారువీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, అలాగే బహాదూరుపేటలోని అమ్మవారి ఆలయాల్లో నిత్యం ధార్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక చింతనలు ప్రసంగాలు,సభలు జరుపుతున్నారు.ఈ నేపథ్యంలో శ్రీ వావసి కన్యకాపరమేశ్వరి దేవస్థానం పాలకమండలి ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సంప్రదాయబద్దంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేసారు. నేడు మన సమాజంలో చోటు చేసుకున్న సంప్రదాయబద్దమైన రీతిలో కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రజ్ఞానంద సరస్వతి (బాలాస్వామి) సారధ్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన వారందరూ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. స్వామి నుంచి పండ్లు ప్రసాదంగా అందుకున్నారు. ఈ కార్యక్రమాలను పాలకమండలి అధ్యక్షులు జూలుగంటి మురళీమోహన్ గుప్తా గౌరవాధ్యక్షులు ముచ్చేలి సురేంద్రబాబు(చిట్టి) గౌరవ సలహాదారు ఊటుకూరు రమేష్‌బాబు ముచ్చేలి మునిరాజా కార్యదర్శి జాలాది మోహన్, కోశాధికారి మురారి జే.స్వరూప్, ఉపాధ్యక్షులు పేర్ల రమేష్‌బాబు,పైడా బాలాజి సహాయ కార్యదర్శులు పొట్టి భాస్కర్ గుప్తా కుందాంనాగరాజు,పిఆర్‌ఓ చీదేళ్ళ మహేష్,కుందాం రవి కుమార్ సారధ్యంలో కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.46 మంది ఉభయదారులుగా వ్యవహారించారు.వారికి స్వామి ఆశీర్వదించారు.



# ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే కేంద్రం కుట్ర

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:ముస్లివ ులకు** రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చి మైనార్టీలను అణచి వేసే కుట్ర చేస్తోందని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ముస్లిముల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అని, పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే దేశానికి బ్లాక్‌డే అని అన్నారు. దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే చర్యగా ఆమె అభివర్ణించారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగమని, వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లిములు ఆందోళనలు చేస్తున్నా.. మోడీ పట్టించుకోలేదని విమర్శించారు. లౌకిక రాజ్యంగ పట్ల మోడీ ప్రభుత్వం చిన్న చూపుతో ఉందన్నారు,ఆయనకు ముస్లింలంటే వ్యతిరేకతతో అర్దం కాదన్నారు,వక్ఫ్‌బిల్లు సవరణను ఉపసంహరించుకోవాలన్నారు.

# దుర్గమ్మకు మందార పుష్పార్చన



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 2, ప్రభాత'వార్త'** మందార కుసుమప్రియ అయిన దుర్గమ్మవారికి బుధవారం మందార, మల్లె, ఎర్ర కలువలతో ప్రత్యేక పుష్పార్చనలందుకుని దుర్గమ్మ వారు భక్తులను అనుగ్రహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం పుష్పాలతో శ్రీ అమ్మవారి అర్చన ప్రాంగణానికి అధికారులు పండితులు, అర్చకస్వాములు తీసుకొచ్చి అక్కడ అమ్మవారికి పూజాదికాలు జరిపించారు.

- నిత్యాన్నదాన పథకానికి విరాళం:

దుర్గమ్మ వారి ఆలయంలో జరిపే నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కిలారు ఫణిప్రసాద్ రు.1లక్ష 11వేల 116లను విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చే కార్యక్రమం హంద్రీనీవాతోనే ఆరంభం


## - జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే కార్యక్రమంతో హంద్రీనీవాతోనే ఆరంభం కావాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో బుధవారం హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణా, గోదావరి జలాలను రాయలసీమకు తరలించి రతనాలసీమగా మార్చాలనే మహత్తర ఆశయంతో ముందుకు వెళుతున్నారని చెప్పారు. ఆయన గొప్ప ఆశయానికి హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి



హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష దృశ్యం

శుభారంభం కావాలని అధికారులకు సూచించారు. ఈ కారణంగానే మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది బడ్జెట్లో హంద్రీనీవా కు అత్యధికంగా రూ.3243 కోట్లు కేటాయించిన సంగతి మీరంతా గమనించాలన్నారు. ఆయన స్ఫూర్తిని మీరంతా అందిపుచ్చుకుని మీ, మీ పరిధిలోని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. 2025 జూన్ కల్లా హంద్రీనీవా మొదటి దశ పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చురుగ్గా పని చేయాలన్నారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, ఈ ఎన్ సి ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు సీఈలు, ఎస్ ఈలు, ఈ ఈలు మరియు ఏజెన్సీ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఇదే సందర్భంలో మంత్రి రామానాయుడు, వైకాపా హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. 2014 19 టిడిపి పాలనలో హంద్రీనీవా కు రూ. 4000 కోట్లు ఖర్చు పెడితే జగన్ ఐదేళ్ల కాలంలో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని మంత్రి నిమ్మల విమర్శించారు. హంద్రీనీవా పూర్తి కాకపోవడానికి, ఆ పాపానికి ముమ్మాటికి జగనే కారణమని దుయ్యబట్టారు. మాట్లాడితే రాయలసీమ బిడ్డని అని చెప్పుకునే జగన్ రాయలసీమ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలో ఆనాడు చంద్రబాబు ఏర్పాటు చేసిన 3,850 క్యూసెక్కుల సామర్థం గల మోటార్లను సైతం చేతకాని జగన్ ప్రభుత్వం వాడుకోలేకపోయింది అన్నారు. అంతెందుకు హంద్రీనీవా కరెంట్ బిల్లులు కూడా చెల్లించకుండా బకాయిలు పెట్టిన బాధ్యతారహిత ప్రభుత్వం వైకాపాదేనని మంత్రి నిమ్మల విమర్శించారు. . ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, ఇఎన్‌సి ఎం వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు సిఇ, ఎస్ఇ పాల్గొన్నారు.



మంత్రి సవితకు వినతిపత్రం సమర్పిస్తున్న పూసల రవి

# సంచార జాతులకు 10శాతం రిజర్వేషన్లివ్వాలి

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** సంచార జాతుల వారికి 10శాతం రిజర్వేషన్లను ఇవ్వాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రి సవితకు ఏపి సంచార జాతులు మరియు దాసరి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పూసల రవి వినతి పత్రం సమర్పించారు. స్వాతంత్ర్యానికి పూర్వం తమ జాతిని బ్రిటీష్ ప్రభుత్వం పలు రకాల నిర్బంధాలు విధించి పనులు చేయించుకునేవారని, స్వాతంత్ర్యం తరువాత సొంత ఊరు, ఇల్లు లేని తమ సంచార జాతులకు సంబంధించిన వృత్తులకు ఆదరణ తగ్గడంతో బిక్షాటన చేస్తూ 98శాతం దరిద్ర రేఖకు దిగువన వున్నారని, తమకు ఎస్సీ, ఎస్టీల మాదిరి 10శాతం రిజర్వేషన్లివ్వాలని, రాజ్యాంగ రక్షణ కల్పించాలని, ప్రత్యేక ఎస్టీ హోదా కల్పించాలని ఆమేరకు అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి పార్లమెంట్‌కు పంపాలని కోరారు.

# పాస్టర్ ప్రవీణ్‌కుమార్‌కు జగ్గయ్యపేట ఫుడ్‌ప్లాజా వద్ద ప్రమాదం జరిగినట్లు సిసి కెమెరాల్లో రికార్డు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన క్రైస్తవ ఆధ్యాత్మిక ప్రబోధకులు, పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ కేసులో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. గత నెల 24వ తేదీన హైదరాబాద్ నుండి బయలుదేరిన ప్రవీణ్‌కుమార్ ఆరోజు మధ్యాహ్నం తెలంగాణాను దాటుకుని ఆంధ్రాలోకి 11 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణ శివారులోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి -65 పక్కనగల ఫుడ్‌ప్లాజా సమీపంలో ప్రయాణిస్తున్న బుల్లెట్ వాహనం ఒక క్లింకర్ లారీ వెనుక భాగాన్ని ఢీ కొరా పక్కకు ఒరిగి పడిపోయినట్లు సిసి కెమెరాల్లోని దృశ్యాలు బుధవారం వైరల్ అయ్యాయి. మధ్యాహ్నం గం.3.20ని లకు ఈప్రమాదం జరిగినట్లు ఈ దృశ్యాల ద్వారా తెలుస్తోంది. లారీని ఢీకొని బైక్ పక్కకు పడిపోయిన సందర్భంలో వెనుకనుండి వస్తున్న బస్సుడ్రైవర్ గమనించి చాకచక్యంగా బస్సును పక్కకు నడిపి దాటి పోయినట్లు కూడా స్పష్టంగా కన్పిస్తుంది. లేకుంటే అక్కడే ప్రవీణ్‌కుమార్‌కు పెనుముప్పు వాటిల్లేది. పడిపోయిన ప్రవీణ్‌కుమార్‌ను రోడ్డుపై వెళ్తున్న ఒక వ్యాన్, మరొక వాహనంలోనివారు గమనించి దగ్గరకు వెళ్ళిన తర్వాత ప్రవీణ్‌కుమార్ వాహనం పై నుండి లేచారు. వారు బుల్లెట్‌ను పైకిలేపి స్టాండ్‌వేసి మాట్లాడి వెళ్ళిపోయినట్లు దృశ్యాల్లో



జగ్గయ్యపేట శివారులోని హైవేపై ఫుడ్‌ప్లాజా సమీపంలో సిసి కెమెరాలో రికార్డు అయిన లారీ

ఉంది. ఆ తర్వాత ప్రవీణ్‌కుమార్ తిరిగి తన వాహనంపై ఎక్కి ఐదారుసార్లు కిక్కుకొట్టి స్టార్ట్‌చేసుకుని అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు రికార్డు అయ్యింది. కేసు దర్యాప్తు చేపట్టిన రాజమండ్రి పోలీసులు ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లో బయలు దేరినప్పటి నుండి కొనసాగిన ప్రయాణానికి సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరిస్తున్న క్రమంలో వారం గడిచిన తర్వాత ఇక్కడి సిసి పుటేజిలోని ఈ దృశ్యాలు వెలుగుచూశాయి.



పోరుగర్జనలో ప్రసంగిస్తున్న కేశన శంకరరావు

# బిసిలకు 33శాతం రిజర్వేషన్లివ్వాలి: ఢిల్లీలో బిసిల ఉద్యమం

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** బిసిలకు 33శాతం రిజర్వేష్లనివ్వాలని ఏపి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో బుధవారం జరిగిన బిసి ల పోరుగర్జనలో పాల్గొన్న ఆయన మహిళా రిజర్వేషన్ల బిల్లులో బిసి మహిళల వాటా తేల్చాలన్నారు. జాతీయ సమగ్ర జనగణనలో బిసి కులగణన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు.

# విజయవాడ రైతు బజార్‌ను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగాలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్ నిర్వహిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈరోజు ఆటోనగర్ లో ఉన్న రైతు బజార్ ను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు..తనిఖీలలో భాగంగా. అధికారులతో కలిసి ప్రతి షాప్ ను షాపులో ఉన్న సరుకులను పరిశీలించారు... వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. రైతు బజార్లో ఉన్న బియ్యం షాప్ లో బియ్యం పరిశీలించి, 26 కేజీల గల బియ్యం బస్తాలు దాదాపు 204 బియ్యం బస్తాలను రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు..ప్రభుత్వం రైతు బజార్‌లలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బజార్‌ల నిర్వహణపై మరింత కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు నాణ్యమైన ఉత్పత్తులు పొందేలా అన్ని చర్యలు కొనసాగుతాయి.



# ఎసిబి ముందు హాజరైన సమాచార శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏసీబీ కార్యాలయానికి సమాచార శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్‌రెడ్డి విచారణకు హాజరయ్యారు. విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని ఇటీవలే విజయ్ కుమార్‌ను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో ఏసీబీ ఆఫీసుకు విజయ్ కుమార్ వచ్చారు. గత ప్రభుత్వంలో సమాచార శాఖ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీలో నమోదైన కేసుకు సంబంధించి బుధవారంఅప్పటి సమాచార కమిషనర్‌గా పనిచేసిన విజయ్ కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే కమషనర్‌గా పనిచేసిన విజయ్ కుమార్‌పై కేసు నమోదు చేసినప్పటికీ ఆయన విచారణకు రాకపోవడంతో ఇటీవలే హైకోర్టు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

# రైళ్లను నిలిపి ప్రయాణికులను దోపిడీ చేసిన దొంగలు

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 2, ప్రభాతవార్త** రైళ్లను నిలిపివేసి దోపిడీ దొంగలు ప్రయాణీకులనుంచి బంగారం, నగదు దోపిడీ చేసిన ఉదంతం తీవ్రసంచలనం సృష్టించింది. ఒక్కసారిగా ప్రయాణీకులు కేకలతో భయకంపితులయ్యారు. ఈ సంఘటనపై రైల్వే డిఎస్పీ మురళీధర్ కావలి ఆర్‌పిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి జిఆర్‌పిఎఫ్ స్టేషన్ పరిధిలో అల్లూరురోడ్డు పడుగుపాడు స్టేషన్ల మధ్య మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు గుర్తుతెలియని దుండగులు రైళ్లను నిలిపివేసి నిద్రిస్తున్న ప్రయాణీకులనుంచి బంగారు నగలు, నగదు దోపిడీ చేశారన్నారు. చండీఘడ్ మధురై సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ముగ్గురు దుండగులు రైల్లోకి ప్రవేశించి ప్రయాణీకులను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. వారివద్ద ఉన్న బంగారు నగలు, నగదు దోపిడి చేశారన్నారు. మరో ఇద్దరు రైలులోపలే ఉండి ఆ మగ్గురు దుండగులకు సహకరించినట్లు డిఎస్పీ తెలిపారు. ప్రయాణీకులను బెదిరించి ఇద్దరు మహిళల మెడల్లో 20 సవర్ల బంగారు నగలను దోపిడీ చేశారన్నారు. మరో వ్యక్తివద్ద ఉన్న బ్యాగును బలవంతంగా లాక్కున్నారన్నారు. దుండగులు ముందుగానే కేబుల్‌వైర్లను కట్‌చేసి సిగ్నల్స్‌ను మార్చి రైళ్లను నిలిపివేసినట్లు తెలిపారు. ఈ ఉదంతం రైల్వే చరిత్రలోనే తీవ్ర సంచలనం సృష్టించింది. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతను పెంచుతామని, నేరస్తులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు. గ్యాంగ్‌దోపిడీ దుండగులు పడుగుపాడు స్టేషన్‌లో ట్రాక్‌పై సమస్యను సృష్టించి 20 నిముషాలపాటు రైలును నిలిపివేశారు. ఎస్-4, ఎస్-5 కోచుల్లో మహిళల మెడల్లోని బంగారు నగలు దుండగులు దోపిడి చేశారు.



3-4P□g7exHMNWJQE.qxd:3-4P□g7exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1



# బిసిలపై బిజెపి, బిఆర్ఎస్ నేతల మొసలికన్నీరు

## రాజ్యాంగాన్ని మార్చి బిసి రిజర్వేషన్ లేకుండా చేయనున్న బిజెపి: పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** బిసిల మహాగర్జన సభకు హాజరుకాని బిజెపి నేతలకు బిసిల గురించి మాట్లాడే అర్హత లేదని 42శాతం రిజర్వేషన్ సాధనకు తోడ్పాటు అందించని తెలంగాణ బిజెపి నేతల్లారా ఖబడ్దార్ అని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ హెచ్చరించారు. జంతర్‌మంతర్ ధర్నాలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలపై బిజెపి, బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. కుల గణన నిర్వహించింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రేవంత్ రెడ్డి అన్న విషయం బిజెపి బిఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని కోరారు. కుల గణన సర్వేతో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని స్తోత్కర్షలు చెప్పుకున్నారు. ప్రధాని మోడీకి కనువిప్పు కలిగేలా బిసి మహాగర్జన ధర్నా జరుగుతోందని అన్నారు. భారత ప్రధాని మోదీ కళ్లు తెరవండి అన్ని రాష్ట్రాల నేతల కోరిక మేరకు బిసి బిల్లుకు మద్దతు ఇవ్వండి అని ఆయన సూచించారు. దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన చెప్పారు. దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా కుల గణన నిర్వహించి బజనాభా 56 శాతానికి పైగా ఉన్నారని సర్టిఫికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.రాహుల్ గాంధీ ఆశయం మేరకు సిఎం రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం చిత్త శుద్ధితో కుల గణన చేసి చరిత్ర సృష్టించింది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆయన అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు బిసి సంఘాల ఆధ్వర్యంలో కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన చెప్పారు. రేవంత్ రెడ్డి బిసి సంక్షేమం కోసం అపరిచితుడిలా( పాజిటివ్ కోణంలో)అవతారమెత్తి రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల గణన సర్వేను సంకల్పంతో పూర్తి చేశారని మహేష్ కుమార్ కొనియాడారు. అనేక ఒత్తిళ్లు ఉన్నా సామాజిక కోణంలో కుల సర్వే నిర్వహించి తీరుతానని సిఎం రేవంత్ రెడ్డి శపథం చేశారని గుర్తుచేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి చరిత్ర సృష్టించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని కితాబు ఇచ్చుకున్నారు. బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన సరైన మార్గమని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో గుర్తించారు. దేశవ్యాప్తంగా కులగణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. కాంగ్రెస్ తెలంగాణలో శాస్త్రీయంగా విజయవంతంగా కులగణన చేపట్టినదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది.బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగి వారికి దక్కాల్సిన హక్కులు వారికి లభించేలా రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణలో నిర్వహించిన కులగణన సర్వే దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో కులగణన చేపట్టి పూర్తి చేసిన రాష్ట్రంలో తెలంగాణ చరిత్రలో నిలిచిపోయింది. కులగణనలో బిసి జనాభా 56 శాతానికి పైగా ఉందని నిర్ధారణ కావడంతో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మార్చి 17వ తేదీన అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం బిల్లు ఆమోదించడం చారిత్రాత్మకం అని ఆయన అన్నారుపతిపక్షాలు అసత్యాలతో నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని వాపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెరవెనుక బిజెపి, బిఆర్ఎస్‌లు ఒకటిగా ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరకు లోపాయికారి ఒప్పందంతో పనిచేశాయని ఆరోపించారు.కులగణనపై కూడా ఈ రెండు ప్రభుత్వాలు ఇదే తీరులో వ్యవహరిస్తూ బిసిలకు అన్యాయం చేసేందుకు సిద్ధమవుతున్నాయని విమర్శించారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించినా బిఆర్ఎస్,బిజెపి నుండి దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిన కులగణన లెక్కలు తప్పులతడకంటూ విమర్శిస్తున్న బిఆర్ఎస్ అందుకు చూపుతున్న వివరాలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారికంగా వెల్లడిరచకుండా, ఇప్పుడు అనధికార లెక్కలతో వాదించడం బిసిలపై వారికున్న కపట ప్రేమకు నిదర్శనం అని అన్నారు.కులగణన సర్వే కంటే సమగ్ర కుటుంబ సర్వేలో బిసి జనాభా అధికంగా ఉంటే బిఆర్ఎస్ పాలనలో స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి ఎందుకు తగ్గించారు..? అని ఆయన ప్రశ్నించారు.



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

# బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్

## పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, దోపిడీ విపరీతంగా పెరిగాయని భావించిన ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంసైతం అనతి కాలంలోనే అదే మార్గంలో పాలన కొనసాగిస్తుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిల్లుల విడుదల కోసం 6-7 శాతం కమీషన్లు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. మంత్రులు ఆయా జిల్లాల్లో కమీషన్ల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు తెరిచినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల భూసేకరణతో పాటు, ఫ్యూచర్ సిటి పేరిట వేల ఎకరాలను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో వేల ఎకరాల భూబ్యాంకు ఉంది. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటికి సంబంధించి 400 ఎకరాల భూమినే ఎందుకు అమ్మాలని చూస్తోందని ప్రశ్నించారు. హెచ్‌సియు భూముల విషయంలో విద్యార్థులు, విసి, రిజిస్ట్రార్, భారతీయ జనతా పార్టీతో పాటు పర్యావరణవేత్తలు, సామాజిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఆ భూములు యూనివర్సిటీకి చెందిన భూములని విద్యార్థులు, విసి, రిజిస్ట్రార్‌తో పాటు వివిధ సామాజిక సంఘాలు చెబుతున్నాయి. అటవీ, పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కుతూ, అరుదైన జీవజాతులకు ప్రమాదం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. హెచ్‌సియు భూములను నేషనల్ ఎన్విరాన్‌మెంట్ పార్క్‌గా డిక్లేర్ చేయాలి. పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే యత్నం వెనుక అవినీతి దాగి ఉందన్నారు. హెచ్‌సియు భూములను ప్రైవేట్ సంస్థలకు అప్పగించనివ్వం. బిజెపి దీనిపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. భూముల అమ్మకంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ప్రారంభమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించేవాళ్లు ముస్లిం ద్రోహులేనని, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునే ప్రయత్నం చేస్తే, వారే ముస్లిం పేదల హక్కులకు ద్రోహం చేస్తున్న వారవుతారని అన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

## ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ నెలా ఖరు వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి ఎం దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు జి ఓ 182 ను జారీ బుధవారం జారీ చేశారు. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజి స్ట్రేషన్ చేసుకునేవీలు ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25 రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా మొత్తం దరఖాస్తులు 25,67,107 అందగా, అందులో ఫీజు చెల్లించాలంటూ 20,00,495 ఫీజు నోటీసులు పంపించారు. వారిలో 4,58,680 మంది మాత్రమే ఫీజును చెల్లించారు.



విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

# రాహుల్‌గాంధీ దేశానికి దిక్సూచి



## సర్వాయి పాపన్న స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్ పోరాటం

### ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సర్వాయి పాపన్న వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం పోరాటానికి సర్వాయి పాపన్న నాయకత్వం వహించినారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి బుధవారం నిర్వహించారు. సర్వాయిపాపన్న వర్ధంతి సభలో మంత్రి పొన్నం మాట్లాడుతూ గోల్కొండ రాజ్యంపై తిరుగుబాటు చేసి గోల్కొండ రాజ్యంలోని అనేక కోటలను వరుసగా జయించారని గోల్కొండ ఖిలాను కూడా చుట్టు ముట్టారని గుర్తుచేసు కొన్నారు. సర్వాయి పాపన్న సైన్యంలో అన్ని వర్గాల బహుజనులను ఉంచుకున్నారని ఆయన స్ఫూర్తితోనే మనం అందరం కలిసి ముందుకు పోవాలని హితవు చెప్పారు. తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ దిక్సూచి ఆయన మార్గదర్శకంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తోందని అన్నారు. బిసి అనే నినాదంతో తమిళనాడు పోరాటస్ఫూర్తితో 9వ షెడ్యూల్‌లో 42శాతం రిజర్వేషన్ చేర్చాలని ఆయన కోరారు. రాజ్యాంగంలో మార్పుచేసి సాధించలేనిది ఏదీలేదని ఆయన అన్నారు. ఇబిసికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి 50శాతం మించి ఇచ్చారని తెలిపారు.

తెలంగాణ శాసనసభలో బిజెపి, బిఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపాయని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతీయస్థాయిలో కూడా బిజెపి బిఆర్ఎస్ మద్దతు ఇవ్వాలని కోరారు. అందరం ముక్తకంఠంతో ముందు సాగాలని పొన్నం అన్నారు. బిసి సంక్షేమ మంత్రిగా దేశం లోని అన్ని పార్టీలలోని బిసి ఎంపిలు 42 శాతం బిసి రిజర్వేషన్‌కు మద్దతు పలుకాలని కోరారు. కార్యక్రమంలో సహచర మంత్రులు కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు పాపన్నచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు

## ఓటు బ్యాంకుగానే బిసిలను చూస్తున్నారు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లు కల్పించడంలో రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని తాము ముందు నుండే చెప్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అది మరోసారి ఇప్పుడు నిరూపితమైందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పేరు చెప్పి బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర బిసి సంఘాల ముసుగులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నాకు దిగడం అర్ధమవుతుందన్నారు. బిసిలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్న రేవంత్ రెడ్డికి వారిని వాడుకొని వదిలేయాలన్న ఆలోచనే తప్పితే వారి అభివృద్ధి కాదన్నారు. బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని మీరు హామీ ఇచ్చి ఇప్పుడు కేంద్రంపై నెపం ఎలా నెడుతారు? బిసి రిజర్వేషన్ల పెంపు మీ పరిధిలో లేకపోతే, ఎలా హామీ ఇచ్చారు? బిసి రిజర్వేషన్లు పెంచడం ఇష్టం లేకనే రేవంత్ రెడ్డి ఈ డ్రామాలాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అసలైన బిసి ద్రోహి. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీయే రేవంత్ రెడ్డి వెనకుండి ఈ డ్రామాలు ఆడిస్తున్నాడు. ఒక బిసి వ్యక్తి ప్రధానమంత్రి అయితే జీర్ణించుకోలేక నరేంద్ర మోడీని రాహుల్ గాంధీ అసభ్యంగా తూలనాడిన విషయాన్ని బిసిలు ఇంకా మరచిపోలేదు. మోడీ అనే ఇంటి పేరున్న వారంతా దొంగలే అంటూ రాహుల్ గాంధీ తన బిసి వ్యతిరేకతను బాహాటంగానే చాటుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ ముందు నుంచీ బిసిల రిజర్వేషన్లను అడ్డుకుంటూ వచ్చింది. తొలి ప్రధాని నెహ్రూ బిసి రిజర్వేషన్లను అడ్డుకున్నారు. ఇందిరా గాంధీ కూడా బిసి రిజర్వేషన్ల అమలును తొక్కిపెట్టారు. మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రయత్నిస్తే, నాడు రాజీవ్‌గాంధీ పార్లమెంటు వేదికగానే తీవ్రంగా వ్యతిరేకించారు. వారి వారసత్వంలోనే రాహుల్ గాంధీ బిసి వ్యతిరేకతను నరనరాన నింపుకొన్నారు. రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను అడ్డుకునేందుకు రేవంత్ రెడ్డిని ముందు పెట్టి రాహుల్ గాంధీ డ్రామాలు ఆడిపిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి బిసిలకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో బిసి రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారు, తర్వాత మరచిపోయారు. ప్రజల నుంచి ముఖ్యంగా బిసిల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును పాస్ చేశారు తప్పితే, బిసిల బాగు కోరి కాదు. బిసి సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్నారు. బిసి ద్రోహులైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బిసిలపై కపటప్రేమ ప్రకటిస్తూ ఎన్నికల్లో బిసిలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ కుట్రలు చేస్తున్నారు.

# హెచ్‌సియు భూముల వేలాన్ని నిలువరించండి

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బిఆర్ఎస్ ఎంపిల వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 2:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయు) భూములను వేలం వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను వెంటనే నిలువరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,దీవకొండ దామోదర్ రావులు కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ రవిచంద్ర,విప్ దామోదర్ రావులు బుధవారం ఢిల్లీలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విలువైన భూములలో 400 ఎకరాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఎంపీలు మంత్రికి వివరించారు. ఈ భూములలో చెరువులు,కుంటలతో పాటు అరుదైన వృక్ష జాతులు,జింకలు, నెమళ్లు, సరీసృపాలతో జీవ వైవిధ్యం నెలకొని ఉందని,పరిసర ప్రాంతాల వారికి స్వచ్ఛమైన సహజవాయువు దొరుకుతున్నదన్నారు. ఎంతో విలువైన, తమ యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు గాను ఉన్న ఈ భూములను వేలం వేయకుండా నిలువరించాలని కోరుతూ విద్యార్థులు, మేధావులు ఆందోళన బాట పట్టిన విషయాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావులు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తెచ్చారు. మంత్రి వెంటనే స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎంపీలకు హామీనిచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, బీఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగబాలు, సెంట్రల్, ఉస్మానియా యూనివర్సిటీలకు చెందిన పలువురు విద్యార్థి నాయకులు ఉన్నారు.

# మహిళపై అత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

## బాధిత మహిళకు ప్రభుత్వపరంగా అండగా నిలుస్తాం..

### ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి ఊర్కొండ అత్యాచార విషయంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అత్యాచారం చేసిన నిందితులను కస్టడీలోకి తీసుకున్నామని, ఏ చట్టాలు అయితే వర్తిస్తాయో అన్ని సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా నిందితులను రిమాండ్‌కు తరలించారని మంత్రి పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా జీవిత ఖైదు పడే విధంగా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమని, నాగరిక సమాజంలో పశువుల్లాగా ప్రవర్తించడం ఎవరు కూడా సహించారన్నారు. అలాంటి వారిని సమాజం పూర్తిగా బహిష్కరిస్తుందన్నారు. ముఖ్యంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వపరంగా, పోలీస్ శాఖ పరంగా సమాజంలో ఉండే ప్రతి వ్యక్తి బాధ్యతపరంగా వివరించి ఇలాంటి కామాంధుల నుంచి మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటువంటి దుర్ఘటనను మళ్లీ జరగకుండా భక్తులు వచ్చే దేవాలయాలు, నాగర్‌కర్నూల్ ట్యాంక్‌బండ్ వంటి ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి పోలీస్ పహారా చేసే విధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డి. ఎస్. పి బుర్రి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి గర్జన కాదు.. కాంగ్రెస్ మాయగర్జన

## కాంగ్రెస్ హయాంలో బిసిలకు అన్యాయం

### మళ్లీ అదే నాటకం: బిజెపి ఎంపి కె.లక్ష్మణ్



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ, బిసిలను మరోసారి మోసం చేయడానికి కుట్రపన్నుతోందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటన పూర్తి మోసపూరితమైనదన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా పోరుగర్జన పేరుతో కాంగ్రెస్ పార్టీ మరో రాజకీయ డ్రామాకు తెరలేపిందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఎన్నడూ న్యాయం చేయలేదని స్పష్టంగా కనిపిస్తుంది. 1952లో తెలంగాణలో 102 శాసనసభ స్థానాల్లో బిసిలకు కేవలం 9 సీట్లు మాత్రమే ఇచ్చింది. 2023లో కూడా కాంగ్రెస్ పార్టీ బిసిలకు కేవలం 22 టిక్కెట్లు మాత్రమే ఇచ్చి వారి హక్కులను కాలరాస్తూ వచ్చింది. ఇక ఇప్పుడు, బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న నినాదం కాంగ్రెస్ పార్టీ బిసిలను మభ్యపెట్టేందుకు వేస్తున్న కొత్త పథకం మాత్రమే అన్నారు. 9వ షెడ్యూల్‌లో బిసి రిజర్వేషన్ల అంశం కాంగ్రెస్ చేస్తున్న రాజకీయ డ్రామా అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు బిసి రిజర్వేషన్లను పెంచే పూర్తి అధికారముందన్నారు. అసలు 9వ షెడ్యూల్ అడ్డుగా లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఈ అంశాన్ని అమలు చేయొచ్చునన్నారు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అనవసరంగా 9వ షెడ్యూల్ అంశాన్ని లేవనెత్తడం, దీన్ని ఓ రాజకీయ అస్త్రంగా మార్చి ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. 1973 తర్వాత 9వ షెడ్యూల్‌లో చేర్చిన ఏ అంశంపైనా సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేయడానికి అధికారముందన్నారు. ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రక్షణ కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నమే అన్నారు.

# పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 6,740 చలివేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధిక కావడంతో తాగు నీటి ఎద్దడి నివారణకు పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క అదేశాల మేరకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా వివిధ పనులు నిమిత్తం గ్రామాల్లో బయటకు వచ్చేవారు త్రాగు నీటి సమస్యను ఎదుర్కోకుండా పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 4818 చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేసింది. దాంతో అంచనాలకు మించి గ్రామ పంచాయితీల్లో 6740 చలివేంద్రాలను పంచాయితీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.

ఈ చలివేంద్రాలకు నీటి సరఫరా బాధ్యతను మిషన్ భగీరథ అధికారులు తీసుకోకగా వాటి నిర్వహణ బాధ్యతను డిపివో,ఎంపడివోలు చూస్తున్నారు.ఆదిలాబాద్‌లో 124,భద్రాచలం కొత్తగూడెంలో 413,హన్మకొంం 141,జగిత్యాల 951,జనగాం,208, జయశంకర్ భూపాలపల్లిలో 240, జోగులాంబ గద్వాల్ 213, కామారెడ్డి 328, కరీంనగర్ 191,ఖమ్మం, 458, కుమ్రం భీం ఆసిఫాబాద్ 99, మహబూబాద్ 99, మహాబూబ్‌నగర్ 176, మంచిర్యాల 67, మెదక్ 97,మేడ్చెల్ మల్కాజిగిరి 34, ములుగు, 210, నాగర్ కర్నూలళ్ 53, నల్గొండ 201, నారాయణ పేట 276, నిర్మల్ 192, నిజామాబాద్ 324, పెద్దపల్లి 292, రాజన్న సిరిసిల్ల 119, రంగారెడ్డి 76, సిద్దిపేట 398, సంగారెడ్డి 64, సూర్యాపేట 152,వికాబాద్ 135, వనపర్తి 145, వరంగల్ 81, యాదగిరి భువనగిరలలో 89 చలివేంద్రాలను పంచాయితీరాజ్ అధికారులు ఏర్పాటు చేశారు.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా, వేముల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు క్రాంతి కిరణ్, కుమ్మరి శంకర్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తిదాయక జీవితాన్ని ప్రజలకు చేరువ చేసేలా, విద్యార్థులకు, యువతకు, ప్రజలకు అంబేద్కర్ సందేశాన్ని ప్రచారం చేసేలా, అంబేద్కర్ సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కన్వీనర్‌గా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్‌ను పార్టీ నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి బిజెపి ఎస్సీ మోర్చా కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మొగలాయీలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పాపన్న

## పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మొగలాయుల పాలనకు వ్యతిరేకంగా పోరా టం చేసి వీరమరణం పొందిన యోధుడు పాపన్న అని పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం పిసిసి కల్లు గీత కార్మిక విభాగం చైర్మెన్ కేశం నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు పాపన్న చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ బహుజనుల రాజకీయ స్వావలంబన కోసం పోరాటం చేసిన వీరుడు అని కీర్తిం చారు. సర్వాయి పాపన్న 3 వందల యేళ్ల క్రితం మొగలాయుల పాలనపై తెరుగుబాటు కోసం బహుజనులను ఏకం చేసి 18 కోటలను జయించారని చరిత్రను మంత్రి జూపల్లి గుర్తుచేసు కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూపంలో ఇప్పుడు సర్వాయి పాపన్న తిరిగి బహుజనుల కోసం వచ్చాడు అని ఆయన నిర్వచించారు. బిసి లకు మేలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిన పూనారని ఆయన అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చారు అని ఆయన వివరించారు. బిసిల రిజర్వేషన్‌తో సిఎం రేవంత్‌రెడ్డి బిసిలకు అండగా ఉన్నారు పాపన్న ఆలోచనలతో బిసిలకు మంచి చేయాలని నవయుగ పాపన్న వారసుడిగా రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. కార్య క్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రా జేష్‌రెడ్డి తెలంగాణ కల్లుగీత విభాగం చైర్మన్ నాగ రాజుగౌడ్, కొంద్రు నలిపిగౌడ్, రేవతిగౌడ్, దుర్గేష్ గౌడ్, నాసగోని రాజయ్యగౌడ్, మురళీగౌడ్, నరేష్‌గౌడ్ సుధీర్ కొక్కొండ పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

3-4pg10.qxd:3-4pg10.qxd 01/01/01 7:58 AM Page 1



# ఐపిఎల్‌తో హీరోలు

## దేశవాళీ టోర్నీల నీడన రాణింపు



**న్యూఢిల్లీ:** దేశవాళీ టోర్నీల నీడన మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నాయి. రంజీ, దులీప్ ట్రోఫీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) వంటి వాటిలో రాణిస్తుండటంతో పలువురు ప్లేయర్లు హీరోలు అయిపోతున్నారు. దీంతో అంతర్జాతీయ వేదికలకు నిలయమైన టీమిండియాలో మెరికల్లాంటి ప్లేయర్లకు ఇట్లే స్థానం దక్కుతోంది. ప్రస్తుతం టీమిండియాలో స్థానం దక్కాలంటే రంజీ, దులీప్ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీల్లో రాణించక తప్పదు. కానీ ఐపిఎల్‌తో ఇప్పుడు యువ క్రికెటర్లకు జట్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ లభిస్తోంది. అంతేకాకుండా వీరిలో చాలా మంది టీమిండియాకు ఎంపికవుతున్నారు. ప్రధానంగా బ్యాటర్లు దేశవాళీ అనుభవంతో మైదానంలో అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ వేసే వారిని సైతం అలవోకగా ఎదుర్కొంటున్నారు. అలా టీమిండియాలోకి అడుగుపెట్టి తమ స్థానాలు సుస్థిరం చేసుకుని హీరోలు అయిన వారిని గుర్చి తెలుసుకుంటే హైదరాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ కొడుకు సిరాజ్ స్వయం కృషితో బౌలింగ్ మెరుగుపర్చుకున్నాడు. 2015లో తొలి సారి రంజీ ట్రోఫీ ఆడాడు. ఆ సీజనులో 41 వికెట్లు సాధించాడు. దీంతోసన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. అలా రాణిస్తూ ఆ తర్వాతి సీజన్‌లో అతడు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు రూ.2.6 కోట్ల అమ్ముడయ్యాడు. అంతేకాకుండా టీమిండియా పేస్ దళంలో సిరాజ్ కీలకంగా మారాడు. అలాగే ఓ ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ కొడుకు రవీంద్ర జడేజా చాలా చిన్న స్థాయి నుండి ఎదిగాడు. క్రికెట్ కెరీర్ తొలి నాళ్లలో రోజుకు రూ.10తో అవసరాలు తీర్చుకునేవాడు. 2008 అండర్ 19వరల్డ్‌కప్‌లో అద్భుతంగా రాణించ దంతో, అతడు ఐపిఎల్‌ఫ్రాంచైజీల కళ్లలో పడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ అదే ఏడాది అతడిని కొనుగోలు చేసింది. ఇక కెరీర్‌లో జడ్డూ వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. 2023లో చెన్నై ఫ్రాంచైజీ అతడిని రూ.16 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక మరో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా పేద కుటుంబం నుండి వచ్చిన ప్లేయరే. అప్పట్లో అతడి తండ్రితో పాటు, హార్దిక్, చిన్నాచితకా పనులు చేసే వాడు. కొన్నాళ్లు మ్యాగీ నూడుల్స్ మాత్రమే తిని కడుపు నింపుకొన్న రోజులు ఉన్నాయి. దేశవాళీలో రాణించడంతో 2015లో ముంబయి ఇండియన్స్ అతడిని రూ.10 లక్షలకు కొనుగోలుచేసింది. అంచె లంచెలుగా రాణించడంతో 2022లో గుజరాత్ టైటాన్స్ రూ.15 కోట్లకు దక్కించుకుంది. కాగా రింకూ సింగ్ ప్రతిభ ఐపిఎల్‌తోనే వెలుగులోకి వచ్చింది. 2014లో దేశవాళీ క్రికెట్ నిమత్తం అత డిని 2017కు పంజాబ్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. తర్వాత కోల్‌కతా తరపున 2023లో గుజరాత్‌పై జరిగిన మ్యాచ్‌లో చివరిఓవర్లో ఏకంగా సిక్స్‌లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించడంతో హాట్ ప్లేయర్‌గా మారాడు. అలాగే పేదరికంతో మైదానంలోని టెంట్‌లో ఉంటూ క్రికెట్ నేర్చుకునే యశస్వీ జైస్వాల్ పొట్టకూటి కోసం పానీ పూరీలు కూడా విక్రయించాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుపు మెరిపించడంతో 2020లో రాజస్థాన్ అతని తీసు కుంది. తదుపరి రాణించడంతో భారత్ తరపున టి20, టెస్టుల నిమిత్తం స్థానం సంపాదించాడు.

## వన్డేలోనూ పాకిస్థాన్ వైఫల్యం



### న్యూజిలాండ్‌పై 84 రన్స్ తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** వరుస ఓటములతో చతికిల పడ్డ పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్‌తో రెండో వన్డేలోనూ మట్టి కరచింది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టుకు సిరీస్‌ను సమర్పించుకుంది. తాజాగా న్యూజిలాండ్‌లో జరిగిన రెండో వన్డేలో 84 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తాజాగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరిగింది. హామిల్టన్ వేదికగా టాస్ గెలిచిన పాక్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా, న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో రైస్ మరియూ 18 పరుగులకు పరిమితం కాగా, నిక్ కెల్లీ 31 పరుగులు చేశాడు. మిగిలిన వాళ్లలో హెన్రీ నికోల్స్ (22), మహ్మద్ అబ్బాస్ (41) ఫర్వాలేదనిపించగా, మిచెల్ హే దంచికొట్టాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 78 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 99 పరుగులతో అజేయంగా దుమ్ముదులిపాడు. మిచెల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 292 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో వసీం, సూఫియాన్ రెండేసి వికెట్లు తీయగా, ఫాహీమ్ అష్రఫ్, అకిఫ్ జావేద్, రవూఫ్ ఒక్కో తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ అరంభం నుండే తడబడింది. కివీస్ పేసర్ల ధాటికి పాక్ టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫిక్, ఇమామ్ ఉల్ హక్, బాబర్ అజంలు ఒకే ఒక పరుగుకు, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (5) సింగిల్ డిజిట్ స్కోర్‌కే పెవిలియన్ చేరారు. సల్మాన్ ఆఘా 9 పరుగులకే నిష్క్రమించగా, తయ్యబ్ తహిర్ 13 పరుగులు చేశాడు. అయితే ఆల్‌రౌండర్ ఫాహిమ్ అష్రఫ్ బ్యాట్‌తో చెలరేగి 80 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 73 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా పేసర్ నసీం షా రాణించాడు. కేవలం 44 బంతుల్లో 51 పరుగులతో అరలరించాడు. వీరిద్దరి అర్థ శతకాల కారణంగా పాక్ అవమానకర స్కోరు నుండి తప్పించుకుంది. మొత్తంగా 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌట్ అయి 84 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. కాగా పాక్ టీమ్ 5 టీ20, 3 వన్డేలు ఆడేందుకు న్యూజిలాండ్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు టీ20 సిరీస్‌ను 4-1తో ఘోర పరాభవాన్ని చవిచూసింది. అనంతరం పాక్ క్రికెట్ బోర్డు కెప్టెన్‌గా రిజ్వాన్‌కు బాధ్యత అప్పగించినా తొలి వన్డేలోనూ 73 పరుగుల తేడాతో చిత్తయింది. ఇప్పుడు రెండో వన్డేలోనూ ఓటమి కొనసాగింది.

## భారత్ మహిళా హాకీ లెజెండ్ వందన గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టు లెజెండ్ 32 ఏళ్ల వందన కటారియా తన 15 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. దేశం తరఫున 320 మ్యాచ్‌లలో 158 గోల్స్ చేసిన వందన, భారత మహిళా హాకీ జట్టుకు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపు దక్కించుకుంది. 2009లో సీనియర్ జట్టులోకి వచ్చిన వందన 15 ఏండ్ల అంతర్జాతీయ కెరీర్‌లో భారత్ సాధించిన చరిత్రాత్మక విజయాల్లో కీలకపాత్ర పోషించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టులో ఆమె సభ్యురాలు. ఆ మెగా టోర్నీలో వందన హ్యాట్రిక్ గోల్స్ చేసి భారత్ తరఫున ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డుల కెక్కింది. అలాగే 2016 రియో ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ భారత్ జట్టులో సైతం దందన మెంబర్‌గా ఉంది. ఆటకు వందన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఆమెకు 2021లో అర్జున, 2022లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

## వరల్డ్ టాప్ 100లో హైదరాబాదీ స్నేహిత్



**ఢిల్లీ:** తెలంగాణ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ వరల్డ్ టాప్-100 ర్యాంక్‌లోకి దూసుకొచ్చాడు. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ఘనత సాధించిన తొలి ప్యాడ్లర్ చరిత్ర సృష్టించాడు. చెన్నైలో జరిగిన డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్‌లో రాణించిన యువ టేబుల్ టెన్నిస్ స్టార్ స్నేహిత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి ఎగబాకాడు. ఈ టోర్నమెంట్లో స్నేహిత్ వరల్డ్ నంబర్ 29 యుకియా ఉడా (జపాన్)ను, ఆ తర్వాత ఇండియా లెజెండరీ ప్యాడ్లర్ శరత్ కమల్ ను ఓడించి ఔరా అనిపించాడు. ఈ టోర్నీ సింగిల్స్ విభాగంలో క్వార్టర్స్‌కు, డబుల్స్‌లో దిగ్గజ ఆటగాడు శరత్ కమల్‌తో కలిసి సెమీస్ చేరిన స్నేహిత్ 34 స్థానాలు మెరుగుపరుచుకుని 89వ ర్యాంకుకు చేరాడు. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఓడినప్పటికీ శరత్ కమల్ తో కలిసి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్స్కు చేరి ఆకట్టుకున్నాడు.

## ఐసిసి ర్యాంకులు.. బ్యాటింగ్‌లో అభిషేక్ రెండో స్థానం





### వన్డే బెస్ట్ బ్యాటర్‌గా గిల్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ర్యాంకుల్లో కొందరు టాప్‌లోనే కొనసాగుతుండగా, పలువురు మాత్రం కిందికి పడిపోయారు. టి20ల్లో కివీస్‌కు చెందిన బౌలర్ జాకబ్ డఫీ 723 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఇలా ఏ ఫార్మాట్‌లో అయినా టాప్ ర్యాంక్‌ను అందుకున్న కివీస్ పేస్ బౌలర్‌గా నిలిచాడు. నాలుగు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి చేరాడు. ఇక భారత్ స్టార్ ఆటగాడు హార్థిక్ పాండ్యా 252 పాయింట్లతో టాప్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో టాప్ 10లో మరే ఇతర టీమిండియా ప్లేయర్ లేకపోవడం విశేషం. 12వ స్థానంలో అక్షర్ పటేల్ 161 పాయింట్లతో నిలిచాడు. బ్యాటింగ్ విభాగంలో మాత్రం టాప్ 10లోనే భారత్ నుండి ముగ్గురు బ్యాటర్లకు అవకాశం దక్కింది. 2వ స్థానంలో 829 పాయింట్లతో అభిషేక్ శర్మ, 804 పాయింట్లతో తిలక్ వర్మ 4వ స్థానంలో సూర్యకుమార్ యాదవ్ 739 పాయింట్లతో 5వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. ఆసిస్ డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 856 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. కాగా వన్డేల్లో భారత్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ 784 పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. పాక్ ప్లేయర్ బాబర్ ఆజామ్ 777 పాయింట్లతో తర్వాత ప్లేస్‌లో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 756 పాయింట్లతో 3వ స్థానంలోను, 736 పాయింట్లతో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో, 704 పాయింట్లతో శ్రేయస్ అయ్యర్ 8వ స్థానంలో నిలిచాడు. వన్డే బౌలర్లలో టాప్ 10లో కుల్‌దీప్ యాదవ్ ఒక్క స్థానం మెరుగుపరచుకుని 650 పాయింట్లతో 3వ ర్యాంక్‌కు, రవీంద్ర జడేజా 616 పాయింట్లతో ఒక ర్యాంకు పైకి చేరి 9వ స్థానంలో కొనసాగుతున్నాడు.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలో మళ్లీ నంబర్ వన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలి స్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసిన సంపన్నుల జాబితా 2025లో ముందువరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యూఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది. చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26వ స్థానంలో ఉన్నారు.



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం.. ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు. వీరిలో రాక్ స్టార్ బ్రూస్ స్ప్రింగ్స్టీన్ (1.2 బిలియన్ డాలర్లు), బాలీవుడ్ సినీ నటుడు ఆర్నాల్డ్ స్క్వార్జెనెగర్ (1.1 బిలియన్ డాలర్లు) హాస్యనటుడు జెర్రీ సీన్ఫెల్డ్ (1.1 బిలియన్ డాలర్లు) ఉన్నారు. హెడ్జ్ ఫండ్ లెజెండ్ జిమ్ సైమన్స్ భార్య మార్లిన్ సైమన్స్ (31 బిలియన్ డాలర్లు) వీరిలో అందరికంటే సంపన్నమైన వ్యక్తిగా నిలిచారు. గతేడాది మే నెలలో ఆయన మరణించారు.

## లక్షకుపైగా 'ఇవి' ఆటోలు అమ్మిన మహీంద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎంఎల్‌ఎంఎంఎల్) ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల (ఇవి) తయారీ దారుగాతన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకుంది ఎల్5 కేటగిరీలో కంపెనీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు రెండు లక్షల కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించినట్లు చెప్పింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యాప్తిని 2024 ఆర్థిక సంవత్సరంలో 16.9శాతం నుంచి 24.2 శాతానికి పెంచినట్లు పేర్కొంది. సుస్థిర మొబిలిటీ, సృజనాత్మక ఉత్పత్తుల తయారీకి కంపెనీ కట్టుబడి ఉందని చెప్పింది. దేశ వ్యాప్తంగా లక్షకుపైగా ట్రియో మోడల్ ఎలక్ట్రిక్ ఆటోలను విక్రయించి ఈ విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని స్పష్టం చేసింది. త్రీవీలర్ కమర్షియల్ వాహనాలకు సంబంధించి ఎల్5 కేటగిరీలో ఎంఎల్‌ఎంఎంఎల్ ముందంజలో ఉందని కంపెనీ పేర్కొంది. మహీంద్రాట్రియో, జోర్ గ్రాండ్ వంటి ఉత్పత్తులు ఈ వృద్ధికి కీలకంగా నిలిచాయని తెలిపింది. ట్రియో 1,00,000 యూనిట్లకు పైగా విక్రయించడంతో ఈ వాహనాలకు వినియోగదారుల్లో



విశ్వసనీయత నెలకొందని చెప్పింది. ఎల్5 ఎలక్ట్రిక్ వెహికల్ కేటగిరీలో 37.3శాతం మార్కెట్ వాటాతో ఎంఎల్‌ఎంఎంఎల్ ఆధిపత్యం వహిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. దీన్ని కొనసాగించడానికి, వివిధ వ్యాపార అవసరాలను తీర్చడానికి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలైన మెటల్ బాడీ ట్రియో, మహీంద్రా జిఇఒ మోడళ్ల విక్రయాలు తోడ్పడుతున్నాయని పేర్కొన్నాయి.

## రూ.1.33 లక్షల కోట్ల సమీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** దేశీయ కార్పొరేట్లు అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ (క్విప్) ద్వారా మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం భారీగా నిధులు సమీకరించాయి. ప్రధానంగా దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడు ప్రభావంతో 2024-25లో 85 కంపెనీలు రూ.1,33,251 కోట్లు సమకూర్చుకున్నాయి. ఇది సరికొత్త రికార్డ్ కాగా, అంతకుముందు యేడాదిలో 64 కంపెనీలు క్విప్ ద్వారా అందుకున్న రూ.71,306 కోట్లతో పోలిస్తే ఇవి 87శాతం వృద్ధికావడం విశేషం. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం ఈక్విటీ మార్కెట్ దన్నుతో కంపెనీలు బ్యాలెన్స్ షీట్‌ను పటిష్టపరచుకోవడంతోపాటు విస్తరణకు అవసరమైన నిధులను సమకూర్చుకున్నాయి. వెరసి గతేడాది అటు విలువ లోనూ, ఇటు సంఖ్యలోనూ దేశీయ కార్పొరేట్లు క్విప్ నిధులలో సరికొత్త తెరతీసినట్లు జెఎమ్ ఫైనాన్షియల్ ఈక్విటీ కేపిటల్ మార్కెట్స్ హెడ్ నేహా అగర్వాల్ పేర్కొన్నారు. లిస్టెడ్ కంపెనీలు, ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు వేగవంతంగా పెట్టుబడులను సమకూర్చుకునేందుకు క్విప్ మార్గాన్ని ఎంచుకుంటాయి. ప్రధానంగా సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల కేటాయింపుల ద్వారా నిధులు సమీకరించే విషయం విదితమే. ఇందుకు సెబి తదితర మార్కెట్ నియంత్రణ సంస్థలకు ముందస్తుగా దరఖాస్తు చేయవలసిన అవసరం లేకపోవడంతో లిస్టెడ్ కంపెనీలు ఆసక్తి చూపుతుంటాయని విశ్లేషకులు వివరించారు. గతేడాది ప్రధానంగా ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్స్, ఆటోమొబైల్స్, యుటిలిటీస్, రియల్ ఎస్టేట్ రంగాల కంపెనీలు అధికంగా క్విప్ చేపట్టాయి. నిధుల సమీకరణకు ఈక్విటీ ప్రధాన వనరుగా మారడంతో లిస్టెడ్ కంపెనీలు క్విప్‌నకు ఆసక్తి చూపినట్లు నిపుణులు తెలియచేశారు. తద్వారా వృద్ధి, విస్తరణ, ఇతర కంపెనీల కొనుగోళ్లు తదితరాలకు నిధులను వెచ్చించనున్నట్లు తెలియచేశారు. క్విప్ నిధుల సమీకరణలో డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంత గ్రూప్, ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో అగ్ర స్థానంలో నిలిచాయి. గత ఆర్థిక సంవత్సరంలో రెండు కంపెనీలు విడిగా రూ.8,500 కోట్లు చొప్పున సమీకరించాయి. ఈ బాటలో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రూ.8,373 కోట్లు, వరుణ్ బెవరేజెస్ రూ.7,500 కోట్లు, సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్ రూ.6,438 కోట్లు, గోద్రెజ్ ప్రాపర్టీస్ రూ.6,000 కోట్లు, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ రూ.5000 కోట్లు చొప్పున అందుకున్నాయి.



## స్విగ్గీకి రూ.158 కోట్ల జిఎస్‌టి నోటీసులు

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్ స్విగ్గీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందాయి. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుకు సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ ఈ నోటీసులు వచ్చాయి. ఈ విషయాన్ని కంపెనీ ఎక్స్ఛేంజీఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తం రూ.158.25 కోట్ల పన్ను చెల్లించాలని ఆదేశాలు వచ్చినట్లు పేర్కొంది. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి మధ్య కాలంలో డెలివరీ ఛార్జీలపై జిఎస్‌టి బకాయిలు 158.27 కోట్ల రూపాయలుగా పేర్కొంటూ తమకు నోటీసులు అందాయంటూ స్విగ్గీ పేర్కొంది. అయితే దీనిపై తాము సంబంధిత అధికారుల ముందు అప్పీల్ చేయనున్నట్లు తెలిపింది. ఆదాయపన్ను శాఖ నుంచి వచ్చిన ఆదేశాలు తమ ఆర్థిక కార్యకలా పాలపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొంది. ఈ నేపథ్యంలో స్విగ్గీ షేర్లు రాణిస్తున్నాయి. 2.80శాతం లాభంతో 340.85 రూపాయల వద్ద



ట్రేడవుతున్నాయి. కాగా స్విగ్గీకి గతంలోనూ ఈ తరహా జిఎస్‌టి బకాయిల నోటీసులు అందాయి.

## లావాదేవీల్లో యుపిఐ నయా రికార్డు

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ) ద్వారా లావాదేవీలు మార్చిలో రికార్డు స్థాయిలో రూ.24.77 లక్షల కోట్లకు చేరుకు న్నాయి. ఇది గతనెలతో పోలిస్తే 12.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా తెలిపింది. 2025 మార్చిలో రూ.24.8 లక్షల కోట్ల రికార్డు స్థాయిలో యుపిఐ లావాదేవీలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇవి విలువలో 25శాతం పెరుగుదలను, పరిమాణం లో 36శాతం వృద్ధిని నమోదు చేశాయని నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో యుపిఐ లావాదేవీలతో పోలిస్తేసగటున రోజువారీలావాదేవీలు రూ.79,903 కోట్లుగా నమోదయ్యాయి. ఈ డేటాను మార్చితో పోలిస్తే 1.9 శాతం పెరిగి, వాల్యూమ్‌లు 2.6శాతం పెరిగాయి. ఫిబ్రవరిలో యుపిఐ లావాదేవీ విలువ రూ.21.96 లక్షల కోట్లుగా ఉంటే మార్చిలో లావాదేవీల విలువ రూ.24.77 లక్షల కోట్లుగా నమోదైందని ఎన్‌పిసిఐ తెలిపింది. గత యేడాది ఇదేనెలలో రూ.19.78 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియన్, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కలిపి తీసుకొచ్చిన ఎన్‌పిసిఐ భారతదేశంలో రిటైల్ చెల్లింపులు, సెటిల్‌మెంట్ వ్యవస్థలను నిర్వహించడంతో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు.





## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఐటి, బ్యాంకింగ్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా మరికొన్ని దేశాలపై సుంకాలు ప్రకటించనున్న వేళ మన సూచీలు రాణించడం విశేషం. సెన్సెక్స్ 600 పాయింట్లు మేర రాణించగా, నిఫ్టీ 23,300 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ 76,146.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో 76,064-76,680.35 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 592.93 పాయింట్ల లాభంతో 76,617.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 166.35 పాయిం ట్లు లాభపడి 23,332.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.51గా ఉంది. జొమాటో, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.21 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 3163 డాలర్ల వద్ద ట్రేడయింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14